తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 145, పేజీలు : 12 వెల : 8.00

విజయవాడ నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య 2లో

మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం 5లో


# వైద్య పోస్టుల భర్తీకి చర్యలు

## ● ప్రజలకు విస్తృత సేవలు అందుబాటులోకి ● ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ.జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఆస్ప త్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్ వైద్యరంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు. వైద్యం విషయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు విస్తృత సేవలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు. ఈ సేవలకు ఎక్కడా అంతరాయం ఉండకూడదని సిఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు.గ్రామీణ స్ధాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించాలని సిఎం జగన్ నిర్ణయం అందులో భాగంగానే విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేసారు.ఈ క్రమంలోనే వైద్యసేవలు నేరుగా ప్రజలకు అందాలంటే ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉండకూడదన్నదే సిఎం జగన్ ఆలోచనా విధానం. అందులో భాగంగానే ఆయన ఎప్పటిక ప్పుడు ఆస్పత్రుల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఆ క్రమంలోనే వైద్యశాఖలో పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంఎస్ఆర్‌బి)ని ఏర్పాటు చేసారు.

ఈబోర్డుకు ప్రధానకార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు, మెంబరు సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మరో మెంబర్ జాయింట్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తారు. సమాచార,పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ బోర్డు కార్యకలపాలు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సిఎం జగన్ అధికారులకు వెల్లడించారు. డీహెచ్, ఏపీవీవీపీ, డిఎంఇ పరిధుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్(సిఎఎస్),సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు (సిఎఎస్ఎస్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు.పదోన్నతుల ద్వారా డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్, అసోషియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తుంటారు ఇప్పటి వరకు ఈ ప్రక్రియను సంబంధిత విభాగాధిపతుల కార్యాల యాలద్వారానే చేపడుతున్నారు. ఇకపై ఈ నియా మకాలను బోర్డు చేపడుతుంది. ఇందుకోసం ప్రత్యే కంగా వెబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1నుంచి ఈకళాశాలల్లో తరగ ≫2



# రష్యాలో తిరుగుబాటు!

## అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగిన ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ప్రిగోజిన్

## పలు మిలటరీ స్థావరాలు స్వాధీనం

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి తనదారికి తెచ్చుకు నేందుకు వినియోగించిన ప్రైవేటు సైన్యమే ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగింది. దీనితో పుతిన్ ఇపుడు తనవేలితో తానే కంటినిపొడుచుకున్నట్లుగా మారింది. రష్యాఅధ్యక్షుడు పెంచి పోషించిన వాగ్నార్‌ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ఏకంగా రష్యా మిలిటరీ ప్రభుత్వంపై తిరుగు బాటును ప్రకటించారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా పనిచేసిన వాగ్నార్‌సైన్యం తమకు సరైన ఆయుధ సామగ్రి, ≫7

## పలు జిల్లాల్లో కొత్తగా

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

### భూముల రీసర్వే, పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కోసమే

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని పలు జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ కొత్త సబ్ డిస్ట్రిక్‌లను రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వస్తాయి. భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో ఈ సబ్ డిస్ట్రిక్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్‌డిస్ట్రిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.తూర్పు గోదావరి, కర్నూలు, ఏలూరు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, కడప, తిరుపతి, శ్రీకాకుళం, నెల్లూరు, పార్వతీపురం ≫2

# జనసేన జెండా ఎగరడం ఖాయం



## పి. గన్నవరంపై ప్రత్యేక దృష్టి: పార్టీ అధినేత పవన్

**అమలాపురం,జూన్ 24, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని,జన సైనికులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా జనసేన లక్ష్యాన్ని సాధిం ≫2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా

# తేలేకపోయిన జగన్

## విభజన హామీలు విస్మరించిన బిజెపి: పిసిసి చీఫ్ గిడుగు

**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:** విభజన హామీలను విస్మరించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమా వేశాలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు హాజరైఅన్నారు. శనివారం స్థానికజిల్లా కాంగ్రెస్ ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు




సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్

ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి

వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

**VISAKHAPATNAM:** VARUN MOTOR: 9966739777 | **MURALINAGAR:** VARUN MOTOR: 9885555857 | **SRIKAKULAM:** VARUN MOTOR - PEDDAPADU: 8886521999 | **VIZIANAGARAM:** JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | **RAJAHMUNDRY:** SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | **KAKINADA:** SB MOTOR: 8886661920 | **JAYABHERI:** 8919907003, 7780636899 | **PENDURTHI:** VARUN MOTOR: 7799224440 | **GAJUWAKA:** VARUN MOTOR: 9642225148.

## మునిపల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**మునిపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మునిపల్లి గ్రామంలో శనివారం సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి అధ్యక్షులు గోడిగా మా శైలజ శివశంకర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పైతరం మీనాక్షి సాయి కుమార్‌లు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు గ్రామం లో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఎంపిపి, జడ్పీటిసి సభ్యులు వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధితో ఉరకలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, సతీష్‌కు మార్, బాబుపాటిల్, సర్పంచ్ వీరన్న పాటిల్, మండల యువత అధ్యక్షు లు ఆనంద్‌రావు గ్రామ కమిటి అధ్యక్షులు నర్సింలు, వార్డు సభ్యులు సిద్దు లే స్వామి, రాము, సతీష్, గ్రామస్తులు భాస్కర్‌రెడ్డి, చిన్న, మన్నే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

**ఝరాసంగం, జూన్ 24, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యను అర్జిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని కస్తూ ర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంఈఓ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అందించే భోజనం నాసిరకంగా ఉంటే నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వం ట గదిని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠ శాల స్పెషల్ ఆఫీసర్ నిర్మల్‌కు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ, అరుణ, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిద్దాం-ప్రాణాలకు రక్షణ కల్పించుకుందాం

-జహీరాబాద్ డిఎస్పి వి రఘు



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రఘు దృశ్యం

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలు తోలే ప్రతి వ్యక్తి విధిగా హెల్మెట్‌ను ధరించాలని డిఎస్పి వి రఘు సూచించారు. శని వారం పోలీసు శాఖ, సంగారెడ్డి హోప్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో వాహనాల చోదకులకు హెల్మెట్ ధరింపుతో కలిగే ప్రయోజనాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిఎస్పి వి రఘు ము ఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు తోలితే ప్రమాదాలు జరిగిన సందర్భంలో తలకు గాయాలు అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. దీంతో నిండు ప్రాణాలకు హాని కలిగే అవకా శాలు ఉంటాయన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు తోలిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ తోట భూపతి, ఎస్ఐలు కె శ్రీకాంత్, ఎం కాశీనాథ్, హోప్ న్యూరో హాస్పిటల్ ఎండీ డాక్టర్ తలారి కృష్ణమూర్తి, పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది, వాహన చోదకులు పాల్గొ న్నారు. అంతకు ముందు హోప్ న్యూరో ఆసుపత్రి వారు బైక్ రైడర్స్ ల కు, పోలీసు సిబ్బందికి హెల్మెట్‌లను అందజేశారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల గుండా కుమార్ హోటల్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీని నిర్వహించారు.

## నేడు డయల్ యువర్ డిఎం : డిపో మేనేజర్

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖున పట్టణం లోని ఆర్టీసి డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజిని కృష్ణ తెలిపారు. 25న ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. డిపో పరిధి లోని ఆయా గ్రామాల ప్రయాణీకులు మెరుగైన రవాణా సౌకర్యం కోసం అందించాల్సిన సేవలపై సూచనలు చేయాలని సూచించారు. ప్రయాణీ కులు 9154298656కు ఫోన్ చేసి విలువైన సూచనలు, సలహాలు అం దజేసి డిపో అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలని డిపో మేనేజర్ రజిని కృష్ణ వివరించారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

**పెద్దశంకరంపేట, జూన్24 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ అవినీష్‌రెడ్డి అన్నా రు. శని వారం పెద్దశంకరంపేట, టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట, బీలోడ్, వెల్లుగొండ, కొత్తలింగాయపల్లి తదితర గ్రామాల్లో లెక్చరర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అందిస్తున్న వసతులపై వివరించారు. అన్ని గ్రూపులకు లెక్చరర్లు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు అనంతరాజ్, రమేష్, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, అభిలాష్, సోమరాజు, కిష్టారెడ్డి, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో పాల్గొనాలి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:**

ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయ ప్రదం చేయాలని ఏఐఎస్ ఎఫ్ మండల నాయకులు వీరబోయిన మహేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలోని వివేకానంద కళాశాల ఆవరణలో శనివారం శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లోని బొమ్మక్ ఆర్ కన్వేన్షన్ హాలులో ఈనెల 26, 27, 28 తేదీలలో జరిగే శిక్షణ తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడి, నవోదయ విద్యాలయ, కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై నిర్లక్ష్యం, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై చర్చ ఉంటుం దన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్వర్, హారీష్, మహేశ్, వివేకానంద కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో కరపత్రాలను విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్వర్, హారీష్, మహేశ్

## భద్రాచల రాములోరి సన్నిధిలో నీలం మధు

### మూడోసారి కెసిఆర్ సిఎం కావాలని పూజలు



స్వామివారి సన్నిధిలో వేదపండితులతో నీలం మధు

**పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముది రాజ్ స్వామివారిని దర్శిం చుకొని వచ్చే ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యంత భారీ మెజా రిటీతో గెలిచి మూడో సారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్య మంత్రి కావాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపం డితుల ఆశీర్వచనాన్ని స్వీకరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడా తిరుగులేని ఆధిక్యత ప్రదర్శించి మూడోసారి కూడా అధికారం చేపట్టేలా శ్రీరాముడు చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షే మం కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని, ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసు కుని నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు నీలం మధు తెలి పారు. అలాగే నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆ దేవుని కోరుకున్నట్లు ఆయన చెప్పారు.

## ఏపీజీవీబీ రుణాలపై అతితక్కువ వడ్డీ రేట్లు



విలేకరులతో మాట్లాడుతున్న ఏపీజీవీబీ మేనేజర్లు

**పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో అన్ని రకాల గృహ రుణాలపై మిగతా బ్యాంకులన్నిటికన్నా తక్కువ వడ్డీ రేట్లు అని ఏపీజీవీబీ బ్యాంకు ఛైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏపీజీవీబీ అశోక్‌న గర్ రాస్‌మెక్ మరియు సంగారెడ్డి రీజినల్ కార్యాలయాన్ని ఛైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గృహ రుణాలు, వివిధ రుణా ల్లో ఏపీజీవీబీ లోనే అతితక్కువ వడ్డీ రేట్లు కలిగి ఉందన్నారు. గృహ రుణాలపై ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేదని, సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఏపీజీవీబీ అన్ని బ్రాంచులలో హౌసింగ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వినియో గదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏపీజీవీబీ బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.ఈశ్వర సుబ్ర మణ్యం, సంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్, అశోక్ నగర్ రాస్ మెక్ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ చెన్న, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస వేతనాలు పెంపు కోసం ఉద్యమం : రాజయ్య





సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య

**పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కనీస వేతనాలు వెంటనే పెంచాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన సీఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్స రాలు అవుతున్న కనీస వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కనీస వేతనం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలకై రాష్ట్రవ్యాప్తంగా జాత వస్తుందని, కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కలెక్టరేట్ ముట్టడి, ఎక్కడికక్కడ ధర్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం కోసం జరిగే ఆందోళనలో అందరూ కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు శ్రీధర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, శేఖర్, సత్తయ్య, నరసింహ్మగౌడ్, సంతోష్‌గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాహనం ఏర్పాటు చేసిన సంతోష్‌రెడ్డి



పాఠశాల విద్యార్థులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌రెడ్డి

**గుమ్మడిదల, జూన్ 24, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రోజువారిగా మూడు కిలోమీటర్ల మేర కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సి వస్తుంది. కొత్తపల్లితాండ నుంచి నల్లవల్లి ప్రభుత్వ పాఠశాలకు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులను రోజు ఉద యం, సాయంత్రం తీసుకువెళ్లి తీసుకురావడానికి ఆటోను ఏర్పాటు చేయమని గ్రామ నాయకులు కొత్తపల్లితాండ వాసులు కోరగా తక్షణమే స్పందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యావన్నగారి సంతోష్‌రెడ్డి వారికి వాహన ఏర్పాటు చేసుకోవ డానికి కావలసిన నగదును సంవత్సరానికి రూ.70 వేలు అందించి ఆటోను ఏర్పాటు చేయడం జరిగింది. కాలినడకన వెళ్లాల్సిన విద్యార్థులకు వాహనం సమకూర్చడంతో ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మల్లేష్‌గౌడ్, బీఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు రాము, గోవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డిగూడెం బీఆర్ఎస్ అధ్యక్షులు కర్ణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**కంది, జూన్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామ శివారులో హనుమాన్ మందిరంకు వెళ్లే దారిలో బీడు పడిన భూమిలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని కనుగొకన్నట్లు పోలీసులు వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... భీడుబారిన భూమిలో గుర్తు తెలియని మగ వ్యక్తి (40 నుంచి 45 సంవత్సరాల వయసు గల) వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు గుర్తించామన్నారు. మృతదేహం పక్కలో నల్లని లోయర్ ప్యాంటు పసుపు పచ్చని షర్ట్ ఉందన్నారు. గుర్తు తెలియని వ్యక్తి గత కొంత కాలంగా ఈ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవించే వాడని, శనివారం ఉదయం సైతం గుర్తు తెలియని వ్యక్తి కంది ప్రాంతంలో తిరిగా డినిట్లు ప్రజలు పేర్కొంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియిన వ్యక్తిని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ 8712656746 లేదా సంగారెడ్డి రూరల్ సిఐ 8712656719లకు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ వివరించారు.

## మంత్రి హరీష్‌రావును కలిసి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

**మిరుదొడ్డి, జూన్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండల పరిధి లోని అయా గ్రామాలలో ఉన్న పలు సమ స్యలపై రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేయడంతో అయన సమస్యల పరిష్కారా నికి సానుకూలంగా స్పంచారని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నట్లు వివరించారు. అయన వెంట పార్టీ నాయకులు పర్శరాములుగౌడ్, పసులకాడి అంజయ్య, కంది బాబు తదితరులు ఉన్నారు.

### చిన్న ,మధ్య తరహా వారిని ప్రోత్సహించడమే లక్ష్యం

శామిర్‌పేట జూన్24,ప్రభాతవార్త : తన మర్చంట్ లెండింగ్ వేదికను ఆవిష్కరించ డం ద్వారా 35 మిలియన్లకు పైగా మర్చంట్లతో తనకున్న విస్తృతమైన మర్చంట్ పునాదికి పూర్తిగా డిజిటల్ నిరంతరాయ పద్ధతిలో బ్యాంకులు మరియు ఎన్‌బిఎ ఫ్‌సీలు రుణాలు ఇచ్చే వీలును కల్పించామని ఫోన్ పే ప్రకటించింది.ఇది చిన్న మధ్య తరహా పరిశ్రమల కోసం ఆర్థిక సమ్మిళితత్వాన్ని ముందుకు నడపాలనే ఫోన్ పే నిబద్ధతతను పునరుద్ఘాటించింది.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడి మృతి

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని అల్గోల్ ఎక్స్‌రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కె శ్రీకాంత్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అల్గోల్ ఎక్స్‌రోడ్డులోని డౌన్ టౌన్ హోటల్ ముందర జాతీయ రహదారి 65 బైపాస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తు తెలియని యువకుడు (25 నుంచి 30 సంవత్సరాల మధ్య)ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని యువకుడు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొ న్నారు.గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే 8712656763కి సమాచారం అందించాలని ఎస్సై వివరించారు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు అందచేయాలి

**కంది, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ఆరంభమై రోజులు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు అందచేయకపోవడం విడ్డూరంగా ఉందని, పాఠ్యపుస్తకాలు లేనిదే విద్యా ప్రమాణాలు ఎలా సాధ్యమవుతాయని, యూ నిఫాంలు లేనిదే విద్యార్థుల్లో ఎలా క్రమ శిక్షణ అలవడుతుందని ఎస్ఎఫ్ఐ నాయ కులు అనిల్, ప్రశాంత్ ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనిల్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ విద్యను అందు కుంటున్న విద్యార్థుల్లో కేవలం 40 శాతం మంది విద్యార్థులకు కూడా పాఠ్యపు స్తకాలు అందించలేదని విచారం వ్యక్తం చేశారు. అన్ని తరగతుల విద్యార్థులకు హిందీ పుస్తకాలు 50 శాతం మాత్రమే పంపిణి చేశారన్నారు. 7వ తరగతి విద్యా ర్థులకు గణితం, తెలుగు పుస్తకాలు పూర్తి స్థాయిలో రాలేదని విచారం వ్యక్తం చేశారు. 9, 10 వ తరగతి విద్యార్థులకు హిందీ పుస్తకాలు పంపిణి చేయలేదన్నారు. ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్‌మెన్, అటెండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు విద్యుత్ సరఫరా ఉచితంగానే చేయాలని సూచించారు. విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం, ఆర్ఓఆర్ ప్లాంట్ ఏరాన్పటు చేయాలని, పాఠశాలల్లో అక్షయ పాత్ర భోజనం పప్పు ఒకటి ఇవ్వడం కాకుండా పౌష్టికాహారం అందించాలని, కూరగాయలు, గుడ్లు, పల్లి పట్టీలు అందించాలని హితువు పలికారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల విద్యార్థులు అవసరమై న అన్ని సౌకర్యాలను వెంటనే కల్పించాలని అనిల్, ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు.

## సమన్వయంతో పని చేద్దాం-అభివృద్ధి సాధించుకుందాం

-మండల సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు



మండల సభలో మాట్లాడుతున్న అధికారుల దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 24, ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి సమన్వయంతో పని చేసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు మండలంలో విద్యుత్ సమస్య తాండ విస్తోందని, పలు మార్లు సమస్యను విన్నవించినా పట్టించుకునే వారు కరువయ్యా రని ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన విద్యుత్ ఏఈ అర్జున్ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని హామి చేశారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించిన ప్రగతిని సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసొద్దిన్, తహసీల్దార్ మునీ రొద్దిన్, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్, ఏపిఓ రంగారావు, ఎపిఎం కుమార్, ఎంఈఓ మారుతి రాథోడ్, పంచాయితీరాజ్ ఏఈ క్రిష్ణ, మిషన్ భగీరథ డిఈ సాబేర్ హుస్సేన్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో ఇంటింటికి బిజెపి



సాయినగర్‌లో ఇంటింటికి బిజెపిలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 24, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలోని సాయినగర్ కాలనీలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. సాయినగర్ కాలనీలోని 281, 282 బూత్‌లలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి పాల్గొని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ రామచంద్రా పురం ప్రధాన కార్యదర్శి బలరాం, బిజెవైఎం అధ్యక్షులు ప్రవీణ్‌యాదవ్, నాయకు లు భూపాల్‌రెడ్డి, రాంబాబు, నారాయణ, రాజు, పెంటరెడ్డి, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి



ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకుంటున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి దృశ్యం

**పాపన్నపేట, జూన్ 24, ప్రభాతవార్త:** స్వయంభూవుగా కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని నాలుగు రాష్ట్రాల ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయా నికి చేరుకున్న దేవేందర్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవేందర్‌రెడ్డిని ఆశీర్వచ నాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌వాస్ దేవేం దర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలోఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, స్థానిక సర్పంచ్ సంజీవరెడ్డి, కషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటికల స్థలాలను వదలని అధికార పార్టీ నాయకులు

### కాంగ్రెస్ యూత్ నాయకులు నరేందర్‌గౌడ్

**పటాన్‌చెరువు, జూన్ 24, ప్రభాతవార్త:** జిన్నారం గ్రామ ప్రజల అవసరాల కోసం స్థలాలు కేటాయించకపోగా ఆ ప్రజల పూర్వీకుల సమాధులు చెరిపేయాలని చేస్తున్న అధికార పార్టీ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కాం గ్రెస్ యూత్ నాయకులు నరేందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ జిన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ ఒకటిలో ప్రభుత్వ భూమి లో అనేక సంవత్సరాల నుండి ఉన్న స్మశాన వాటికలు సమాధులను కూడా అక్ర మంగా కూల్చివేతకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ ఒకటిలో ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి తాత ముత్తాతల సమాధులు ఉన్నటువంటి స్థలాలను ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేయడానికి సిద్ధమవుతుందని, ప్రజలకు కనీసం స్మశాన వాటికను కూడా వదలకుండా అక్రమంగా కూల్చివేయడానికి సిద్ధమవడం బాధాకరమన్నారు. ప్రజల మేలు కోసం చేయాల్సిన ప్రభుత్వం ఆఖరికీ వాళ్ల సమాధులు కూడా వదలకుండా నేలమట్టం చేయడానికి సిద్ధమవుతున్న అధికా రులు చూసిచూడనట్లు వదిలేస్తున్నా అధికార పక్ష నాయకులు వందల ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోగా పేదల సమాధులు కూడా వదలకుండా తీసుకో వడం శోచనీయమన్నారు. వెంటనే సమాధులు స్మశాన వాటికలను వదిలేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హెచ్చరిస్తున్నారన్నారు.



టిబి నిక్షయ్ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

## టిబి పేషంట్‌లకు పౌష్టికాహార కిట్‌లు

**ఝరాసంగం, జూన్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసం గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం టిబి నిక్షయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరు టిబి పేషంట్లకు పౌష్టికామారం కిట్‌లను వైద్యులు పంపిణి చేశారు. కిట్‌ల ను వినియోగించే తీరుపై ఆసుపత్రి డాక్టర్ రమ్య, డాక్టర్ ఆరీప్‌లు వివరించారు. టిబి వ్యాధి నివారణకు రోగులు పాటించాల్సిన పద్ధతు లపై అవగాహన కల్పించారు. తమ ఇంటి పరసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని, ఫలితంగా తమ ఆరోగ్యా లు తమ అదుపులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో పిహె చ్‌సి బాధ్యులు వసంత్‌రావు, టిబి సూపర్‌వైజర్ షకీర్ అలీ, మర్తమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతో బంగారు భవిత సాధ్యం

-సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ



మాట్లాడుతున్న సీనియర్ నాయమూర్తి సూరి క్రిష్ణ

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** జీవితంలో విద్యార్థి దశ కీలమై నదని, క్రమ శిక్షణతో విద్యను ఆర్జిస్తే తమ జీవితం బంగారు భవితగా మారడం తథ్యమని సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ సూచించారు. పట్టణంలోని మహీంద్రా అకాడమి పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి విద్యార్థలను ఉద్దేశించి ప్రసంగించార. చెడుకు దూరంగా ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఫోక్సో, సమాచార హక్కు, మోటారు వాహనాల, బాలకార్మిక నిర్మూ లన, బాల్య వివాహాల నిరోధక. జువైనెల్ జస్టీస్ చట్టాలపై ఉచిత న్యా య సేవా సమాయంపై విద్యార్థులకు న్యాయమూర్తి వివరించారు. డ్రైవింల్ లైసెన్స్ లేనిదే వాహనాలను తోలరాదని, చిన్నారులకు వాహనాలు అందించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలకార్మికులు, బాల్య వివాహాలు జరిగితే స్థానిక తహసీల్దార్, పోలీసు ఠాణాకు, లేదా 1098కు ఫోన్ చేసి సమాచారం అందిం చాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాణెన్న, సెక్రటరీ సంతోష్‌కుమార్ సాగర్, న్యాయవా దు లు ముజాహిద్ అలీ, సోమశేఖర్, గురురాజ్ కుల్‌కర్ణి, లీగల్ సర్వీసెం సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉమా తల్లూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగిశెట్టి పాటిల్

**నాగల్‌గిద్ద, జూన్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని శామ తండాలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం ఆత్మ కమిటి డైరెక్టర్ నాగిశెట్టి పాటిల్ పరిశీలించారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హయాంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పనులతో దూసుకుపోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మండలాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కొనియాడారు.

## నేడు కోకాపేటలో గౌడ ఆత్మీయ భవన నిర్మాణానికి శ్రీకారం

**మునిపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖున హైద్రాబాద్‌లోని కోకపేటలో చేపడుతున్న గౌడ ఆత్మయ భవన నిర్మా ణ పూజా కార్యక్రమానికి జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి గౌడకు లస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ వినతి చేశారు. కోకాపేటలో విలువైన 5 ఎకరా లను ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వినతి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భూమిని కేటాయించారని ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, సమాజిక ప్రజా ప్రతినిధులు, కుల పెద్దలు, గౌడ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ సూచించారు.

## హస్తాల్‌పూర్‌లో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**వెల్దుర్తి, జూన్24 ప్రభాతవార్త:** హస్తాల్‌పూర్ గ్రామంలో శనివారం మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో 150 రోగులకు వైద్య పరీక్ష లు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మారుమూల గ్రామాలను మెడి సిటీ ఆసుపత్రుల వారు ఎంపిక చేసుకోని ఇలాంటి శిబిరాలను నిర్వ హించడం ఎంతో సంతోషకరమని సర్పంచి మమత అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందించారు. వైద్యులు పూజారెడ్డి, హర్య, వైష్ణవి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత సదస్సు విజయవంతం

శామిర్‌పేట జూన్24,ప్రభాతవార్త : ఇండియాన్ ఫార్మస్యూటికల్ అలయె న్స్ (ఐపిఎ) 8వ గ్లోబల్ ఫార్మస్యూటికల్ నాణ్యత సదస్సును విజయవం తంగా ముగించింది.భారత ప్రభుత్వం రసాయనాలు మరి యు ఎరువు లు ,ఆరోగ్యంపై కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ముగింపు వేడుకకు హాజరై ప్రసంగించారు.ఈ సదస్సు యొక్క ఇతివృ త్తం ,పేషెంట్ కేంద్రితం నాణ్యత యొక్క కొత్త నమూ నా,పరిజ్ఞాన మార్పిడిని పెంపొందించడానికి ఇండియాలో ఔషధ రంగమును తీర్చిది ద్దడంలో ప్రాముఖ్యత గల అంశాలపై యోచించడానికి ఈ రెండు రోజుల సదస్సు పరిశ్రమ దిగ్గజాలు,ప్రాపంచిక నియంత్రకులు,నాణ్యత నిపుణు లు హక్కుదారులను సంఘటితంగా ఒక వేదికపైకి తీసుకువచ్చింది.ఈ సదస్సును టోరెంట్ ఫార్మస్యూటికల్స్ చైర్మన్ మరియు ఐపిఎ ప్రెసిడెం ట్ సమీర్ శర్మ ప్రారంభించారు.

## ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**తలకొండపల్లి జూన్24,ప్రభాతవార్త :**

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్స్ గుర్తింపును రద్దు చేసి వెంటనే మూసివేయాలని ఎమార్పిఎస్,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ పూలె మాదిగ మాట్లాడుతూ....మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న పేద,మధ్య తరగతి పిల్లలను తల్లిదండ్రులు కష్టపడి చదువిస్తుంటే ఇదే అసరగా చేసుకొని ప్రైవేట్ స్కూల్ డోనేషన్,బుక్స్ ,డ్రెస్ అన్ని ఎల్‌కెజీ పిల్ల వాడికి వేయిలలో ఫీజులు వసూళ్లు చేస్తున్నారని మండలంలో నిబంధనలు పాటించకుండా స్కూల్స్ నడుపుతున్న ఎవరు అడుగుతారులే అనే ధోరణిలో ఉన్నాయని అలాంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ విజ్ఞప్తి చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలని లేనిచో మండల వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ మాదిగ,ఎంఈఎఫ్ నాయకులు నారాయణ మాదిగ,ఎమ్మార్పిఎస్ నాయకులు ప్రహ్లద్ మాదిగ,మహేష్ మాదిగ,శివరాజ్, సురేష్,ప్రవీణ్, అనిల్,పవన్, రాజు, వంశీ, ఉపేందర్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### ఐఐటిలో ర్యాంకును సాధించిన విద్యార్థికి నేతల చేయూత



విద్యార్థి మల్లికను సన్మానిస్తున్న ఎంపిపి విజయలక్ష్మీ, జడ్‌పిటిసి మాలతీ

**చేవెళ్ల, జూన్ 24, ప్రభాతవార్త**

చేవెళ్ల మండల దామరిగిద్ద గ్రామానికి చేందిన ఎర్పుల మల్లిక ఐఐటిలో ర్యాంకను సాధించినందుకు చేవెళ్ల మండల నేతత పేద విద్యార్థికి చేయూతనిందించారు.శనివారం దామరిగిద్ద గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎర్పుల మల్లికకు ఐద వేయిల నగదను చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి అందజేశారు.చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పుల మల్లికకు 25 వేయిల నగదును చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డిలు అందజేశారు. పేద కుంటుబంలో పుట్టి ప్రభుత్వ రెసిడెన్సియల్‌లో చదువుకుంటూ ఐఐటిలో ర్యాంకును సాదించినందుకు మల్లకతో పాటు తల్లిదండ్రులను కూడ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి,చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డిలు మాట్లాడుతూ పేద విద్యార్దులు విద్యనభ్యసించేందుకు ఆర్దిక సహయంను చేస్తామన్నారు. చేవెళ్ల మండలంలో విద్యను అభివృద్ది చేయడం కోసం తమ స్వంత నిధులను ఖర్చు చేస్తామన్నారు. ఐఐటిలో ర్యాంకు సాధించాడం విద్యార్ది ప్రతిభ అని పేద విద్యార్ది చదువుకు నిధులుసమకుర్చడం తల్లిదండ్రులకు భారమౌతుందని, పేద విద్యార్ది తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండేందుకు నగదును అర్దికంగా సహయం చేస్తున్నామన్నారు. విద్యకు ఎం అవసరంఉన్నా తమను సంప్రదించాలన్నారు.ప్రతి ఒక్క తల్లిదండ్రులు మద్యంను మాని పిల్లలను మంచిగా చదువును చెప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా, ఇబ్రహింపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, ఎన్కేపల్లి మాజీ సర్పంచ్ నిర్సంలు,సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, సిద్ది రాజు, పొట్ట దయాకర్, కమ్మెట మల్లారెడ్డి,బాబు,కటికే రమేష్,దామరిగిద్ద వార్డు సభ్యులు అంజయ్య, మల్లేష్,రామయ్య,కుమార్, ప్రభాకర్,ఎర్పుల మల్లేష్,రామస్వామి, రాజు,బీంరాజ్,స్వామి,రఘు,అంజయ్య,హనోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిపిగా పదోన్నతి పొందిన కాట్న సత్తయ్య

**-అభినందించిన అభిమానులు,బంధువులు**



ఎసిపిగా పదోన్నతి పొందిన సత్తయ్యను సన్మానిస్తున్న నాయకులు

**నందిగామ జూన్24,ప్రభాతవార్త :**

మృదుస్వభావి,ఆపదలో ఆపద్బాంధవునిగా సమాజ సేవల్లో అందరి ఆధారాభిమానాలు చూరగోన్న కాట్న సత్తయ్య ఎసిపిగా పదోన్నతి పొందాడం పట్ల నందిగామ మండలం నర్సప్ప గూడ,బండోనిగూడ, మామిడిపల్లి ,కుమ్మరిగూడ గ్రామస్థులు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, హార్షం వ్యక్తం చేశారు.హైదరాబాద్ ,సైఫాబాద్‌లో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్యను ప్రభుత్వం ఎసిపిగా పదోన్నతి కల్పించింది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నందిగామ మండలంలోని బండోనిగూడ,నర్సప్పగూడ గ్రామాలకు చెందిన నాయకులు, అభినందనలు తెలియజేస్తూ పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానించారు.అటు సామాజిక సేవల్లో ఇటు పోలీసు వృత్తిలో సేవలందిస్తున్న సత్తయ్య భవిష్యత్‌లో మరేన్నో ఉన్నత పదవులు పొదాలని భగవంతుని వేడుకున్నట్లు చెప్పారు.సన్మానించిన వారిలో బండ మల్లేష్,బండ నర్సింలు,శ్రీనివాస్, జంగిలి కుమార్,జాలగూడెం శ్రీశైలం తదితరులు ఉన్నారు.

### బదనాపూర్ నుంచి లేమామిడి వెళ్లే నక్ష బాటను పునరుద్ధరించండి

**తలకొండపల్లి జూన్24,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని బదునాపూర్ గ్రామం నుంచి లేమామిడి వరకు వెళ్లే గల నక్ష బాటను కొంతమంది ఆక్రమించారని వారిపై చర్యలు తీసుకొని నక్ష బాటను పునరుద్దరించాలని శనివారం తలకొండపల్లి తహసీల్దార్ కృష్ణకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు.ఎన్నో సంవత్సరాలుగా ఉన్న నక్ష బాటను కొంతమంది రైతులు ఆక్రమించుకొని బాటను బందు చేయించారని దీంతో ఇరు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని వారు తెలిపారు.అధికారులు బాధ్యతలు తీసుకొని మండల సర్వేర్‌తో నక్ష బాటను గుర్తించి రెండు గ్రామాల శివారు మధ్యన ఉన్న నక్ష బాటను వెంటనే పునరుద్దరింప చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకటయ్య,లక్ష్మయ్య,శేఖర్,పెంటారెడ్డి,తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న బదునాపూర్ గ్రామస్తులు

# పోరండ్ల సర్పంచ్,ఆమె భర్తను తక్షణమే అరెస్టు చేయాలి

**-దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరహార ధీక్ష**

**-చర్యలు తీసుకుంటామని ఎసిపి అంజయ్య హామీతో నిరహారదీక్ష విరమణ**



**మహేశ్వరం జూన్ 24(ప్రభాతవార్త)**

మహేశ్వరం మండలంలో సాక్షాతు అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పోరండ్ల గ్రామ ఉప సర్పంచ్ మల్లేశ్‌తోపాటు గ్రామంలోమాదిగ కలస్థులను కులంపేరుతో కించ పరిచిన గ్రామ సర్పంచ్ శకుంతలరెడ్డి,ఆమే భర్త మహేందర్‌రెడ్డిలపై మహేశ్వరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏలాంటి చర్యలు చేపట్టక పోవడంతో స్థానిక గ్రామస్థులతో పాటు మండల జిల్లా దళిత సంఘాలు మహేశ్వరం తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం నిరహార ధీక్షకు శ్రీకారం చుట్టారు. దీంతో మహేశ్వరం పోలీసులు నాటకీయ పరిణామాల మధ్య రంగంలోకి దిగారు. ఎట్టకేలకు గ్రామ సర్పంచ్ ఆమే భర్తపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. స్థానిక మహేశ్వరం ఎసిపి అంజయ్యతోపాటు స్థానిక సిఐ రంగంలోకి దిగారు. మహేశ్వరం తహశీల్దార్ కార్యాలయం దగ్గర నిరహార ధీక్షకు దిగిన దళిత సంఘాలు భాదితులతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. పోరండ్ల గ్రామ సర్పంచ్ భర్త మహేందర్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహరిస్తు కులాహాకారంతో దళితుల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తు గ్రామస్థులముందే కించపరిచారని గ్రామ ఉపసర్పంచ్ మల్లేశ్ ఎసిపి అంజయ్యతోపాటు మహేశ్వరం సిఐకి పిర్యాధు చేసిన విషయం అందరికి తెల్సిందే. అయితే గ్రామ సర్పంచ్ శకుంతల రెడ్డి.ఉపసర్పంచ్ మల్లేశ్‌లు ఇద్దరు కూడా అధికార టిఆర్ఎస్ పార్టీ వారే కావడంతో కేసు నమోదుచేయడంలో కొంత జాప్యంచేస్తు వస్తున్నారనే ఆరోపణలున్నాయి. పోరండ్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం స్థానికంగా కొత్తగా నిర్మించిన అంజనేయ స్వామి దేవాలయానికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజలు నిర్వహించడానికి నగరంలో నుండి కొంతమందిని పూజలు నిర్వహించడానికి పూజారులను తీసుకవచ్చారు. అయితే కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చిన గ్రామ ఉపసర్పంచ్ మల్లేశ్‌ను ఆలయంలోకి వస్తే తాను వెల్లి పోతానని గ్రామ సర్పంచ్ భర్త మహేందర్‌రెడ్డి పేర్కోనడం క్షణాల్లో ఆలయం నుంచి బయటకు వెళ్లడం వంటి పరిణామాలు జరుగడంతో ఆక్కడ కొంత వివాదంగా మారింది. దీంతో గ్రామస్థులు కొంత ఇరువురిని సముదాయించడానికి చేసిన ప్రయత్నాలు పలించకపోవడంతో సమస్య చిలిచిలికి గాలివానగా మారింది. గ్రామస్థులతో కొంతమందికి పోను చేసి మాట్లాడిన తీరు ఆడియోలు లీకు చేశారు. కేవలం ఆంజనేయ స్వామి ఆలయంలోకి రాకుండా కేవలం కొందమంది కులస్థులకే అన్నట్లుగా పేర్కోనడంతో దళిత సంఘాల నాయకులు ఒక సారిగా మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గత నాలుగైదు రోజులుగా దళిత సంఘాల నాయకులు బాదితుడు మల్లేశ్ మానవహక్కుల సంఘానికి, ఎస్‌సి కమీషన్‌కు జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వక పిర్యాదులు చేశారు. అయిన పోలీసులు స్పందించకపోవడంతో మహేశ్వరంలో దళిత సంఘాలు కమ్యునిస్టు పార్టీల నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు రంగంలోకి దిగి మల్లేశ్‌కు సంఘీబావం పలికారు.మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) ఉమ్మడి ర ంగారెడ్డి జిల్లా ఇంచార్జీ రావు గళ్ల బాబుమాదిగా, మహేశ్వ రం మండల సిపిఎం కార్యధర్శి అల్వాల రవిలు మాట్లాడుతూ పోరండ్ల గ్రామ సర్పంచ్ శకుంతలరెడ్డి ఆమే భర్త మహేందర్‌రెడ్డిలను అరెస్టు చేయకపోతే తీవ్రప రిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.స్థానికంగా అధికార పార్టీ నా యకులు వ్యవహరిస్తున్న తీరు చాల భాదకరమన్నారు. ఒక దళిత కుటుంభానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ మల్లేశ్‌పై జరిగిన కులాహాంకార దాడికి టిఆర్ఎస్ పార్టీలో కనీసం ఒక్కరు కూడా స్పందించక పోవడడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## సొంత ఖర్చులతో వంట సామాగ్రి అందజేత



వంట సామాగ్రి అందజేస్తున్న కౌన్సిలర్

**కొత్తూర్, జూన్ 24, ప్రభాతవార్త :**

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు ఇబ్బంది కలగకూడదనే నేపథ్యంతో కొత్తూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు సొంత ఖర్చులతో వంట సామాగ్రిని కొత్తూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ మాదారం నరసింహాగౌడ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడియంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట సామాగ్రి కొరత ఉందని తెలిసి అందజేశామన్నారు. వంట సామాగ్రితో మధ్యాహ్న భోజనం వండడంలో ఇబ్బందులు తొలుగతాయన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు సోమ్లానాయక్, అనితశ్రీనివాస్‌గౌడ్, హెచ్ఎం భాగ్యమ్మ, పీఈటీ విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ మాదానరం అనురాధకృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, ఎర్కలి విష్ణుమూర్తి, బ్యాగరి రాజు, యాదయ్య, సురేందర్, సత్యం, శ్రీశైలంగౌడ్, బాలు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం వర్కర్లు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు ఎస్‌వైఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు యాదిరెడ్డి నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**

పేద విద్యార్థులను ఆదుకోవడానికి తమ వంతు సహాయంగా నోటుపుస్తకాలు, ప్లేట్లు, బ్యాగులు పంపిణీ చేశామని ఎస్‌వైఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు సామల యాదిరెడ్డి అన్నారు. పోచారంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ తరపున బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, పేట్లు పంపిణీ చేశారు. దాదాపు 160 మంది విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ అందించినట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు మెట్టు నర్సింహ రెడ్డి, పౌండేషన్ సభ్యులు సామల మణెమ్మ, సామల లక్ష్మారెడ్డి, సామల రాజిరెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జీఐలో మిడిల్‌వేర్ మీటప్ సదస్సు




సదస్సులో మాట్లాడుతున్న ఈఏఐఈఎస్‌బి డైరక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యార్థులు వ్యవస్థాపకులుగా అభివృద్ధి యువతకు ఉపాధి కల్పించాలని ఈఏఐఈఎస్‌బి సంస్థ డైరక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి అటానమస్ కళాశాలలో శనివారం మిడిల్‌వేర్ మీటప్ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో వివిధ కంపెనీలకు చెందిన సీఈఓలు, డైరక్టర్లు పాల్గొని విద్యార్థులను వ్యవస్థాపకులుగా తీర్చి దిద్దే విధానంపై అవగాహన కల్పించారు. విజయ్ కుమార్‌రెడ్డి విచ్చేసి విద్యార్థులకు మెరుగైన విధ్యాబోధన చేసి వ్యవస్థాపకులుగా చేసి సమాజ శ్రేయస్సుకు కృషి చేసే పద్ధతులను వివరించారు. మారుతున్న సాంకేతిక, మేనేజ్‌మెంట్ రంగాల్లో నిష్ణాతుల అవసరం ఉందని అందుకు అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.కృష్ణారెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జి.జనార్దన్‌రాజు, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, టీపీఓ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**చౌడాపూర్ జూన్24,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ముదిరాజులను కించపరుస్తూ,అనుచిత వ్యాఖ్యలు చేశారని ఒక టీవి ఛానల్ కెమెరా మెన్‌పై దాడులను ఖండిస్తూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ముదిరాజులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాల యాదగిరి,గ్రామ సంఘం అధ్యక్షుడు కావలి రాజు,ఉపాధ్యక్షుడు బొర్ర రమేష్,తొంబ చిన్నయ్య,ఎస్.లింగం,నరేష్, చెన్నయ్య,శేఖర్, సాయి, నర్సింలు,గోపాల్,చంద్రకాంత్,రాఘవేందర్,ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల శ్మశానవాటికకు ఎకరం భూమి కేటాయించాలి



మంత్రి మల్లారెడ్డి ద్వారా కలెక్టర్‌కు పంపే నోట్‌ను అందుకుంటున్న మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో క్రైస్తవుల స్మశానవాటికకు ఎకరం ప్రభుత్వం భూమి కేటాయించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి కలెక్టర్‌కు లేఖను పంపించారు. ఈమేరకు శనివారం ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, చర్చీలు ఫాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు మంత్రిని కలిసి క్రైస్తవ సమాధులతోట కోసం స్థలం ఇవ్వాలని కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో 29 చర్చీలు ఉన్నాయని 4 వేల మంది దాకా క్రైస్తవులు నివాసిస్తున్నారని స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్రైస్తవులు చనిపోతే దహన సంస్కారాలు నిర్వహించడానికి స్మశాన వాటిక నిర్మించేందుకు ప్రభుత్వభూమిని కేటాయించాలని మంత్రికి వినతి పత్రం సమర్పించగా కలెక్టర్‌కు ప్రతిపాదన చేశారని పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వెస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు రమాదేవి, అంజనేయులు, అనురాధ, కోఆప్షన్‌సభ్యులు శౌకత్‌మియా, కీసరగుట్ట మాజీ డైరక్టర్ నరేశ్‌గౌడ్, నాయకులు కృపానిధి, హరిశంకర్, వెంకటేశ్వరరావు, అబ్దుల్‌అజీజ్, విజయ్ గౌడ్, సిరాజుద్దిన్, చర్చీల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక నిధులు రూ.1.70 కోట్లు మంజూరు

**-17 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం**



ఘట్‌కేసర్ 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్న కాలనీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, ఆర్‌అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి రూ.1.70 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. మున్సిపాలిటీలో 17 వార్డులకు సంబంధించిన అవసరమైన చోట్ల సిమెంట్‌రోడ్డు నిర్మించేందుకు రోడ్లు, భవనాలశాఖ అధికారులను మంత్రి ఆదేశించారని ఆమె చెప్పారు. ఈమేరకు శనివారం మెయిన్ రోడ్డులోని 6వ వార్డు పరిధిలో సీసీ రోడ్డు నిర్మించే కాలనీని ఆమె ఆర్‌అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇక్కడ రోడ్డు లేక గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మొదటి విడతగా ఇక్కడ రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేస్తామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మరో నాలుగు రోజుల్లో వచ్చి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి పనులు శ్రీకారం చుట్టనున్నారని ఆమె పేర్కొన్నారు. మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్, నాయకులు రామంజీ, నరేశ్‌చారీ, కరుణాకర్, నరేశ్, నాగరాజు, సహదేవ్, దీపక్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి



విద్యుత్ షాక్ గురై మృతి చెందిన ఎద్దు వద్ద రైతు, గ్రామస్థులు

**షాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో కాడి ఎద్దు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.... తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కావలి శ్రీనివాస్ తన పొలం వద్ద కాడి ఎద్దులను మేత మేపుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఎద్దు వెళ్లగానే విద్యుత్ షాక్‌కు గురైంది. అది గమనించిన రైతు ఎద్దును కాపాడుకునేందుకు ప్రయత్నించిన ఫలించలేదు. ఎద్దును కాపాడే ప్రయత్నంలో శ్రీనివాస్ కూడా విద్యుత్‌షాక్ ప్రమాదం తృటిలో తప్పింది. సుమారు లక్ష రూపాయాలు విలువ చేసే ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో రైతుబోరున విలపించాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కాడి ఎద్దు చనిపోయిందని, మనుషులకు సైతం ప్రమాదాలు ఏర్పడుతున్నాయని రైతులు అంటున్నారు. రైతుకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని వారు కోరారు.

### గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

**కొత్తూర్, జూన్ 24, ప్రభాతవార్త :** గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈసంఘటన కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ రోడ్డులో జరిగింది. కొత్తూర్ ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.... పాత పేపర్లు అమ్ముకునే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి బండరాయితో మోపి హత్య చేశారు. శనివారం ఉదయం అక్కడి నుండి వెళ్తున్న వారు గమణించి పోలీసులకు సమాచారం అందించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శంకర్ తెలిపారు.

## బీసిలను కించపరిస్తే సహించేదిలేదు

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 24,(ప్రభాతవార్త):**

బీసి కులాలకు చెందిన వారిని కించపరిచినట్లు మాట్లాడడితే సహించేదిలేదని ముదిరాజ్ యువసేన రాష్ట్ర సోషల్ మిడియా ఇంచార్జ్ సత్యం శనివారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసిలను అవమాన పరిచే విదంగ చేసిన వాక్యలను ఆయన ఖండించారు. మరో సారి బీసిల పట్ల ఇలాంటి వాక్యలు చేస్తే పహించ బోయేది లేదని ఆయన అన్నారు.

### జంగారెడ్డిపల్లిలో బిజెపి జన సంపర్క్ అభియాన్



**తలకొండపల్లి జూన్24,ప్రభాతవార్త :**

జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ 9ఏళ్ల పాలన విజయాలను సుపరిపాలన,సంక్షేమ పథకాల గురించి వివరించి చెప్పారు.మోదీకి మద్దతు తెలిపడానికి ప్రతి ఒక్కరూ 9090 902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శి నీలకంఠం పాండు,బూత్ అధ్యక్షుడు చేన్నంశెట్టి మనోహర్,ఉప సర్పంచ్ చంద్రమౌళి,దళితమోర్చా మండల ఉపాధ్యక్షుడు మీసాల రాములు,ఉప్ప నందు,మీసాల మధు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



ఓటర్ల వివరాలు సేకరిస్తున్న అధికారులు

**కొత్తూర్, జూన్ 24, ప్రభాతవార్త :**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోడిచెర్ల గ్రామంలో బూత్ లెవెల్ ఆఫీసర్ కె.నాగలక్ష్మి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి ఎన్నికల సంఘంకు పంపించినట్లు కోడిచెర్ల ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓటర్ల లిస్టులో లేనివారికి ఓటర్ల నమోదు చేయించుకునే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, శేఖర్, సుధీర్, అమరేందర్‌రెడ్డి, జంగయ్య ఉన్నారు.

### ఆదర్శ పాఠశాలలో అధ్యాపకులకు ఆహ్వానం

**షాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :**

విద్యాభోధనకు అధ్యాపకులు కావాలని పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాచ్య శనివారం ఓ ప్రకనలో తెలిపారు. కళాశాలలె బోధించేందుకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ అధ్యాపకులు అవసరం ఉందన్నారు. అభ్యర్థులు పి.జి, బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు. అర్హత ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 28లోగా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వీరికి ఈనెల 30వ తేది డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

### అమరవీరుల స్థూపం నిర్మాణానికి భూమి పూజ



మేడ్చల్ మున్సిపాలిటిలో అమర వీరుల స్థూపం ఏర్పాటుకు భూమి పూజ చేసిన కౌన్సిలర్ దేవ

**మేడ్చల్, జూన్ 24. ప్రభాతవార్త :**

మేడ్చల్ మున్సిపాలిటి పరిధి 3వ వార్డులోని కేఎల్‌ఆర్ కమాన్ వద్ద అమర వీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు ఆ వార్డు కౌన్సిలర్ జాకట దేవ భుమి పూజ నిర్వహించారు. అమర వీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటని వారు కౌన్సిలర్ ఈ సందర్భంగా అన్నాడు. అమరుల కుటుంబాలకు అండగా నిలిచి వారికి చేయూతనందించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు వీరభద్రారెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, సంజీవరావు, విఠల్, చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, సత్య పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఏబీవీ వైద్య సేవలు బేష్ : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జూన్ 24, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్‌లో ఏబీవీ ఆసుపత్రి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు బేష్ అని, మున్ముందు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని పరిగిలో ఉన్న ఏబీవీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మొదటి వార్షికోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు ఆనంద్, భార్గవిలు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను పూలకూండి ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సేవలను కొనియాడారు.ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్న సిబ్బందిని ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్, శంకర్, చెట్ల నర్సింహ్మా, వార్డు కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, వైద్యులు వంశీ, లిఖిత, పాల్ అండ్రూస్, చింత పల్లి, జుబేర్ అహ్మద్, రవీందర్, స్మైలీ, సుశాంత్, సాయికిషోర్, శ్రీకాం త్, స్వరూపరాణి, నరేష్, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనవాడలో గాయని మంగ్లీ సందడి

**శంకర్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**

ప్రముఖ గాయని మంగ్లీ శంకర్‌పల్లి మండలంలోని జనవాడలో శనివారం సందడి చేశారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో బంగారు మైసమ్మ, గడీల మైసమ్మ దేవాలయం వద్ద మంగ్లీ ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల ప్రాముఖ్యతపై పాటను చిత్రీకరించారు. పాటను చిత్రీకరిస్తున్న సందర్భంగా మంగ్లీ నృత్యం చేయగా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున బోనాలను తీశారు. కాగా షూటింగ్ చూసేందుకు మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేష్ పూర్తి సహకారం అందించారు.



జనవాడలో చిత్రీకరిస్తున్న పాటకు నృత్యం చేస్తున్న గాయని మంగ్లీ

వార్త, రాజమహేంద్రవరం, ఆదివారం, 25 జూన్ 2023

నైరుతి రుతుపవనాలు ఆగమనం అనేది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందే లక్షలాది మంది ప్రజలు ఎంతో ఎదురు చూసిన సంఘటన. తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశ వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా ప్రపంచ జనాభాలో ఐదవ వంతుమంది జీవనోపాధిని ప్రభావితంచేస్తాయి. రుతుపవనాల కాలం సాధారణంగా జూన్‌నుండి సెప్టెంబరు నెల వరకూ కొనసాగుతుంది. ఇది భారత దేశ వ్యావసాయ రంగానికి కీలకమైంది. ఎందుకంటే ఇది దేశంలోని వార్షిక వర్షపాతంలో 70శాతం కంటేఎక్కువ.గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం జరిగింది.దీంతో ఆలస్యంగాప్రవేశించిన నైరుతి రుతుపవనాల ప్రభావం ప్రస్తుత ఖరీఫ్ సాగుపైఎంతవరకూ ఉంటుందనేది పెద్దప్రశ్నార్థకమవుతోంది.గత నాలుగేళ్లుగా మేచివరి, జూన్ మొదటి వారంలో రుతుపనాలు ప్రవేశించి వరుణుడు పలకరించడం తెలిసిందే.అయితే ఈ ఏడాదినైరుతి రుతుపవనాలుజూన్ ఆఖరువారంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రవేశించాయి.రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వర్షాలుపడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది.ఈనేపథ్యంలో ఖరీఫ్‌సాగు లక్ష్యంపై నీలినీడలుకమ్ముకునే అవకాశాలపై రైతాంగంలోఆందోళనవ్యక్తమవుతోంది.ప్రస్తుత సీజనకు సంబంధించి ఈనెల2,3 తేదీల్లో కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు 8వతేదీకి ప్రవేశించాయి.తర్వాత క్రమంగా తమిళనాడుతోపాటు,కర్నాటక,ఆంధ్రరాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి.ఈ నెల 15వ తేదీ నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని తదుపరిదేశంలోని వివిధరాష్ట్రాలకు విస్తరిస్తాయని తొలుతఅంచనా వేశారు.కానీ బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతో రుతుపవనాల కదలిక మందకొడిగా ఉందని, తెలంగాణలోకి రావడానికి మరోవారం పడుతుందని లెక్కకట్టారు. కాని మూడవవారంలో వేగంపుంజుకుని తెలంగాణలోకి ప్రవేశించాయి. ఇవి రాష్ట్రమంతటా వ్యాపించేందుకు మరికొద్ది రోజులు పడుతుంది.

# ఖరీఫ్‌పై రుతుపవనాల ప్రభావం!

**చేదులూరి వీర వెంకట రఘుబాబు**

నైరుతి రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వానలు పడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం, వేడి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార భద్రతకు ముప్పువాటిల్లే పరిస్థితి ఎదురుకానుంది. దేశంలో దాదాపు సగ భాగం 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటును ఎదుర్కొంటుండగా, మరోపక్క పశ్చిమ, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాలు మాత్రం వరదల్లో ఉన్నాయి.వార్షిక నైరుతి రుతుపవనాలు జూన్ నుండి సెప్టెంబరు వరకూ కొనసాగుతాయి. ఈ ఏడాది రుతుపవనాల రాక జూన్ 1 నుండి 22వ తేదీ వరకూ ఆలస్యం అయింది. ఇది 50 ఏళ్ల సగటుతో పోలిస్తే దేశ వ్యాప్తంగా 31 శాతం లోటును నమోదు చేసింది. రుతుపవనాల జాప్యం ఫలితంగా తక్కువ సాగు, దిగుబడి తగ్గి సాధారణం కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తికి దారి తీస్తుంది. సాధారణంగా రుతుపవనాలు కేరళతో మొదలై జూలై 15వ తేదీనాటికి దేశం అంతటా పూర్తిగా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకను పరిశీలిస్తే 2014, 2016, 2019 సంవత్సరాల్లో వారంనుండి పది రోజుల ఆలస్యంగా వచ్చాయి. చివరిసారిగా 2019లో లేటుగా ప్రవేశించినా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో వేగంగా పది రోజుల్లోనే దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించాయి. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇది గత పదేళ్లతో పోల్చితే ఏకంగా మూడు వారాల పాటు ఆలస్యం కావడం గమనార్హం. దేశంలో దీర్ఘకాల సగటు కంటే 58 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అయినా ఈ సంవత్సరం రుతుపవనాలు సాధారణంగా ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాల సగటులో 96 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉంది. రుతుపవనాల జాప్యం కారణంగా జూన్ నెలలో దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు 30 నుండి 35 శాతం తగ్గింది. ఇందువల్ల దిగుబడి, నాణ్యతపై ప్రభావం పడనుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ జూన్ నెలలో ఖరీప్ పంటల మొత్తం విస్తీర్ణంలో 25 శాతానికి పైగా తగ్గుదల నమోదైంది. జూన్ 9వ తేదీ నాటికి దేశ వ్యాప్తంగా 1,95,00,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ సాగైంది. ముఖ్యంగా తూర్పు, మధ్య, ఉత్తర భారత దేశంలో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం అనేక పంటల విత్తనాల వేయడాన్ని ప్రభావితం చేసింది. ప్రధానంగా వరి, గోధుమలు, పత్తి, చెరకు, సోయాబీన్స్, వేరుశెనగ వంటి నూనెగింజలు, పప్పుధాన్యాలు, ముతక తృణ ధాన్యాల సాగు తగ్గే ప్రమాదం ఏర్పడింది. రుతుపవనాల రాకలో జాప్యం వల్ల తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో



ఖరీఫ్ పంట సాగుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రుతపవనాల ప్రభావం ఖరీఫ్ సాగుపై పెద్దగా చూపలేదు. ఇదే సమయానికి గత ఏడాది ఏమేరకు సాగైందో ఇప్పుడు కూడా అదేవిధంగా ఖరీఫ్ పంటలు సాగు జరిగింది. సాధారణంగా ఏటా జూన్ రెండో వారంలో తొలకరి వర్షాలు మొదలవుతాయి. అప్పటికే పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసిన రైతులు మెట్టభూముల్లో అపరాలు,చిరుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల పంటలను వేస్తుంటారు. కానీ జూన్ నాల్గవవారం వరకూ వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు తీవ్ర జాప్యం అవుతుంది. తెలంగాణలో గత ఏడాది 22వ తేదీ నాటికి 9.16 శాతం మేర వానాకాలం (ఖరీఫ్) సాగైంది. వివిధ పంటలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 11,30,115 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి, మొక్కజొన్న,జొన్న,కంది, పెసర తదితరఆహారధాన్యాలు 88,238ఎకరాల్లో వేశారు. ప్రధాన పత్తి పంట అయితే 8,82,594 ఎకరాల్లో వేశారు. అంతకు ముందు ఏడాది అంటే 2021 వానాకాలంలో జూన్ 22వ తేదీ నాటికి 18,88,499 ఎకరాల్లో వివిధ పంటలు సాగ య్యాయి. ఆ ఏడాది 2,59,782 ఎకరాల్లో ఆహారధాన్యాలు, 14,81,533 ఎకరాల్లో పత్తి సాగైంది. కానీ ప్రస్తుత వానాకాలం సీజనులో రుతుపవనాల రాక జాప్యం కారణంగా వర్షాలు లేకపోవడంతో అన్ని పంటలూ కలిపి ఇంత వరకూ 5వేల ఎకరాలు కూడా సాగుకాలేదు. తెలంగాణలో ఈసీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ,ఉద్యాన పంటలను సాగుచేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షలఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అను గుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అయితే ఒక నెల ముందుకు వానాకాలం, యాసంగి (రబీ)పంటలను వేసేలా రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. అయితే రుతుపవనాల రాక జాప్యం వల్ల నెల రోజులు ముందు సాగుచేయాలని ప్రతిపాదించినా, అందుకు అనుకూలం కాగపోగా, మరో నెల రోజులు లేటుఅయింది. జూన్ మొదటి వారంలోనే తొలకరి వర్షాలు ప్రారంభమై ఈసమయానికి రైతులు పంటలు వేసే పనుల్లో నిమగ్నమై ఉంటారు.కానీ ఈఏడాది వాతావరణం పూర్తి భిన్నంగాఉంది.వర్షాకాలంలో కూడా రుతుపవనాలు రాక వేసవితీవ్రత అధికంగా ఉండడం, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకావడం, వర్షాల జాడ లేకపోవడంతో వానాకాలం సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడలేదు. దీంతో సాధారణ సమయంతో పోలిస్తే మెట్ట పంటల సాగు దాదాపు నెల రోజులు ఆలస్యం అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలంలో దీర్ఘకాలిక రకాలసాగు శ్రేయస్కరం కాదని, మధ్య, స్వల్పకాలిక వరి వంగడాలు మాత్రమే సాగు చేయాలనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీర్ఘకాలిక రకాలసాగుకు కటాఫ్‌తేదీజూన్15 కాగా మధ్యకాలికరకాల సాగుకు జూన్ 3,4 వ వారం వరకూఅవకాశం ఉంటుంది.జూలై 1వరకూ అయితే స్వల్పకాలిక రకాలు సాగు చేయాల్సిందే.వీటిని సాగుచేస్తే 115 రోజుల నుండి 125రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఇందులో తెలంగాణ సోనా,జగిత్యాల రైస్, కూనారం సన్నాలు, ఎంటీయూ-1001 రకాలను సాగు చేస్తే మంచిదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలిక వంగడాల పంట కాలపరిమితి కనీసం 150 నుండి 165 రోజులు ఉంటుంది. విత్తనాలు చల్లి, నారు చేతికి రావాలంటే నెల పడుతుంది. ఈ క్రమంలో దీర్ఘకాలిక రకాల జోలికిపోవద్దని, ఒకవేళ ప్రతికూల పరిస్థితుల్లో సాగుచేస్తే దిగుబడితగ్గనుంది. కాగాఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాల రాక జాప్యంవల్ల ఖరీఫ్‌సాగుపై ఎటువంటి ప్రభావం చూపలేదు. రాష్ట్రంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92లక్షల ఎకరాలు కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. ఇందులో ఈ నెల 21వ తేదీ నాటికి 3 శాతం చొప్పున 2,50,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇదే సమయానికి 2,80.000 ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఒక్క వరినాట్లు 88వేలఎకరాల్లో వేశారు.గతఏడాది అయితే ఇదే సమయానికి 68వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ లెక్కన రుతు పవనాలు జాప్యం అయినా గత ఏడాది ఖరీఫ్ సీజను కంటే ఈ సీజనులో ఎక్కువ విస్తీర్ణంలో సాగు కావడం విశేషం. ●

---

# జితుడా? అజితుడా!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

అదిచేస్తా.. ఇది చేస్తానని ప్రగల్భాలు పలికి, చివరికి ఏమీ చేయకుండా నిరుత్తరుడైనవాడు రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టమే. మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. పార్టీలో చీలికతెచ్చేంత పని చేయడంతో ఎన్సీపి అధ్యక్ష పదవి నుంచి తప్పుకొంటున్నట్లుగా శరద్‌పవార్ ఆ మధ్య చేసిన ఒక ప్రకటన చాలా సంచలనంకలిగించింది. పార్టీపగ్గాలు తనకు అందించనట్లయితే తన అనుచరులతో కలిసి కొత్త పార్టీ పెట్టడమో, బిజెపిలోకిజంప్ చేయడమో తప్పదంటూ అజిత్‌పవార్ ఒక 'హెచ్చరిక' చేయడంతో పవర్ అంతటి రాజకీయ యోధుడుకూడా అందుకు తలఒగ్గి రాజీనామా ప్రకటన చేయవలసి వచ్చింది. అయితే వెంటనే ఆయన ముఖ్య అనుచరులు గట్టిగా ఒత్తిడి తేవడంతో రాజీనామా నిర్ణయాన్ని శరద్‌పవార్ వెనక్కితీసుకున్నారు. కానీ అజిత్‌హెచ్చరిక ప్రభావం బాగానే కనిపించింది. ఆయన ఏ ఉద్దేశంతో ఆ హెచ్చరిక చేశాడో కానీ, చాలా మంది ఎమ్మెల్యేలు ఆయన వెంట నడవడానికి కూడా ముందుకువచ్చారు. నిజంగానే పార్టీలోచీలిక వస్తుందేమోనని చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారుకూడా.ఎన్సీపిలో కీలకస్థానంలో ఉన్న అజిత్‌ను బయటకు లాగితే, మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా వస్తారు గనుక తమకు లాభం చేకూరవచ్చని బిజెపికూడా భావించింది.సిఎం ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన గ్రూపుమద్దతు లేకపోతే, మరో గ్రూపుమద్దతు అవసరం గనుక అజిత్ గ్రూపును ఆకర్షించడానికి బిజెపి ప్రయత్నించడంలో ఆశ్చర్యమేమీ లేదు. నెలన్నర క్రితం ఎన్సీపిలో సంభవించినసంక్షోభం ఎటుదారితీస్తుందోనని కూడా అంతా భావించారు.అన్న కొడుకు కావడంతో అజిత్‌కు శరద్ పవార్ కీలకస్థానమే ఇచ్చి,పార్టీలో నంబర్-2 అనుకునేట్లు చేశారు.అయితే పవార్‌కుమార్తె సుప్రియా సూలె రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండడంతో ఆమెకూడా పార్టీ నాయకత్వం కోసం పోటీపడవచ్చని అనుకున్నారు. పవార్ నిజంగా అధ్యక్షస్థానం వదులుకుంటే, సుప్రియ, అజిత్‌లో ఎవరు నాయకత్వం స్వీకరిస్తారనే అంశంపై భారీ చర్చకూడా మొదల యింది. అజిత్, సుప్రియలతోపాటు పార్టీరాష్ట్రశాఖకు అధ్యక్షుడుగాఉన్న జయంత్‌పాటిల్ పేరుకూడా అప్పట్లో ప్రముఖంగానే వినిపించింది. మహారాష్ట్రలో అధికారాన్ని కొనసాగించుకొనడానికి అవసరమైతే ఎన్సీపిని చీల్చడం, ముఖ్యమంత్రి పదవి అప్పగించేందుకు కూడా బిజెపి సిద్ధం కావడం రాజకీయ వాతావరణాన్ని బాగా వేడెక్కించాయి. ఏ జరుగుతుందో అనే ఉత్కంఠ కూడా బాగా పెరిగిపోయింది. ఈ దశలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనే కొత్త పదవిని సృష్టించి సుప్రియకు,మరో ముఖ్య నేత ప్రఫుల్ పటేల్‌కు పవార్ ఆ పదవిని కట్టబెట్టడంతో ఎన్సీపిలో రాజకీయం మరో కొత్త మలుపు తిరిగింది. అజిత్ సమక్షంలోనే శరద్‌పవార్ ఆ ప్రకటనచేశారు. అజిత్‌ను సంప్రదించి, ఆయన అంగీకారంతోనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి సుప్రియకు ఇచ్చానంటూ పవార్‌చెప్పడంతో అజిత్ కూడాఏమీ మాట్లాడకలేక పోయారు. పార్టీ అధ్యక్షుడు తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ నంబర్-2అవుతారు గనుకపవార్ తర్వాత ఇక కీలక స్థానం సుప్రియదే అవుతుంది. ప్రఫుల్ పటేల్ నామమాత్రమే. అంటే పవార్ తర్వాత పార్టీలో చక్రంతిప్పేది సుప్రియ ఒక్కరే అవుతారు. అజిత్ నమ్మెదిగా పక్కకువెళ్లినట్లే. ఆయన ప్రతిపక్షనేత హోదాలోమాత్రమే ఇక కొనసాగుతారన్న మాట. దాని వల్ల రాజకీయంగా తనకు ఒరిగేదేమీలేదని భావించిన అజిత్ తనను ఆ బాధ్యతనుంచి కూడా తప్పించాలంటూ పవార్‌కు విన్నవించారు.దానితో మూడు రోజుల క్రితం అజిత్ చేసిన తాజాప్రకటన మరోసారి పార్టీలో సంచలనం కలిగించింది. పార్టీ రాష్ట్రఅధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించాలని ఆయన మనసులో భావించి ఉండవచ్చు.'పార్టీ పదవి ఏదైనా ఇస్తే సంతోషమే' అని ఆయన ప్రకటించడంలో ఆంతర్యం అదే కావొచ్చు. కానీ జయంత్ పాటిల్ ఆ సీట్లో ఇప్పటికే ఉన్నారు.ఆయనతో అజిత్‌కు పొసగడం లేదు. వారిద్దరు మాట్లాడుకుని కూడా చాలా కాలమైందని పార్టీలో అనుకుంటున్నారు. అజిత్‌కోసం జయంత్‌ను తొలగిస్తే అదికూడా కొత్త సమస్యలకు దారితీస్తుంది.సుప్రియను తిరుగులేని నేతగా తీర్చిదిద్దాలనే శరద్‌పవార్ సంకల్పానికి అజిత్ వల్ల ఇబ్బందిరాకుండా ఉండాలంటే ఆయనకు పార్టీపదవులేవీ ఇవ్వకూడదనే అభిప్రాయంకూడా ఉంది. అందుకే ఇప్పుడు అజిత్ ఎటునడుస్తారనే అంశాన్ని అందరు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఎన్సీపి ఆవిర్భవించడంతో, కొత్త తరం కూడా పార్టీలో మొదలయింది. ఆ తరానికి ఇప్పుడు అజిత్ ప్రతినిధిగా ఉన్నారు. సుప్రియ కూడా యువతరానికే ప్రతినిధి కావడంవల్ల ఇద్దరి మధ్యపోటీ ఎక్కువయింది. బెంగాల్‌లో మమత, ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు మనమెందుకు చేయలేకపోతున్నాం? అనికూడా అజిత్ ప్రశ్నించడం పార్టీ వర్గాలలో కలకలం రేపుతోంది. శరద్‌పవార్ వార్థక్యంలో ఉన్నా ఇంకా ఆయనే అధ్యక్షుడేమిటని కూడా ఒకసారి పరోక్షంగా అజిత్ ప్రశ్నించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఎన్సీపిలో త్వరలోనే మరో 'భూకంపం' రావొచ్చనే అనిపిస్తుంది. అధికార హోదా కోసం అర్రులు చాస్తున్న అజిత్ తన పార్టీలో అది దక్కదనుకొంటే పార్టీ మారడానికైనా వెనుకాడబోరని గతంలో ఒకసారి రుజువైంది గనుక ఆయన తాజా వ్యూహమెలా ఉంటుందనే అంశంపై సస్పెన్స్ కొనసా గుతోంది. ప్రస్తుతం ఆయన దృష్టి పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిపైనే ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లభించలేదు గనుక,ఇదైనా తనకు ఇవ్వాలనే ఒత్తిడి ఆయనగట్టిగానే చేస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో ఎన్సీపిలో ఇంకా ఎన్ని పరిణామాలు సంభవిస్తాయోమరి! పార్టీలో చీలిక రాకుండా చేయడానికి సుప్రియ అను సరించే వ్యూహం ఎలా ఉంటుందో చూడాలి. అజిత్ జితుడో,కాదో తేలవలసి ఉంది. ●



అజిత్‌పవార్

---

# పుతిన్‌కు 'వాగ్నార్' తలనొప్పి!

రష్యా

**గన్ని మోహన్**

ఏడాదిన్నరకాలానికిపైగా ఉక్రెయిన్‌పై నలువైపుల నుంచి దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇపుడు తాను నియమించిన తిరుగుబాటుదారులనుంచే ముప్పు ఏర్పడింది. ఉక్రెయిన్‌లోని బఖుమత్‌నగరం రష్యా సేనల పరం అయ్యేందుకు కీలకంగా పనిచేసిన వాగ్నార్ ప్రైవేట్ ఆర్మీ ఇపుడు నేరుగా సోవియట్ నగరాలపైనే విరుచుకుపడుతోంది. సుమారు 50వేల మందికిపైగా రష్యా సైనిక మాజీలు ఉన్న ఈదళం అత్యంత పటిష్టంగా మారింది. కేవలం ఐదువేలమంది తో ప్రారంభమైన ఈ వాగ్నార్ ఆర్మీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత విధేయంగా పనిచేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో కూడా పాలుపంచుకుంది. కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రముఖ పాత్రపోషించింది. క్రిమియాలోని రష్యా అనుకూల వేర్పాటువాదులకు అండగా పనిచేసింది. అలాంటి గ్రూప్ ఇపుడు రష్యాపైనే యుద్ధం ప్రకటించింది. పుతిన్‌కు చీఫ్‌గా పిలిచే 61 యేళ్ల యెవెగ్ని ప్రిగోజిన్ ఈ వాగ్నార్‌కు సారథిగా ఉన్నాడు. 2014లో ఈ వాగ్నార్‌సైన్యాన్ని గుర్తించారు. రష్యాకు చెందిన కీలక సైనిక విభాగాల్లో ఉన్నతస్థాయిలో పనిచేసిన మాజీలు కూడా ఈ వాగ్నార్‌లో ఇపుడు భాగస్వాములుగా ఉన్నారు. 2022లోనే భారీ సంఖ్యలో నియామకాలు చేపట్టింది. రానురాను రష్యా ఆర్మీనుంచి సమస్యలు ఎప్పటికైనా ఎదురుకావచ్చని భావించిన పుతిన్ వాగ్నార్‌ను ప్రోత్సహించాడు. 80శాతం వాగ్నార్ సభ్యులంతా కూడా జైళ్లనుంచి వచ్చినవారే. తిరుగుబాటుదళాలు రష్యాను అక్రమం అని చట్టాలున్నా వాగ్నార్‌గ్రూపు 2022లో రిజిస్టరు అయింది. సెయింట్ పీటర్స్ బర్గ్ కార్యాలయంగా పనిచేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాదళాలకు యుద్ధతంత్రం నేర్పిందనే చెప్పాలి. మొట్టమొదటి కమాండర్‌గా డిమిత్రీ ఉట్కిన్ నియమితుడయ్యాడు. ఇపుడు ప్రివోజిన్ సారధిగా ఉన్న ఈదళానికి అత్యంత క్రూరత్వం ఉన్న దళంగా పేరుంది. ఆఫ్రికా, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, లిబియా, మాలీ దేశాల్లో అత్యంత క్రూరంగా హింసించి అణిచివేత చర్యల్లో పాల్గొన్నట్లు చరిత్ర ఉంది. అటువంటిది ఇపుడు రష్యా నగరాల్లోకి ప్రవేశించి ఒక్కసారిగా ఆక్రమించుకుంటున్నట్లు ప్రకటించిందంటే పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో తలనొప్పి పెరిగిందనే తెలుస్తోంది. వాగ్నార్ చీఫ్‌పై ఎఫ్ఎస్‌బి కేసు నమోదుచేసింది. రష్యాలోని రోస్తోవ్‌ను స్వాధీనం చేసుకుంది. ఇపుడు మాస్కోవైపునకు వస్తామని అవసరమైతే మాస్కోను స్వాధీనం చేసుకుంటామని మరీ ప్రకటించిన వాగ్నార్‌ను దారికి తెచ్చుకునేందుకు ఇపుడు రష్యాసేనలు సొంతదేశంలోనే కట్టడి వ్యూహం అనుసరించాల్సి వస్తోంది. సోస్తోవ్ ఆన్‌డాన్ నగరం మిలిటరీ కేంద్ర స్థావరాలున్న నగరం స్వాధీనంలోకి వచ్చిందని ప్రకటించగానే పుతిన్ ఉలిక్కిపడ్డారు. అంతర్గత రాజద్రోహంగా పరిగణిస్తున్నట్లు పుతిన్ ప్రకటించి కఠినాతికఠినమైన శిక్ష ఉంటుందని హెచ్చరించారు. రష్యాకు ఇదొక విషమ పరిస్థితి అని మాతృభూమిని పరిరక్షించుకునేందుకు ఎలాంటి ద్రోహులనైనా ఉపేక్షించబోమని పుతిన్ చెప్పారు. వాస్తవానికి గడచిన కొంత కాలంగా వాగ్నార్ చీఫ్ రష్యా రక్షణ మంత్రిత్వశాఖతో విభేదిస్తున్నారు. మాస్కోదళాలు తమ దళాలపై ప్రమాదకర క్షిపణులతో దాడిచేయడం కుట్రపూరితమేనని చెపుతూ ఇందుకుప్రతీకారం ఉంటుందని హెచ్చరిస్తూ వచ్చారు. 25వేలమంది తిరుగుబాటుదారులతో ఇపుడు వాగ్నార్‌గ్రూప్ రోస్తోవ్ హెడ్‌క్వార్టర్స్‌ను స్వాధీనం చేసుకుని మాస్కోవైపునకు దూసుకువస్తోంది. అంతటితో ఆగకుండా రష్యా సైనికులు, పౌరులు తమదళంలో చేరాలని, మాస్కో మిలిటరీ నాయకత్వాన్ని శిక్షించేందుకు ఇదే మంచి తరుణమని రెచ్చగొడుతోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన తర్వాత వాగ్నార్ తిరుగుబాటుతో ఇపుడు పుతిన్‌కు ఊపిరాడని ముప్పు నెలకొంది. రష్యాకు దక్షిణం వైపున ఉన్న ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా మాస్కోలోకి ప్రవేశిస్తున్నట్లు వాగ్నార్ చీఫ్ ప్రకటించాడు. అంతే కాకుండా తానిప్పుడు రోస్తోవ్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉన్నానని ప్రకటించి పుతిన్‌కు చెమటలు పట్టించాడు. లొంగుబాటు ప్రశ్నేలేదని రష్యా అధ్యక్షుడు తనపట్ల తప్పు చేసారని వాగ్నార్ యోధులను ద్రోహులుగా చూపిస్తున్నారని ఆరోపించారు. మా మాతృభూమికి మేం దేశభక్తులమని ఎఫ్ఎస్‌బి, లేదా మరెవ్వరు హెచ్చరించినా లొంగేదిలేదన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాలో జరుగుతున్న తిరుగుబాటుపై స్పందించారు. వాగ్నార్ తిరుగుబాటు ఇపుడు రష్యాలో కౌంటర్ టెర్రిస్టు ఆపరేషన్‌గా వర్ణిస్తూ ఇపుడు కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో పుతిన్‌కు మరింత ముప్పు తప్పదని అంచనా వేసారు. మొత్తంగా చూస్తే ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకునేందుకు నిరంతర పోరాటంతో ఏడాదిన్నర కాలంలో ఆ చిన్న దేశాన్ని స్మశానంగా మారుస్తున్న పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో, తాను ప్రోత్సహించిన ప్రైవేటు సైన్యమే తిరుగుబాటు చేస్తోందంటే పుతిన్‌కు ఇక కష్టకాలం తప్పదని తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో రష్యాకు అండదండలందించిన ఈ వాగ్నార్ చీఫ్ ఒకదశలో తమకు ఆయుధాలు సరఫరా చేయడం లేదని, ఆయుధసామగ్రి, నిధులు కూడా సక్రమంగా అందించడంలేదని రష్యా మిలిటరీ చీఫ్, రక్షణమంత్రిపైనా ఆరోపణలు చేసారు. ఇలాగే కొనసాగితే తాము ఉక్రెయిన్ నుంచి దళాలను ఉపసంహరించుకుంటామని కూడా హెచ్చరించారు. ఇపుడు ఏకంగా తమపైనే క్షిపణి దాడులకు పూనుకున్న రష్యాకు గుణపాఠం తప్పదని చెపుతూ ఏకంగా రష్యా కేంద్ర మిలిటరీ స్థావరంపైనే దాడి చేసి స్వాధీనం చేసుకుని అక్కడే మకాం వేసిన వాగ్నార్ చీఫ్‌తో రష్యా అధ్యక్షుడికి ఎప్పటికైనా తలనొప్పి తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



ప్రిగోజిన్

---

# ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



**కె. యాదగిరిరెడ్డి**

ప్లాస్టిక్ వ్యర్థాలుచాలా సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి. నీటికి, గాలికి అవి చెదిరిపోయినా, సముద్రంలో చేరి కొన్ని దశాబ్దాల పాటు పేరుకుపోతుంటాయి.అక్కడ క్రమంగా మెల్లగా మైక్రోప్లాస్టిక్స్‌గా తునాతునకలవుతాయి. ఈ సూక్ష్మ ప్లాస్టిక్ తునకలు సముద్ర ప్రాణుల పాలిట ప్రాణాంతకమవుతున్నాయి. వీటిని అవి ఆరగించి ఆకలి క్షీణించి, చివరికి అనారోగ్యంతో అంతరించిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి దక్షిణాఫ్రికా తీరంలో అనేక మంది పరిశోధనలు నిర్వహించారు. అనేక సంస్థలు నడుంకట్టుకుని సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసే భారీ కార్యక్రమాలను చేపట్టారు. ఇది ఒక రోజుతో పూర్తయ్యే పనికాదు. కాబట్టి నిరంతరం కొన్ని సంస్థలు ఈ పనిలో నిమగ్నమవుతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల బెడద దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ నగరాన్ని స్వచ్ఛమైన నీరు లేని కరవు ప్రాంతంగా మార్చుతోంది. మిగతా ప్రపంచానికి ప్రమాద సంకేతాలు పంపుతోంది. నాలుగు మిలియన్ ప్రజలతో కోస్తా స్వర్గంగా పేరొందిన ఈ అత్యంత ఆధునిక ప్రధాన నగరం నీటి వనరులుకరవై అల్లాడుతుండడం ప్రపంచంలోనే అరుదైన సంఘటన. గత కొన్నేళ్లుగా సముద్రాలు మానవ ప్రమేయ కాలుష్యంతో సమతమవుతున్నాయి. జలచర జీవ ప్రాణుల వినాశనం, విపరీతంగా చేపలను వేటాడడం, సముద్ర ఆమ్లీకరణ, తదితర కారణాలు సముద్ర వాతావరణ పర్యావరణ వ్యవస్థలను నాశనం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలిసి అనర్థాలను తెస్తున్నాయి.ప్లాస్టిక్ కాలుష్యానికి, వాతావరణ మార్పులకు సంబంధం వల్ల కర్బన ఉద్గారాలు విపరీతంగా వెలువడుతున్నాయి. ప్లాస్టిక్‌వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి కలియడంతో సముద్ర పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోంది. సున్నితమైన జీవుల నివాసాలకుముప్పు తెస్తున్నాయి. జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని జీర్ణించుకోలేక అనారోగ్యం పాలవుతున్నాయి. ఫలితంగా వాటి మనుగడ దెబ్బతింటోంది. ఎండకు, సముద్రజలాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రభావితమై ఫొటో డిగ్రేడేషన్ ప్రక్రియకు గురవుతున్నాయి. ఫలితంగా హానికరమైన రసాయనాలు వెలువడుతున్నాయి. దానివల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణమవుతున్నాయి. సముద్ర పర్యావరణ వ్యవస్థలోని ఆమ్ల, క్షార సమతుల్యత తారుమారవుతోంది. దీనివల్ల పగడాల రెమ్మల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. నత్తగుల్లలకు, ఇతరసముద్ర ప్రాణులకు ప్రమాదం కలుగుతోంది. ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాల పారవేత, గ్రీన్ హౌస్ వాయువులు వెలువడడానికి దారి తీస్తున్నాయి. వాతావరణ మార్పులకు దోహదపడుతున్నాయి. ప్లాస్టిక్ వస్తువులు సాధారణంగా శిలాజ ఇంధనాల నుంచితయారవుతుంటాయి. ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తుల నుంచి వీటిని తయారు చేస్తుంటారు. ఈ సందర్భంగా తయారీ ప్రక్రియ నుంచి విప రీతంగా కార్బన్ డై యాక్సైడ్, మేథేన్ వెలువడి, వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకంతట విచ్ఛిన్నం కావు. పర్యావరణంలో వందల ఏళ్లు ఉంటాయి. వాతావరణ సమస్యలను సమర్థంగా పరిష్కరించాలంటే శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, సమాజాలు వ్యక్తుల మధ్య సమన్వయం, శాస్త్రసమాచార పరిజ్ఞానం ఇచ్చిపుచ్చుకోవడం ఎంతో అవసరం. ఈ మేరకు ప్రభుత్వాలు, పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వేతర సంస్థలు సమష్టిగా ముందుకు సాగి ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలి. ఆధునిక నూతన విధానాలు అవలంబించాలి. ఈ దిశగా రువాండా ప్రభుత్వం వేసిన అడుగు అందరికీ మార్గ దర్శకం. 1999లో భూటాన్ ప్లాస్టిక్‌ను నిషేధించగా 2008లో రువాండా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించింది. ఈ దూరదృష్టి ఎత్తు గడ ప్లాస్టిక్ వ్యర్థాలను బాగా తగ్గించగలిగింది. సుస్థిరమైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించగలిగింది. ముఖ్యంగా రువాండా ప్రభుత్వ బలమైన



విధానాలు, వ్యక్తుల వ్యక్తిగత కార్యాచరణ, మంచి మార్పును తీసుకురాగలిగింది. ఓషన్ క్లీనప్ అనే సంస్థ గ్రేట్ పసిఫిక్ గ్యార్బేజ్ పాచ్ క్లీనప్ అనే ప్రణాళికతో ప్లాస్టిక్ వ్యర్థాలను పసిఫిక్ సముద్రంనుంచి తొలగించే పనులనుచేపట్టడం సత్ఫలితాలను ఇచ్చింది. దీనికోసం అత్యంత ఆధునిక టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రం నుంచి వేరు చేస్తున్నారు. సముద్ర జీవరాశులకు ముప్పులేకుండా చూస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం,గ్రీన్‌పీస్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు చొరవ చూపిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాటం సాగిస్తున్నాయి. పరిశ్రమలు తమ వ్యర్థాలను తగ్గించుకునేలా ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ దిశగా భారత్ కూడా చెప్పుకోదగిన అత్యంత ఆధునిక విధానాలను అనుసరిస్తోంది. స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా వ్యర్థాలను నిర్మూలించడం, వాటిని రీసైకిల్ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు బదులు ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం చేస్తోంది. ప్లాస్టిక్‌వ్యర్థాల నుంచి నగరాలకు విముక్తి అనే ప్రచారంతో వాలంటీర్లను, ప్రజలను ఉత్తేజ పరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేలా చూస్తున్నారు. ఈ మేరకు పురోగతి సాధించడానికి ముందుకు కదులుతున్నా మరోవైపు ప్రధాన సమస్యలు సవాళ్లుగా ఎదురవుతున్నాయి.వ్యర్థాల నిర్వహణ యాజమాన్య వ్యవస్థకు కనీస సౌకర్యాలు లోపించడం కీలకమవుతోంది. ఇందులో అభివృద్ధి చెందుతున్న దేశాలు తగినంత సామర్థ్యం సాధించడానికి అంతర్జాతీయ సహకారం చాలా అవసరం. ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయగలిగేలా, తిరిగి వినియోగించగలిగేలా ప్లాస్టిక్ డిజైన్, దానికి తగ్గట్టు ఉత్పత్తి ఉండేలా ప్రభుత్వాలు, వాణిజ్య సంస్థలు కొత్త విధానాలకు మద్దతు ఇవ్వాలి. తిరిగి ఉపయోగపడే విధానాలను అనుసరించడమే కాదు. మరోవైపు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రీసైక్లింగ్ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రభుత్వంతో కలిసి ప్రజలు ఈ విధానాల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ సమస్యలు పరిష్కారమవుతాయి. 2019 సంవత్సర కాలంలో ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చేవరకు అన్ని దశల్లో మొత్తం కోటి 25 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను విని యోగించినట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా పంటలు, ఉద్యానవనతోటల సాగులో, పశువుల పెంపకాల్లో యేడాదికి కోటి టన్నుల ప్లాస్టిక్ వాడుతుండగా అందులో మల్చింగ్ ఫిల్మ్‌వాటా 34 లక్షల టన్నులు. చేపలవేట, ఆక్వాసాగులో 21 లక్షల టన్నులు, అటవీ ఉత్పత్తులకు సంబంధించి మరో 2 లక్షల టన్నులు ప్లాస్టిక్ సామాగ్రి వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న ప్లాస్టిక్‌లో సింహభాగం అంటే 60 లక్షల టన్నులు ( ప్రపంచ వినియోగంలో సగం) ఆసియా రైతులే వాడుతున్నారని ఎఫ్ఎఒ చెబుతోంది. నగరాల్లో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అంటే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి)2022 గణాంకాలు పరిశీలిస్తే నగరంలో రోజూ 6400 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో 73 శాతం తడి చెత్త లేదా ఆహార పదార్థాల వ్యర్థాలు కాగా, మిగతా 27 శాతం అన్ని రకాల పొడి చెత్త ఉంటుంది. ఈ పొడి చెత్త యేటా 6.3 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇందులో 3.2 శాతం ప్లాస్టిక్. అయితే వీటిని తక్కువస్థాయిలో రీసైక్లింగ్ చేయడమే పెద్ద సమస్య. గత యేడాది కేవలం 47,000 టన్నుల పొడి వ్యర్థాలను మాత్రమే రీసైక్లింగ్ చేయగలిగారు.ఇందులో 12,402 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయి. దీని అర్థం ముంబైలోని ప్లాస్టిక్ వ్యర్థాల్లో సగానికి సగం గుంతల్లో లేదా నేలలో పూడ్చివేతతో మిగిలిపోతోంది. చివరకు ఇవి నీటి వనరుల్లో కలిసిపోతున్నాయి. ఢిల్లీ నగరంలో రోజూ 1100 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతానికి 78 శాతమే రీసైకిల్ చేయగలుగుతున్నామని ఢిల్లీ చెబుతోంది. వచ్చే యేడాది జూన్ నాటికి 100 శాతం రీసైక్లింగ్ చేయగలుగుతామని వెల్లడించింది. ఈ సమస్య దేశంలోని ప్రతి నగరం, పట్టణంలోనూ కనిపిస్తోంది. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం నిషేధించడానికి వీలైనన్ని విధానాలు రూపొందించాలి. దానికి ప్రజలు కూడా స్వచ్ఛందంగా శాస్త్రీయ దృష్టితో భవిష్యత్ ప్రగతి కోసం సహకరించాలి. అప్పుడే కొంతైనా సమస్య పరిష్కారమవుతుంది. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఆదివారం జూన్ 25 2023





# వజ్ర వారాహి సాధన పూజలు



**అమలాపురం టౌన్, జూన్ 24, (ప్రభాతవార్త):** శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ నగర్‌లో గల శ్రీ ఆదిశేష నిలయమునందు విశ్వశాంతి, లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజామహోత్సవాలలో భాగంగా ఆరోవరోజు వజ్రవారాహి మూలమంత్రాన్ని సాధకులు సామూహికంగా జపించారు. అఖండ భారతావనిలో ఒకప్పుడు పతాకస్థాయిలో జరిగిన వారాహి ఆరాధన తదనంతరం కాలంలో హిమాలయ ప్రాంతాలలో నేపాల్, టిబెట్, చైనా, మంగోలియా దేశాలలో విస్తృతంగా వ్యాపించిందని, భౌద్ధమత సాధకులు తీవ్రంగా ఆరాధించే దేవతలలో వజ్రవారాహి ఒకరని, అసాధ్యమైన విజయాలను సాధించడానికి తన ఆరాధకులకు తీవ్రమైన శక్తిని వజ్రవారాహి ప్రసాదిస్తుందని, నాయకత్వ లక్షణాలు పెంపొందించి మానవులను వజ్ర సమానంగా మలిచే వజ్రవారాహి సాధన అత్యంత శ్రేష్ఠమైనదని నిర్వాహకులు తెలిపారు.

# వాలంటీర్‌లు వారి పరిధిలోని ప్రతీ ఒక్క గృహాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకోవాలి : కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 24, (ప్రభాతవార్త):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కలుగచేసేలా ఇంటింటి సర్వేలో లబ్ధిదారుల నుంచి సమగ్ర డేటా సేకరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత ఆదేశించారు. శనివారం సాయంత్రం రాజవోలు గ్రామంలో జగనన్న సురక్ష గృహ సందర్శన కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ సందర్భంలో ప్రజలతో, వాలంటీర్లుతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ప్రజలకు అందచేసే పౌర సేవల కోసం నిబద్దత, జవాబుదారీతనం కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఆ క్రమంలో స్పందన, జగనన్నకు చెబుదాం (1902) తీసుకుని రావడం జరిగిందని అన్నారు. ఆ క్రమంలో ఈ ఒక్క అర్హత ఉన్న లబ్ధిదారులకు పథకాలు అమలు కాకుండా ఉండరాదన్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయం అన్నారు. ఆ నేపథ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. జూన్ 24 నుంచి 30 వరకు మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాలు వివరాలు నమోదు చేసి, వారి ఫొటో క్యాప్చర్ చేయాలని తెలిపారు. అదే సమయంలో ఇంకా ప్రభుత్వ పరంగా ఏదైనా పథకం అర్హత ఉండి పొంది ఉండకపోతే అందుకు సంబందించిన రికార్డులను సేకరించాలని, వాలంటీర్, గ్రామ కార్యదర్సులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు జనన, మరణ, వివాహ, తదితర దృవపత్రాలు జారీతో పాటు, సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సుమారు 550 పైగా సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. జగనన్న సురక్ష సమయంలో ప్రజలు కోరే 11 రకాల సేవలు ఉచితంగా ఎటువంటి రుసుము వసూలు చెయ్యకుండా అందించాల్సి ఉంటుందని, ప్రజలకు అవగాహన కలుగ చెయ్యాలని అన్నారు. జూలై ఒకటి నుంచి 23 వరకు రోజు విడిచి రోజు మండలంలో ఉన్న గ్రామాలకు చెందిన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆ రోజున అర్జిదారులకు ధ్రువ పత్రం అందించడం ద్వారా మెరుగైన పౌర సేవలు అందించి పనితీరు చూపాలని తెలియచేశారు. కలెక్టర్ సమక్షంలో అర్జిదారును నుంచి ధరకాస్తు తీసుకుని ట్యాబ్ ద్వారా నమోదు చెయ్యడం జరిగింది. రేషన్ కార్డు కుటుంబ సభ్యులు విడదీసి విడి విడిగా కార్డు జారీ, సామాజిక భద్రత తదితర అర్జీలను పరిష్కారం చేసేందుకు అవసరమైన డాక్యుమెంట్లు తీసుకుని పరిష్కారం చెయ్యాలని అన్నారు. కలెక్టర్ వెంట రాజమహేంద్రవరం రూరల్ మండల ప్రత్యేక అధికారి, డి టి డబ్ల్యూవో కె.జ్యోతి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# డిఆర్డీఏలో అవినీతి తిమింగలాలు...రూ.16.49 లక్షల స్త్రీ నిధి రుణాలు పక్కదారి...బ్యాంక్ రుణాల్లో రూ 50 లక్షలు గోల్‌మాల్



**అమలాపురం రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త):** అమలాపురం డిఆర్డీఏలో అవినీతి తిమింగలాలు రాజ్యమేలుతున్నాయి... డ్వాక్రా సంఘాల సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి ఇచ్చే రుణాల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారు.. లక్షల్లో అవినీతి దోపిడీకి పాల్పడుతున్నారు...అమలాపురం రూరల్ మండలం బండారులంక క్లస్టర్‌లో ఇటీవల జరిగిన అవినీతి భాగోతం మరువకుండానే పేరూరు క్లస్టర్‌లో మరో అవినీతి బట్టబయలైంది. పూర్తి వివరాల్లోకి వెళితే... పేరూరు క్లస్టర్ వివోఏగా పనిచేస్తున్న కనకదుర్గ పరిధిలో 38 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వాటిలో 21 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా సుమారు మూడు సంవత్సరాల క్రితం రూ 27లక్షల పైబడి రుణాలు ఇచ్చారు. సభ్యులు తీసుకున్న రుణాలను 24 వాయిదాల్లో చెల్లించాల్సి ఉంది. రుణాలను వాయిదాల పద్ధతిలో సభ్యులు తిరిగి చెల్లించడం మొదలుపెట్టారు. ఇంతలో కరోనా మహమ్మారి విజృంభించింది. దాంతో వివోఏ కనకదుర్గ తన ఆలోచనలకు పదును పెట్టారు. ఆమె వివోఏతో పాటు ఎస్‌బిఐ బీసీ పాయింట్ (ఎస్బిఐ కస్టమర్ పాయింట్) నిర్వహిస్తున్నారు. ఇదే అదునిగా భావించి కొందరి చేత బీసీ పాయింట్‌లోను, మరికొందరి దగ్గర నేరుగాను డబ్బులు తీసుకుని కాగితం మీద డబ్బులు కట్టించుకున్నట్లు రసీదులు ఇచ్చారు. వాస్తవానికి స్త్రీ నిధి రుణాల వాయిదా సొమ్మును డ్వాక్రా సంఘాల బ్యాంక్ ఖాతా నుండి నేరుగా స్త్రీ నిధి బ్యాంక్ అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ఈ పరిస్థితులు ఏమి అక్కడ కనిపించలేదు. తీసుకున్న రుణాలకు వాయిదాలు కట్టేసామన్న నమ్మకంతో ఉన్న సభ్యులకు బ్యాంక్ అధికారుల నుండి ఫోన్ కాల్స్ వచ్చాయి. మీరు ఇంకా వాయిదాలు బకాయి ఉన్నారంటూ చెప్పడంతో వారు ఒక్కసారిగా కంగుతిన్నారు. లబోదిబోమంటూ వివోఏ వద్దకు వెళ్లి నిలదీశారు. దాంతో అసలు భాగోతం బయటికి వచ్చింది.



డిఆర్డీఏ ఉన్నతాధికారులు రంగంలో దిగి విచారణ మొదలు పెట్టారు. స్త్రీనిధి రుణాల్లో రూ16,49,500 లక్షలు మింగేసినట్లు గుర్తించారు. అందులో రూ 9 లక్షల వాయిదాల సొమ్ము తీరిపోయింది. అయితే ఆ సొమ్మును వివోఏ మింగేయడంతో వాయిదాలు ఇంకా బకాయి ఉన్నట్లు కనిపిస్తున్నాయి. అలాగే బ్యాంక్ ద్వారా నేరుగా డ్వాక్రా (మిగతా 6వ పేజీలో)

# కేసుల ఎత్తివేతకు దయ కలిగేది ఎప్పుడు ?

## కేసుల బాధితుల వసూలు సొమ్ము ఏమైంది? : బీజేపీ నాయకుల సూటి ప్రశ్నలు



**అమలాపురం టౌన్, జూన్ 24, (ప్రభాతవార్త):** అమలాపురం అల్లర్ల కేసుల విషయంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కల్ల బొల్లి కబుర్లతో కాలం నెట్టుకొస్తున్నారని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు విమర్శించారు. వైసీపీ ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్ మిథున్ రెడ్డి, మంత్రి విశ్వరూప్‌తోపాటు ఎమ్మెల్సీలు అమలాపురం అల్లర్ల కేసుల వ్యవహారంలో అమాయకులు బలయ్యారని, కేసులు ఎత్తివేస్తామని మీడియా ముఖంగా ప్రకటించి కేసుల ఎత్తివేతకు సంబందించి జీవో వెలువరించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఎప్పటికీ దయ కలుగుతుందని ప్రశ్నించారు. అమలాపురంలో శనివారం పార్టీ నాయకులతో సమావేశం అయిన ఆయన పలు విమర్శలు చేశారు. ఈసందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు ఇటీవల నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కేసుల్లో ఉన్న వారందరి రూ.50 లక్షలు వసూళ్లు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కేసుల్లో ఉన్న బాధితులు మీడియా ముఖంగా రూ.50లక్షలు ఎవ్వరికి ఇచ్చారని నిలదీశారన్నారు. అయితే ఇందులో ఎమ్మెల్సీ చెప్పిన మాట ఎంతవరకు వాస్తవమని, అదే నిజమైతే వసూళ్లు చేసిన రూ.50 లక్షలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు మీడియా ముఖంగా కేసుల ఎత్తివేత వ్యవహారంపై వెల్లడించారని, అయితే నేటికీ దాని ఊసేలేదన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత ఈ అక్రమ కేసుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి కేసుల ఎత్తివేత వ్యవహారాన్ని ఓ కొలిక్కి తీసుకువచ్చి జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోక వెంకట సుబ్బారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బీజేవైఎం రాష్ట్ర నాయకులు కొండేటి ఈశ్వర్ గౌడ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ అమలాపురం టౌన్ ప్రధాన కార్యదర్శి అరిగిల తేజ వెంకటేష్ యువ మోర్చా టౌన్ ప్రధాన కార్యదర్శి యన్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ లైన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం ఆన్లైన్‌లో నమోదు చేసి చెల్లింపులు జరుపుతున్నాం : జేసీ ఎన్.తేజ్ భరత్



**రాజమహేంద్రవరం, జూన్ 24, (ప్రభాతవార్త):** జిల్లాలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఖరీఫ్ సీజన్‌లో ప్రాంతాల వారీగా గత మూడు ఏళ్ల గా రైతులకు సరఫరా చేసిన గన్ని బ్యాగులకి అనుగుణంగా ఆర్బికేల పరిధిలో ధాన్యం సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత తెలిపారు. ఖరీఫ్ సీజన్లో అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన నూరు శాతం గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచి సేకరణ చెయ్యడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంనకు ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ బూరుగుపల్లి సుబ్బారావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ, మాట్లాడుతూ, ఖరీఫ్ సేకరణ కోసం సాగు నుంచి కొనుగోలు చేసే వరకు రైతులు నుంచి వచ్చిన సూచనలనీ పరిగణనలోకి తీసుకోవడం, రైతులకు అవసరమైన ఎరువులు ఆయా అర్బికెల వద్ద సిద్దం చేసేలా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో కూడి కార్యాచరణ అమలు చేస్తామన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, సాగునీటి విడుదల చెయ్యడంతో పాటు, పండించిన ధాన్యం కొనుగోలుకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో భాగంగా సిసిఆర్ (మిగతా 6వ పేజీలో)

# పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలి

## - ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్.వి.వి. సత్యనారాయణ సమీక్ష




**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో, జూన్ 24, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కాకినాడ ఆర్డీవో ఎన్.వి.వి.సత్యనారాయణ రూరల్ మండల పరిషత్ కార్యాలయం నందు బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో రెండు లక్షల 55 వేల 38 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కరప, కాకినాడ రూరల్ మండలాల్లో 264 పోలింగ్ కేంద్రాలు కలవని సదరు పోలింగ్ కేంద్రాలను బూత్ అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రూరల్ తహసీల్దార్ మురార్జీ, కరప తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వారాహి విజయ యాత్ర వాయిదా



**మలికిపురం, జూన్ 13, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా అన్నవరంలో ప్రారంభమైన వారాహి విజయ యాత్ర కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోకి శుక్రవారం ప్రవేశించింది. ఐతే శనివారం మలికిపురంలో జరగవలసిన వారాహి విజయ యాత్ర భహిరంగ సభ వరుణుడు కరుణించకపోవడంతో ఆదివారంకి వాయిదా పడింది. అయితే ఆదివారం కూడా వరుణుడు కరుణిస్తేనే సభ జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. మరి ఆదివారం సభ జరుగుతుందా లేదా అనేది వేచి చేయాలి.

# ఆకట్టుకున్న మినీ వారాహి



**మలికిపురం, జూన్ 24, (ప్రభాతవార్త):** మలికిపురం గ్రామానికి చెందిన జనసేన ఎంపీటీసీ జక్కంపూడి శ్రీదేవి శ్రీనివాస్ కుమారుడు జైవీర్ తయారు చేసిన మినీ వారాహి అందరినీ ఆకట్టుకుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతున్న పవన్ వారాహి యాత్ర చూసిన ఎనిమిదవ తరగతి చదువుతున్న జైవీర్ అదే తరహాలో మినీ వారాహీని తయారు చేశాడు. ఈ మినీ వరాహిని తయారు చేయడానికి సుమారుగా పది రోజులు సమయం పట్టిందని పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో ఆయనకు బహుమతిగా ఇవ్వటం కోసం తయారు చేశానని జైవీర్ తెలిపాడు.

## ప్లాంటేషన్‌కు భూములు తనిఖీ చేసిన డిఎఫ్‌ఓ



**రౌతులపూడి, జూన్ 24, (ప్రభాతవార్త):** మండలంలోని ఉప్పం పాలెం పంచాయతీ శివారు అనంతారంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు పెంపకానికి అనువుగా ఉండే భూములను శనివారం జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.వి.ప్రసాదరావు పరిశీలించారు. భూమి వివరాలను ఎఫ్ ఎస్ ఓ. నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎఫ్ ఆర్ ఓ. దుర్గారా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు



**పెదపూడి, జూన్ 24, (ప్రభాతవార్త):** లయన్స్ క్లబ్ శ్రీ సూర్య ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల్లో భాగంగా గత ఐదు నెలల నుండి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి ఆదేశాల మేరకు లయన్ మండ రాజారెడ్డి నేతృత్వంలో వైద్యులు గాయత్రిచే మధుమేహ వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని హరిజన పేట బసివి రెడ్డి పేటలో ప్రారంభించారు.సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో 40 శాతం మంది ప్రజలు మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ పర్సంటేజ్ పెరుగుతూ వస్తుందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ప్రజల అవలంబిస్తున్న జీవన విధానం, అదుపు తప్పిన ఆహార అలవాట్లు అని వైద్యురాలు గాయత్రి తెలిపారు. ప్రజలు మేల్కొని ఆహారం నియమాలు పాటిస్తూ ఒత్తిడిని తగ్గించుకొని మానసిక ప్రశాంతతతో జీవించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు నని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య సభ్యులు లయన్ ఆర్ ఏ ఆర్ కే చౌదరి, మోహన్ రెడ్డి, పప్పు రామకృష్ణారెడ్డి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ ఫార్మసీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**కోరుకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):** కోరుకొండ మండలం మధురపూడి విమానాశ్రయం ఎదురుగా ఉన్న వికాస్ ఫార్మసీకళాశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని చైర్మన్ తన్నీరు చిన్న సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జక్కంపూడి రాజశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వికాస్ ఫార్మసీ కళాశాల ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ విద్యార్థి విభాగం, జక్కంపూడి రామమోహన్ రావు ఫౌండేషన్, అలాగే రాజమండ్రి ప్రభుత్వ వైద్యశాల, సంయుక్తంగా నిర్వహించారు. వికాస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, గైట్ ఫార్మసీ కళాశాల, వీజె ఎస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, సుమారు 100 మంది రక్తదానం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుమలత, డా.డి.శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్, శ్రీ నీలి ఆనంద్, వైఎస్సార్సీపి రీజనల్ కోఆర్డినేటర్, విద్యార్థి విభాగం, కుమారి ఆర్.విష్ణు ప్రియ, జి.శశికర్, టి.ఠాగోర్, శేషు, సంతోష్ స్టూడెంట్ కోఆర్డినేటర్స్, ప్రభుత్వ ఆసుపత్రి పేషెంట్స్ ప్రతినిధి బలరామ నాయుడు, శిబిరం సమన్వయకర్త అసిస్టెంట్ ప్రొఫెసర్ అనుపమ పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులే ఉపాధ్యాయులు

**కోరుకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):** నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడానికి, పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసేదే ఉపాధ్యాయులని, వైఎస్ఆర్సిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోకోరుకొండ మండల పిఆర్ టియు శాఖఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని, పదోన్నతులు, బదిలీలపై వెళుతున్న ఉపాధ్యాయులకు వైఎస్ఆర్సిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి చేతుల మీదుగా 25 మంది ఉపాధ్యాయులకు పూలదండలు వేసి, సాల్వాలు కప్పి, మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథి జక్కంపూడి రాజశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల విద్యాశాఖాధికారి టి.కుశలవ దొర వ్యవహరించారు. జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బొరుసుబద్రి, తాటి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పళ్ళ రాజారావు, మండల శాఖ అధ్యక్షులు మింగి శ్రీనివాసు, కార్యదర్శి సాదే రాజు, సింగర్ వెంకటేశ్వరరావు, సాంబశివరావు,రహిమా, ఉపాధ్యాయులు వైఎస్ఆర్సిపి నాయకులు నేతలు చిన్ని, అయిల రామకృష్ణ, పసుపులేటి బుల్లియ్య నాయుడు, కోడూరు సత్తిరెడ్డి, గొల్లపల్లి ప్రవీణ్, రెడ్నం రాంబాబు, బొండాడ చందు, కాలచర్ల నాగు, పలువురు కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిఆర్డిఏలో అవినీతి తిమింగలాలు...రూ.16.49 లక్షల స్త్రీ నిధి రుణాలు పక్కదారి...బ్యాంక్ రుణాల్లో రూ 50 లక్షలు గోల్‌మాల్

(5వ పేజీ తరువాయి)

సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల్లో సైతం వివోఏ చేతివాటాన్ని ప్రదర్శించింది. 38 సం ఘాలకు 1.52 కోట్లు పైబడి రుణాలను బ్యాంక్ ఇస్తే అందులో 52 లక్షల పైబడి సొమ్మును వివోఏ బొక్కేసి వేసినట్లు తెలుస్తోంది. తీగ లాగితే డొంక కదిలిందన్న చందాన స్త్రీనిధి రుణాల సొమ్ము గురించి ఆరా తీస్తే బ్యాంక్ రుణాల భాగోతం కూడా వెలుగు చూసింది.

గత మూడు రోజుల నుండి బాధిత డ్వాక్రా సంఘాల సభ్యులు గగ్గోలు పెట్టడంతో డిఆర్డిఏ అధికారులు, స్త్రీనిధి ఏజీఎం ప్రసన్నలక్ష్మిలు శనివారం పేరూరు పంచాయతీలో సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసరి అరుణాదేవిడ్, స్థానిక పెద్దల సమక్షంలో రుణాల సొమ్ము మింగేసిన వివోఏ కనకదుర్గను నిలదీశారు. ఇందులో తన ఒక్కరి పాత్రే లేదని, సీసీ లక్ష్మి కూడా రూ 2లక్షలు తీసుకున్నారని ఆరోపించింది. తన ఇద్దరి కూతుర్ల, కోడలి అకౌంట్ నుండి డ్రా చేసి సీసీకి ఇవ్వడం జరిగిందన్నారు. దాంతో అవినీతి భాగోతం మరింత రాద్ధాంతం చోటుచేసుకుంది. మింగేసిన సొమ్మును ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలం టూ వివోఏ కనకదుర్గను ఏజీఎం ఘాటుగా ప్రశ్నించారు. ముందు రూ 9 లక్షలు చెల్లించాల్సిందేనంటూ పట్టుబట్టారు. దానికి వివోఏ నుండి సరైన సమాధానం రాకపోవడంతో కొంత గందరగోళం చోటు చేసుకుంది. కొద్దిసేపటికి ఆ సొమ్మును తిరిగి చెల్లిస్తానని వ్రాతపూర్వకంగా వివోఏ సమాధానం ఇవ్వడంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది. ఏదేమైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న లక్షలాది రూపాయల భారీ కుంభకోణాల్లో డిఆర్డిఏ అధికారుల పాత్ర కూడా ఉండే ఉంటుందన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి.

# ఆఫ్ లైన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం ఆన్లైన్‌లో నమోదు చేసి చెల్లింపులు జరుపుతున్నాం : జేసీ ఎన్.తేజ్ భరత్

(5వ పేజీ తరువాయి)

సి కార్డులను జగనన్న సురక్ష కింద ఇంటింటి సర్వే సమయంలో నమోదు చేసి, గ్రామ సభలో అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 66 వేల సిసిఆర్ సి కార్డులు లక్ష్యంకాగా ఇప్పటి వరకు 40 శాతం పూర్తి చేశారని, మిగిలిన వాటిని రెవెన్యూ, వ్యవసాయ శాఖ లతో సమన్వయం చేస్తూ, జగనన్న సురక్ష కార్యక్రమంలో పూర్తి చేస్తామన్నారు. రైతులు సహకరించాలని కోరారు. డ్రోన్ సాంకేతిక వినియోగాన్ని అభివృద్ధి పరచే దిశలో రైతులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తేజ్ భరత్ తెలిపారు. సుమారు రూ.40 వేలకు పైగా ఖర్చు అయ్యే శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని, ఐదుగురు సభ్యులు కలిసి ముందుకు రావాలని, వారిలో ఒకరు కనీసం ఇంటర్ విద్యా అర్హత కలిగి ఉండాలన్నారు. రైతులు ముం దస్తుగా పంటలు వేసేలా, డ్రోన్‌పై శిక్షణ కోసం రైతు గ్రూపులను గుర్తించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సీజన్‌లో జిల్లాలో యూరియా, డి ఎ పి, తదితర ఎరువులు 58536 మెట్రిక్ టన్నుల అవసరం, 19424 మెట్రిక్ టన్నుల సిద్ధం చేసి, 8478 ఏం టి లు అమ్మకాలు చేసినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని, రైతు భరోసా నుంచి ఇన్పుట్ సబ్సిడీ వరకు ఎన్నో పథకాలు అమలు చేయడం జరుగుతోందని అన్నారు. కౌలు రైతులకు సహకార బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ బూరు గుపల్లి సుబ్బారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుహా పనిచేస్తోందని, డ్రోన్ పై పరిజ్ఞానం ఉచితంగా అందిస్తున్న దృష్ట్యా మండల, అర్బికే పరిధిలో గ్రూప్ లను గుర్తించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి మండల సమావేశంలో ఆమేరకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన ధాన్యం బస్తాలు, ఎరువులు ముందస్తుగా అర్బికెలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు.

తొలుత సమావేశంలో భాగంగా ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సాగు, నీటి సరఫరా, విత్తనాలు, ఎరువుల అందు బాటు, ఈ కేవైసి, పశు సంవర్ధక, ఉద్యానవన ఫామాయిల్, కోకో పంటలు సాగు విస్తీర్ణం పెంచే దిశలో చేపడుతున్న పథకాలు పై, జలవనరుల శాఖ, మైక్రో ఇరిగేషన్ తదితర అనుబంధ శాఖల అధికారులతో రైతులు పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే తేజా, జి.జనా ర్ధనరావు, ఆదర్శ రైతులు ఎం.నరసింహారావు, డి. రామకృష్ణ, పి.శ్రీనివాసరావు, సత్యనారాయణ, వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎమ్. నంద కిషోర్, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు హార్టికల్చర్ అధికారి వి.రాధాకృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (మైక్రో ఇరిగేషన్) కే.స్వాతి, జెడి (మత్స్య) కృష్ణారావు, డి వి హెచ్ వి ఎస్టీజి సత్య గోవింద్, ఇతర అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

### - రూ. 13,95,754 ఆదాయం - వెల్లడించిన ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు





**ఆత్రేయపురం, జూన్ 24, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శనివారం ఒక్కరోజే స్వామివారికి 13 లక్షల 95 వేల 754 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకున్నారు. గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, తదితర సిబ్బంది నారాయణ, రామానుజన్ ఆలయ కమిటీ సభ్యులు పేర్కర్ల సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రెడ్డి చంటి రవి దేవి, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, తదితరులు ప్రత్యేక ఏర్పాట్లు సహాయ సహకారాలు అందించారు. భక్తులకు తాగునీరు సరఫరా, తీర్థ ప్రసాదాల పంపిణీ, ఉచిత అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు.

ట్రాఫిక్ ను నియంత్రించి తగు చర్యలు తీసుకున్నారు. స్వామి తొలి హారతి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేత మేడపాటి శ్రీనివాస్ రెడ్డి (ఎమ్మెస్సార్) కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కొత్తపేట, జూన్ 24, (ప్రభాతవార్త):** కొత్తపేట మండలం గంటి పెదపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం దాతలు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి అందజేసారు. గంటి గ్రామానికి చెందిన చీకరమిల్లి లవరాజు ఆధ్వర్యంలో 26 మంది విద్యార్థులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు చేతుల మీదుగా పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి అందజేసారు. ఈ కార్యక్రమంలో పోతుల అర్జున్, బొజ్జా సుధారాణి, చెల్లే రాజశేఖర్, గనిశెట్టి వీరేష్, ముదునూరి కనకరాజు, ముదునూరి లింగరాజు, చీకరమిల్లి జాన్, బొలిశెట్టి వీర్రాజు, బద్దె పుష్పారావు, కొండేపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యానాం మద్యం స్వాధీనం..ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**కరప, జూన్ 24, (ప్రభాతవార్త):** పోలీసుల కళ్ళుగప్పి యానం నుంచి నక్కపల్లికి అక్రమంగా నాన్ డ్యూటీల లిక్కర్ తీసుకెళుతున్న ఇద్దరు వ్యక్తులను కరప పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి భారీ ఎత్తున అక్రమ మద్యంతోపాటు ఓ వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నౌడు రామకృష్ణ కథనం ప్రకారం కరప పోలీసులు శనివారం రాత్రి కరప మండలం ఉప్పలంక వై జంక్షన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వస్తు అనుమానాస్పదంగా కనబడ్డారు. వెంటనే ఎస్ఐ రామకృష్ణ వారిని వెంబడించారు. పట్టుకున్నారు. వారి వద్ద బీరు సీసాలు, ఇతర మద్యం సీసాలు దొరికాయి. వారిని నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఈ సమాచార. అన్ని పోలీసు ఉన్నతాధికారులకు అందజేశారు.అక్రమంగా మద్యం తరలించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా సహించేది లేదని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న ఈ బాటిళ్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ సూరిబాబు, పోలీస్ బృందం పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు మేలు



**శంఖవరం, జూన్ 24, (ప్రభాతవార్త):** ప్రస్తుత పరిస్థితుల్లో పంటల సాగులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులే మేలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ రాజ్ కుమార్ రైతులకు సూచించారు.శంఖవరం రైతు భరోసా కేంద్రంలో ఎం.పి.పి రాజబాబు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగు వల్ల పంట నాణ్యతతో పాటు మార్కెట్ ధర ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతుల్లో సాగు చేసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎం పి పి రాజబాబు సిబ్బందికి సూచించారు.అనంతరం రైతులకు వరి,కంది,రాగి,నవధాన్యాలు విత్తనాలు అందజేశారు. ఈ విధానంలో కౌలు చేసే రైతులకు కూడా కౌలు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి.శ్రీమతి సునీత రైతులకు సూచించారు. తొలకరి ముందు పొడి దుక్కిలో నవధాన్యాలు సాగును రైతులు, వ్యవసాయ అధికారి పి గాంధీతో పరిశీలించి సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియజర్, కోఆర్డినేటర్ గణేష్, ఉప సర్పంచ్ కుమార్, ఎం.పి.టీ సీ, సిబ్బంది విలియం, వికాస్, బిందు, వరలక్ష్మి, సోమరాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## వలవల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం పండూరు గ్రామ సర్పంచ్ వలవల అమ్మాజీ భర్త వలవల గంగరాజు (పెద్ద కాపు) ఇటీవల స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలవల వెంకటేశ్వరరావు, ఇమ్మానియేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ వలవల పెద్దకాపు సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి వెంట ఎంపీటీసీ నందిపాటి వెంకట శ్రీనివాస్, నేమాం సర్పంచ్ చిన్న, నందూరి రాంబాబు, నందిపాటి ఆదినారాయణ, సత్తి బాబు, ధర్మరాజు, తోటకూర శ్రీనివాస్, గరగ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటికి అంతరాయం

**యానం, జూన్ 24, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం సోమవారం మంచినీటికి అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. యానాం టౌన్ వాటర్ వర్కుసందు నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా సోమవారం సాయంత్రం పూట మెట్ల కూరు, గోపాలనగర్, అంబేద్కర్ నగర్, కురసాంపేట ఏరియాలకు మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ ఏరియాలలోని వినియోగదారులు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని సూచించారు. ఇళ్ళు నిర్మించుటకు, కార్లు, రోడ్లు, పశువులు కడుగుటకు మంచినీటిని వాడరాదన్నారు.

# వివి ప్యాడ్ల గోడౌన్ పరిశీలించిన కలెక్టర్



**ముమ్మిడివరం, జూన్ 24, (ప్రభాతవార్త):** ఈవీఎం, వివి ప్యాడ్లు, బ్యాలెట్ యూనిట్స్ భద్రపరిచేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలు, వి వి ప్యాడ్లు, బ్యాలెట్ యూనిట్ల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డి ఆర్ ఓ సి హెచ్ సత్తిబాబులు శనివారం పరిశీలించారు. జూలై మొదటి వారంలో బెంగళూరు భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ బెల్ నుండి ఐదువేల వివి ప్యాడ్లు రానున్నాయన్నారు. వీటిని భద్రపరిచేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆ తరువాత బ్యాలెట్ యూనిట్లు ఈవీఎంలు వస్తాయని వీటిని భద్రపరిచే విధంగా ఎయిమ్స్ కళాశాలలో ప్రత్యేక గోడౌన్ సిద్ధం చేశామన్నారు. ఈ కేంద్రాలను వీక్షించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట ఏపీ ఈ డబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఇంజనీర్ సుబ్బరాజు సిబ్బంది ఉన్నారు.

# వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**అంబాజీపేట, జూన్ 24, (ప్రభాతవార్త):** కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత అదృశ్యం కావడంతో ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.పెదపూడికి చెందిన ఓ వివాహిత ఈ నెల 21న భార్యాభర్తల మధ్య ఏర్పడ్డ చిన్నపాటి గొడవ వల్ల ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. దాంతో ఆమె భర్త యడ్ల వెంకటేశ్వరరావు అతని భార్య కోసం గాలించినప్పటికి ఫలితం లేకపోయింది. దీంతో తన భార్య కనిపించడం లేదంటూ వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్సీ జి.వి.వరప్రసాద్ తెలిపారు.

# వైయస్సార్ పశు బీమా పథకంతో పాడి రైతులకు మేలు



**అంబాజీపేట, జూన్ 13, (ప్రభాతవార్త):** పశు పోషణపై ఆధారపడ్డ పాడి రైతులకు వైఎస్సార్ పశు బీమా పథకం ఎంతో మేలు చేస్తుందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం పశు వైద్య సహాయ సంచాలకులు ఎల్.విజయరెడ్డి అన్నారు. చిరతపూడిలో వైఎస్సార్ పశు బీమా, జగనన్న పాల వెల్లువలపై పుల్లేటికుర్రు పశువైద్యాధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన పాడి రైతులతో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు ప్రమాదం జరిగిన సమయంలో పశుబీమా పథకం ద్వారా రైతులకు లబ్ది పొందవచ్చన్నారు. రైతులు తమ పశువులకు సంబంధించి ఏడాదికి రూ.384 లు బీమా ప్రీమియంను చెల్లిస్తే మూడేళ్లపాటు అమలులో ఉంటుందన్నారు. గొర్రెలు మేకలు పందులకు ఏడాదికి రూ.34 లు చెల్లించాలన్నారు. పాడి రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న పాలవెల్లువ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సబ్సిడీ ద్వారా మేలు జాతి గేదెను కొనుగోలు చేసుకునేందుకు సహకార సొసైటీ బ్యాంకు రుణాలు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కోట బేబీరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సచివాలయ వెటర్నీ అసిస్టెంట్ బొంతు ఆనంద్, వలంటీర్ బీర పుణ్యవతి, బొంతు భవానీ, పాడి రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం వేలం

**అంబాజీపేట, జూన్ 24, (ప్రభాతవార్త):** అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యంను ఈ నెల 30న వేలం నిర్వహించనున్నట్లు ఎమ్ఎస్వో ఎం.రమాదేవి తెలిపారు. ఈ మేరకు పౌరసరఫరాల అధికారి కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చాయన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట, పి.గన్నవరం మండలాల్లోని స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ చేసిన 103.367 మెట్రిక్ టన్నుల అక్రమంగా రవాణా చేసిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 30వ తేదీన 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తారన్నారు. ఇందుకు సంబంధించి అంబాజీపేట, పి.గన్నవరం తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలకు, స్టాక్ పాయింట్లకు, కొత్తపేట ఆర్డీవోలకు ఉత్తర్వులు అందజేస్తామన్నారు.

# విద్యార్థి ఇష్టమైన సబ్జెక్ట్ చదువుకోవచ్చు!

## కొత్త కరికులంలోని అంశాలను వెల్లడించిన యూనివర్సిటీ డీన్ సురేష్ వర్మ



**కోనసీమ బ్యూరో, జూన్ 13, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని యూనివర్సిటీలతో పాటుగా రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో 'సింగిల్ సబ్జెక్టు' మేజర్‌గా కొత్త కరిక్యులమ్‌ను అమలు చేయనున్నారు. ఇప్పటివరకు డిగ్రీలో మూడు సబ్జెక్టులు ప్రధాన కాంబినేషన్‌తో విద్యాబోధన సాగుతుండగా ఇకపై ఒక మేజర్ సబ్జెక్టు ప్రధానంగా డిగ్రీ విద్య కొనసాగనుంది. వచ్చే నెల నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా ఇప్పటికే విడుదలైంది. ఈ మేరకు కరిక్యులమ్‌లో మార్పులు చేసి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి యూనివర్సిటీకి ఉత్తర్వులు ఇచ్చింది. అమలాపురంలోని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ కేంద్రం ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ సురేష్ వర్మ వివరాలను వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధన సిబ్బందితో శనివారం సమావేశమై కొత్త విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.బి.ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్ శాస్త్రి, కళాశాల కరెస్పాండంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.రాధాకృష్ణ పాల్గొన్నారు. మిగిలిన అంశాలను ఆదికవి యూనివర్సిటీ డీన్ సురేష్ వర్మ ఇలా వెల్లడించారు.

**నచ్చింది చదువుకోవచ్చు!**

డిగ్రీలో బీఎస్సీ-ఎంపీసీ (మూడు సబ్జెక్టుల కాంబినేషన్) ఉండగా.. కొత్త విధానంలో ప్రకారం ఆ స్థానంలో బీఎస్సీ మ్యాథ్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీలతో పాటుగా కంప్యూటర్స్ సైన్స్ లో ఒక సబ్జెక్టును మేజర్‌గా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. రెండో సెమిస్టర్ నుంచి దాదాపు 100 కోర్సుల నుంచి విద్యార్థులు తమకు నచ్చిన విభాగంలో మైనర్ సబ్జెకున్టు ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పించారు. తద్వారా మేజర్, మైనర్ సబ్జెక్టుల్లో ఏదో ఒకదానితో పీజీ విద్యను అభ్యసించేలా మార్పులు చేసినట్లు చెప్పారు.హొడిగ్రీలో మేజర్ సబ్జెక్టుతో పాటు కచ్చితంగా ఒక మైనర్ సబ్జెక్టు చదవాలి. ఉదాహరణకు ఒక సైన్స్ విద్యార్థి మైనర్ సబ్జెక్టుగా ఎకనామిక్స్, హిస్టరీ, మ్యూజిక్, యోగా, డేటాసైన్స్, మార్కెటింగ్.. ఇలా ఇతర సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చు. ఆర్ట్స్ విద్యార్థులు హొమైనర్‌లో (ఇంటర్మీడియట్ కోర్సుల ఆధారంగా) నచ్చిన సబ్జెక్టు తీసుకోవచ్చు. కొత్త విధానాన్ని బీఎస్సీతో పాటు బీఏ, బీకామ్ డిగ్రీలో అమలు చేయనున్నారు. డిగ్రీ విద్యలో ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంతో పాటు ఇంజినీరింగ్‌తో సమానంగా తీర్చిదిద్దేందుకు ఈ విద్యా సంస్కరణలు దోహదం చేయనున్నాయి. ఈ కొత్త కరిక్యులమ్ ప్రకారం ప్రవేశాలు చేసుకుని దీనిపై డిగ్రీలో చేరే విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు.

**నాలుగో ఏడాది డిగ్రీకి అనుమతి**

జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం దేశంలో తొలిసారి విద్యా సంస్కరణలను ఏపీలో ప్రవేశపెట్టారు. ఇప్పటికే నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మూడో ఏడాది డిగ్రీ విద్య పూర్తయింది. యూజీసీ ఫ్రేమ్ వర్క్ ప్రకారం ఆనర్స్ డిగ్రీని రెండు రకాలుగా విభజించారు. మూడేళ్ల డిగ్రీలో 75 శాతం మార్కులు సాధించినవారు రిసెర్చ్ ఆనర్స్ డిగ్రీ కోర్సులో చేరవచ్చు. ఇది పూర్తి చేసినవారు పీజీ లేకుండానే పీహెచ్‌డీ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. మూడేళ్ల కోర్సులో ఉత్తీర్ణులైతే జనరల్ ఆనర్స్ కోర్సును అభ్యసించవచ్చు. ఇది పూర్తిచేసిన వారు పోస్టు గ్రాడ్యుయేషన్ రెండో ఏడాదిలో చేరవచ్చు. అలాగే మూడో ఏడాది తరువాత ఆగిపోవాలనుకున్న ఆగిపోయే వీలు ఉంటుందన్నారు. ఆనర్స్ కోర్సులను అందించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో గత మూడేళ్లలో వరుసగా 30 శాతం అడ్మిషన్లతో పాటు సంబంధిత కోర్సుల్లో ఇద్దరు డాక్టరేట్ కలిగిన ప్రొఫెసర్లు ఉంటేనే అనుమతులు మంజూరు చేయనున్నట్లు యూనివర్సల్ డీన్ సురేష్ వర్మ తెలిపారు.

**డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి..**

నూతన విద్యావిధానంలో భాగంగా డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇంజనీరింగ్ తదితర ప్రొఫెషనల్ కోర్సులకు ఇంటర్న్‌షిప్ ఉన్నట్టుగానే నాన్ ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సుల విద్యార్థులకు కూడా 10 నెలల ఇంటర్న్‌షిప్ ప్రవేశపెట్టారు. మైక్రోసాఫ్ట్ ద్వారా ఏడాదిలో 1.20 లక్షల సర్టిఫికేషన్ కోర్సులను అందిస్తుండటం దేశంలోనే తొలిసారి కావడం విశేషమని ఆయన వివరించారు.

**ఏడాది కలిసొస్తుందోచ్..**

ప్రస్తుతం పీహెచ్‌డీ ప్రవేశం పొందాలంటే డిగ్రీ తర్వాత రెండేళ్ళ పీజీ పూర్తి చేయాల్సి ఉంది. నాలుగేళ్ల ఆనర్స్ తర్వాత పీహెచ్‌డీ ప్రవేశం పొందితే ఏడాది కలిసొస్తుంది. ప్రైవేటు కాలేజీలలో నాలుగేళ్ల డిగ్రీని నిర్వహించాలంటే మూడేళ్లల్లో 30 శాతం సీట్లు భర్తీ అయి ఉండాలని నిబంధన విధించారు. ఆనర్స్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలంటే ఆయా సబ్జెక్టుల్లో కనీసం ఇద్దరు పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు ఉండాలని పేర్కొన్నారు. ఈ నిబంధనల మేరకు సిబ్బందిని భర్తీ చేయకపోతే ప్రైవేటులో మూడేళ్ల డిగ్రీనే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**డిగ్రీ ఆనర్స్ ఇలా**

ఆనర్స్ కోర్సుల్లో విద్యార్థికి మొదటి, రెండో సెమిస్టర్‌లో రెండు మేజర్ సబ్జెక్టులు ఉంటాయి. వీటితోపాటు రెండు లాంగ్వేజ్ సబ్జెక్టులు, నైపుణ్యాభివృద్ధి, బహుళ కోర్సులు ఉంటాయి. వేసవి సెలవుల్లో రెండు నెలలు ప్రాజెక్టు వర్క్ చేయాలి. మూడో సెమిస్టర్‌లో నాలుగు మేజర్, విద్యార్థి ఎంపిక చేసుకున్న మైనర్ సబ్జెక్టు ఉంటాయి. నాలుగో సెమిస్టర్‌కు వచ్చేసరికి రెండు మైనర్, మూడు మేజర్ సబ్జెక్టులు చదవాల్సి ఉంటుంది. రెండు నెలలు ఇంటర్న్‌షిప్ చేయాలి. ఐదో సెమిస్టర్‌లో రెండు మైనర్, నాలుగు మేజర్ సబ్జెక్టులు, ఆరో సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఒకవేళ ఐదో సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తే ఆ సబ్జెక్టులను ఆరో సెమిస్టర్‌లో ఉంటాయి. ఏడు, ఎనిమిదిలో మైనర్ సబ్జెక్టులు ఉండవు. అయిదేసి మేజర్ సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. ఇంటర్న్‌షిప్ 10 నెలలకు మొత్తం 20 క్రెడిట్లు ఇస్తారు. మేజర్ సబ్జెక్టులకు 60 క్రెడిట్లు, మైనర్‌కు 24 క్రెడిట్లు ఉంటాయని వివరించారు.

# టిడ్కో గృహాలు అర్హులకు ఇవ్వాలి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ డిమాండ్



**పిఠాపురం, జూన్ 13, (ప్రభాతవార్త):** టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో(ఎన్టీఆర్ గృహాలు) లబ్ధిదారులకు తక్షణమే అప్పచెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ డిమాండ్ చేశారు. పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ వారం రోజులు పాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 3 వ రోజు కొనసాగాయి. దీక్ష శిబిరంలో ఉన్న నాయకులకు మాజీ ఎమ్మెల్యే వర్మతో పాటు నాయకులు రెడ్డం భాస్కరరావు, పిల్లి చిన్న, సోము సత్యనారాయణ, బర్ల అప్పారావు, కోరుప్రోలు శ్రీను, కోళ్ళ బంగారు బాబు, అలపు సూరిబాబు, ఇమ్మిడిశెట్టి సోనబాబు, చెల్లురి అశోక్, సంఘీభావం తెలుపారు. అనంతరం మున్సిపాల్ ఆఫీస్ ఎదురుగా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చేపట్టిన భూసేకరణలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. తెలుగుదేశం హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం నిరుపేదల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఖచ్చితంగా రావాలని అన్నారు. 3వ రోజు దీక్షలో పెదిరెడ్ల నంది, నల్లా గోవిందు, మోర్త చిన్న పండు, యాళ గణేష్, కాకి అబ్బులు, బొబ్బిలి సుబ్రహమణ్యం, మురాలశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ డే సందర్భంగా ఇంటి నిర్మాణం పనులు పరిశీలన



**ఆలమూరు, జూన్ 24, (ప్రభాతవార్త):** జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతి మౌలిక సదుపాయాల్లో భాగంగా శనివారం హౌసింగ్ డే సందర్భంగా సంబంధిత అధికారులు మండల కేంద్రమైన ఆలమూరు ఎర్ర కాలనీలో గల జగనన్న ఇంటి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్తు, మంచినీటి సరఫరా వంటి సదుపాయాలను కల్పించామని, త్వరలోనే రోడ్లు సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. బేస్మెంట్ స్థాయిలో మిగిలిపోయినటువంటి ఇంటి నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణాలపై సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జివిఎస్.ప్రసాద్,ఎంపీడీవో కే.జాన్ లింకన్, హౌసింగ్ ఏఈ డి.శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం : పవన్ కళ్యాణ్




**మలికిపురం, జూన్ 13, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో మల్కిపురం మండలంలోని దిండి రిసార్ట్స్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పి గన్నవరం నియోజకవర్గంలోని జనసేన పార్టీ నేతలు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. వర్గాల పోరులో పడి జనసేన పార్టీని కిందకు లాగవద్దని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. జనసేన పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడిని తాను గుర్తిస్తానని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీకి కట్టుబడి ఉండి చిత్తశుద్ధిగా పనిచేసే ప్రతీ నాయకులకు తనను సైతం విమర్శించే హక్కు ఉందన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో తన వ్యక్తిగత పర్యవేక్షణలో ఉంటుందని పవన్ కళ్యాణ్ నాయకులకు హామీ ఇచ్చారు. పి గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ 2024 అసెంబ్లీ ఎన్నికలలో జెండా ఎగరవేస్తుందని పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నాయకుల ఎదుట ధీమా వ్యక్తం చేశారు.

# అమ్మ ఆశీస్సులు అందరిపైనా ఉండాలి : ఎమ్మెల్యే జక్కంపూడి



**సీతానగరం, జూన్ 13, (ప్రభాతవార్త):** మండలంలో శ్రీశ్రీశ్రీ కూనలమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కూనవరం గ్రామ దేవత కూనలమ్మ అమ్మవారికి జరుగుతూన్న జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ఆడపడుచులు చేరుకుని పూజలు నిర్వహించడం జరిగిందని, గ్రామంలో పండుగ శోభ సంతరించుకోవడం, మహిమాన్వితమైన అమ్మవారిగా కీర్తించబడడం కూనలమ్మ అమ్మవారి గొప్పతనమని అన్నారు. ఐదు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమంలో ప్రశాంతంగా జాతర జరిగేలా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. అమ్మవారి జాతరలో పాల్గొని నియోజకవర్గంలో ప్రతీ వ్యక్తీ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే రాజా తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగం కోర్డినేటర్ జక్కంపూడి గణేష్ కూనలమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోస్న, నల్లమేలు భాస్కరరావు, సుంకర నరసింహారావు, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలను మోసం చేస్తే సహించేది లేదు : పి.డి రాంగోపాల్



**కోరుకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):** గ్రామాలలో పనిచేసే ఉపాధి కూలీలను మోసంచేస్తేసహించేదిలేదని, వారిపైక్రమశిక్షణా చర్యలు తీసుకోక తప్పదని డ్వామా పిడి రామ్ గోపాల్ తెలిపారు. శనివారం కోరుకొండ మండల ప్రధాన కేంద్రం మండల ప్రజా పరిషత్ ఆవరణలో 15 విడత సోషల్ ఆడిట్లో భాగంగా ఏపీవో భ్రమరాంబ ఆధ్వర్యంలో ప్రజా వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి రాంగోపాల్, ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్‌లు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ, మండలంలో 10 కోట్ల 32 లక్షల 39 వేల 471 పనులు జరిగాయని, దీనిలో తొమ్మిది కోట్ల వరకు వేతనం చెల్లింపులు ద్వారా కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. 29 లక్షల పని దినాలు టార్గెట్‌కు మించి చేశామన్నారు. అలాగే మస్తరు వెరిఫికేషన్ అమ్ములు చేస్తున్నామని ఇప్పటికి 70 శాతం వరకు పెంచామన్నారు.

## బిసి నేత గింజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ




**ప్రత్తిపాడు, జూన్ 24, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన 200 మంది మహిళలకు బీసీ నేత గింజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక దళితవాడలో గల అంబేద్కర్ కమ్యూనిటీ భవనము నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు దారా నూకరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి వీరి ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా నేత దేవర అనూష, ప్రత్తిపాడు నియోజవర్గ బీసీ ఐక్య సంరక్షణ సమితి కన్వీనర్ ఏవూరి శ్రీనివాసరావు, నేమాల శ్రీను, ఒమ్మి గంగరాజు నైదాన రఘు, చనిబోయిన బుజ్జి, షేక్ సుభాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని బీసీ నేత గింజాల శ్రీనివాసును అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ నేత గింజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనే భావనతో పేద మహిళలకు ఏదైనా చేయాలని ఒక మంచి ఆలోచనతో ఈరోజు ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో పేదలకు మరిన్ని సహాయ సహకారాలు తమ ద్వారా అందాలని, పేదలకు ఎంత మంచి సహకరణ అందించిన బీసీ నేతను, మాల మహానాడు ఉపాధ్యక్షులు ధారా నూకరాజు అభినందించి ఇంత మంచి కార్యక్రమాన్ని మా గ్రామంలో చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుకుని, మీరు మరిన్ని సేవా కార్యక్రమాలు మా గ్రామంలో నిర్వహించాలని ఆయనను కోరారు.

## వారాహికి పూజలు చేసిన వీర మహిళలు



**మలికిపురం, జూన్ 24, (ప్రభాతవార్త):** శనివారం మలికిపురంలో నిర్వహించ తలపెట్టిన వారాహి విజయ యాత్ర భారీ బహిరంగ సభలో భాగంగా మలికిపురంలో అడుగు పెట్టిన వారాహి వాహనంకు జనసేన వీర మహిళలు శనివారం స్థానిక ఎయఫ్ డిటి గ్రౌండ్‌లో ఉంచిన వారాహి వాహనంకు జనసేన వీర మహిళలు పూజలు నిర్వహించి గుమ్మిడి కాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు.

## శివ సదన్‌కి చెన్నై వాసులు రూ. 10 లక్షలు విరాళం



**అన్నవరం, జూన్ 24, (ప్రభాతవార్త):** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సత్యగిరిపై నూతనముగా నిర్మించుచున్న శివ సదన్ నందు ఒక రూముకు నిర్మాణం కోసం చెన్నై వాసులు రూ 10 లక్షలు విరాళంగా అందచేశారు. శనివారం చెన్నై కి చెందిన పి ఎస్ కుమారుగురుపాన్, శాంతి దంపతులు రూ 10 లక్షలు చెల్లించారు. వీరికి స్వామి ప్రత్యేక దర్శనం,ప్రసాదం అంద చేశారు. పీర్వో కార్యాలయం ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం



**మామిడికుదురు, జూన్ 24, (ప్రభాతవార్త):** రాజోలు మానసిక వికలాంగుల ఆశ్రమమైన మనోవికాస కేంద్రంలో ఉన్న వికలాంగ బాల బాలికలకు మామిడికుదురు మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సేవాసంస్థ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీరామ్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**ఆలమూరు, జూన్ 24, (ప్రభాతవార్త):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబరు గల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన కాపకాయల వెంకటేశ్వరరావు (47) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో జొన్నాడ గ్రామం నుండి మూలస్థానం వైపు వెళ్లడానికి జాతీయ రహదారి దాటుతుండగా రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపుగా వెళ్తున్న ఏపీ 28 సిఏల్ 1262 నెంబర్ గల కారు బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడుకి బలమైన గాయాలు తగలడంతో 108 అంబులెన్స్ వారి సహకారంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదంలో కారు రహదారి డివైడర్ పైకి దూసుకు వెళ్లడంతో నుజ్జునుజ్జు అయ్యింది. కారులో గోపాలపురానికి చెందిన ఒక వ్యక్తి,ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నప్పటికీ వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. పరిస్థితి విషమించడంతో వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.శివ ప్రసాద్ తెలియజేశారు.

# జగనన్న సురక్ష ద్వారా సమస్యలన్నీ పరిష్కారం



**గోపాలపురం, జూన్ 24, (ప్రభాతవార్త):** సమస్యలన్నిటికి చక్కటి పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష' పథకమని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం మండలంలోని వాదాలకుంటలో శనివారం సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారికున్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా ఇంకా ఏమైన అవసరాలుంటే తెలియజేయ్యాలని ఎమ్మెల్యే కోరారు. ఇటీవల కాలంలో తాను గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో కొందరు చిన్న చిన్న సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, అటువంటి సమస్యలు కూడా ఈ పథకం ద్వారా పరిష్కారమవుతాయన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, చేయూత వంటి పథకాల ద్వారా లబ్ది చేకూరుతుందా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాల లే ఔట్లలో ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు వెంటనే రూ.20 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేగాక ఇంకా ఎవరికైనా స్థలాలు కావాల్సి ఉంటే అర్హులైన వారికి భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశించారని చెప్పారు. మండలంలో సర్వే ద్వారా వచ్చిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, గతంలో మాదిరిగా కాకుండా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే తలారి చెప్పారు. ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సర్పంచ్ జొన్నకూటి మనమ్మ, తహసీల్దార్ రవింద్రనాథ్, ఎంపీడీఓ శ్రీదేవి, కూసం రామ్మోహన్ రెడ్డి, ఏస్కె ఖాదర్ వలి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోపాలపురంలో ఇటీవల సతివియోగం అయినా పత్రికా విలేకరి జంగా రామిరెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# అన్నవరం ఆలయంలో మహానివేదన శాల నిర్మాణానికి రూ 20 లక్షల విరాళం

### తునికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త చెక్కా తాతబాబు

**అన్నవరం, జూన్ 24, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుని మహానివేదన శాల నిర్మాణమునకు తునికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చెక్కా తాతబాబు భారీ విరాళం సుమారు రూ 20 లక్షలు రూపాయలతో నిర్మిస్తాం అని తాతబాబు దంపతులు ప్రకటించారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం అన్నవరం దేవస్థానం నందు స్వామి వారికి నివేదనలు తయారు చేయుటకు మహా నివేదన శాల నిర్మించుటకు ఇటివలె ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సుమారు 20 లక్షల వ్యయంతో దేవస్థానంకి కావాల్సిన విధంగా కట్టించి అప్పగించుటకు అంగీకారం ఆయన తెలిపారు. తుని ఆర్యవైశ్య సంఘము నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్త తాతబాబు దంపతులకు సత్యదేవుని దర్శనం,స్వామి జ్ఞాపిక, ప్రసాదం అందచేశారు. ఈ విషయాన్ని పీఆర్వో కృష్ణారావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఎన్నో దేవాలయాల్లో వివిధ అభివృద్ధి పనులకు భారీ విరాళాలు అందచేశారు.



# యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలి : సిఐ సత్యనారాయణ



**కోరుకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):** యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని ఎస్.ఇ.బి కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్.ఇ.బి కమిషనర్ రవిప్రకాష్, అలాగే డి ఎస్ సి ఓ పి.సోమశేఖర్‌ల ఆదేశాల మేరకు కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ఉన్న కాలేజీలు, పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు, మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులునిర్వహిస్తున్నామని సీఐసత్యనారాయణ తెలిపారు. మత్తు పదార్థాలు వాడడం ద్వారా యువత శారీరకంగాను, మానసికంగాను, నిస్సహాయతకుగురై పాడైపోతున్నారని అన్నారు. వీటిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 12 నుండి మొదలుపెట్టి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేద్దాం



**ముమ్మిడివరం, జూన్ 24, (ప్రభాతవార్త):** యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్య, క్రీడలపైనే దృష్టి సారించి డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని ఎస్సీబీ సీఐ ఎన్ఎస్ వేణుమాధవ్ పేర్కొన్నారు. ముమ్మిడివరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంజీఆర్ జూనియర్ కళాశాల ఉషాకిరణ్ ఐటిఐ లో శనివారం ఎస్సీబీ ఎస్సై సిహెచ్ రాజేష్ తన నిర్వహించిన అవగాహన సదస్సులో సిఐ వేణుమాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని కళాశాల స్థాయి నుండి డ్రగ్స్ వైపు ఆకర్షితులు కాకుండా మనోనిగ్రహం కలిగి ఉండాలన్నారు. కళాశాల పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్న లేదా కలిగి ఉన్న ఆ సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14 500 కి కాల్ చేసి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం విద్యార్థులచే యువతా మేలుకో భవితను మలుచుకో డ్రగ్స్ ను వదులుకో డ్రగ్స్ రైతు సమాజానికి కృషి చేద్దామని నినాదాలు చేసారు. కళాశాలలో అధిక మార్పులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ప్రభాకర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం బంగారం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎం త్రిమూర్తులు విద్యార్థులు అధ్యాపకులు ఎస్సీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం...మాదక ద్రవ్యాలను వ్యతిరేకించాలి

### - మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ



**పిఠాపురం, జూన్ 24, (ప్రభాతవార్త):** మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో శనివారం మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం పురస్కరించుకుని స్థానిక ఆర్.ఆర్.బీ.హెచ్.ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడుతూ ఎక్కువ శాతం యువత వ్యసనపరులుగా మారుతున్నారని దీనివల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. నేటి కాలంలో జరిగే అన్ని విష సంఘటనలు మద్యం, మాదక ద్రవ్యాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలు వల్ల అతి తక్కువ వయసులో అనేక రకాల అనారోగ్య సమస్యలతో మంచం బారిన పడుతున్నారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు పెనుభూతం ఎవరి జీవితంలోకి రానివ్వకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు డాక్టర్ ఎన్. సూర్యనారాయణ,కరణం శ్రీనివాస్, వనపర్తి సూర్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.అప్పారావు, ఎన్.గంగ బాబు, పలువురు కాలేజీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసేందుకే జగనన్న పాలవెల్లువ

### పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్.అనిత



**ఆలమూరు, జూన్ 24, (ప్రభాతవార్త):** మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ ఎంతో దోహదపడుతుందని పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్.అనిత అన్నారు. ఆమె శనివారం ఆలమూరు మండలంలోని చొప్పెళ్ల, కలవచర్ల గ్రామాల్లో మహిళా రైతులకు జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపై అవగాహన కల్పించి మహిళా డైరీ సహకార సంఘాల కమిటీని ప్రారంభించారు. కమిటీలలో సెక్రటరీలుగా చొప్పెళ్లకు అనసూరి కృష్ణ భవాని, కలవచర్లకు వనెం జ్యోతి మౌనిక ఉండగా ఒక్కొక్క కమిటీకి 11 మంది సభ్యులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జగనన్న పాలవెల్లువ వలన మహిళ పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో పాడి రైతులకు మేలు చేసే సహకార సంస్థ తిరిగి బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ భాను ప్రసాద్, రూట్ ఇంచార్జ్ కరిమ్ వల్లి,సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కుడిపూడి లోవ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# బసవ తారకరామ క్రియేషన్స్ 'బ్రీత్'

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ, బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి, తొలి చిత్రంగా తన తనయుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్' చిత్రాన్ని నిర్మిస్తునానరు.. ఈచిత్రానికి వంశీ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ వేడుకలో నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిలర్ అన్నారు.. అన్నివర్గాల వారిని అలరించేలా ఉంటుందన్నారు.ఈసినిమాకు పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. మా అమ్మానాన్నల పేరుతో బసవతారక రామ క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నామని తెలిపారు. ఈచిత్రాన్నిమా అమ్మానాన్నలకు అంకితం చేస్తున్నానని అన్నారు.. నాన్నగారి



శతజయంతి ఉత్సవాలు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంద న్నారు. హీరో చైతన్యకృష్ణ మాట్లాడుతూ, వంశీ కృష్ణ ఆకెళ్ల గారు చక్కనికథ, కథనంతో ఈచిత్రాన్ని మలిచారని అన్నారు. ప్రతిపాత్ర , సన్నివేశం అర్ధవంతంగా ఉంటుందన్నారు. నా తొలి చిత్రానికి ఆయన దర్శకత్వంలో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో నాకు ఆయన బ్రీత్ ఇచ్చారనానరు..హీరోయిన్ వైదిక అద్భుతంగా నటించిందని అన్నారు. ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇవాళ నేను మీ ముందుకు వచ్చానంటే దానికి కారణం మా నాన్న గారు, తాతగారు, నానమ్మ అన్నారు. అందరి ఆశీస్సులతోపరిచయం అవుతున్నానని అన్నారు. కార్యక్రమం లో దర్శకుడు వంశీ కృష్ణ ఆకెళ్ల మాట్లాడుతూ, మా నిర్మాత జయకృష్ణ, హీరో చైతన్య కృష్ణలకు జీవితాంతం రుణపడిఉంటానన్నారు. ఇంత మంచి థ్రిల్లర్‌ను చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవా దాలు అన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన యూనిక్ థ్రిలర్ అన్నారు.. టీం అంతా హార్డ్‌వర్క్‌చేసిందని, ఈచిత్రం కచ్చితంగా ప్రామిసింగ్ మూవీ అవుతుందని అన్నారు.

# సురేష్‌బాబుచే 'హర్' రిలీజ్ డేట్ పోస్టర్




చిలసౌ మూవీతో రుహాని శర్మ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఆసినిమాతో క్లాస్ ప్రేక్షకులను కట్టిపడేసింది.. మాస్ ఆడియెన్స్‌ను మెప్పించే చిత్రాలను సైతం చేశారు. ఇపుడు రుహానిశర్మ కొత్త జానర్‌ను ఎంచుకు న్నారు. కెరీర్ పరంగా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటున్న ఈ బ్యూటీ ఇపుడు హర్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్ లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈసినిమాకు శ్రీధర్ స్వరామన్ దర్శకత్వం వహించారు. డబుల్ ఆఫ్ మీడియాస్‌సంస్థ ఫస్ట్ ప్రొడక్షన్‌గా ఈసినిమాను రఘు సంకురాత్రి, దీపా సంకురాత్రి నిర్మించారు. ఈచిత్రంలో వికాస్ వశిష్ట, ప్రదీప్ చంద్ర, జీవన్ కుమార్, అభిగ్న, సంజయ్ స్వరూప్, బెనర్జీ, రవివర్మ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. హర్ ఫైనల్‌కాపీ చూసిన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఈచిత్రానిన థియేటర్లలో విడుదల చేయబోతోంది.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మేకర్స్ ఇదివరకే ఇచ్చారు. ఈసినిమాకు టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ అయిన సురేష్ ప్రొడక్షన్స్ సపోర్ట్ లభించటమే తమ విజయానికి తొలిమెట్టు అని దర్శక,నిర్మాతలు తెలిపారు.. తాజాగా ఈసినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను నిర్మాత డి.సురేష్‌బాబు రిలీజ్ చేశారు. అనంతరం యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా ఈసినిమా జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..

# పాన్‌ఇండియా స్థాయిలో 'ఓసాథియా'



ప్రేమ కథల్లో కొత్త కోణం తీసుకుని నేటితరం ఆడియెన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్త ప్రేమకథగా రూపొం దిన చిత్రం ఓ సాథియా.. ఆర్యన్ గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించారు. ఈ చిత్రాన్ని తన్వికా-అశ్వికా క్రియేషన్స్ పతాకంపై తెర కెక్కించారు.. ఈ మూవీతో దివ్య భావన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. చందన కట్టా, సుభాష్‌కట్టా నిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసు కున్న ఈచిత్రం జూలై 21న పాన్‌ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుందని తెలిపారు. ఈచిత్ర విడుదల తేదీ ప్రకటించిన తర్వాత నిర్మాత సుభాష్ మాట్లాడారు. . చిన్ని సినిమా అయినా పెద్ద బ్యాక్‌అప్‌తో పాన్‌ఇండియా స్థాయిలో సినిమా విడుదల కావటానికి ముఖ్యకారణం యుఎఫ్‌ఓ మూవీస్ సంస్థ ఎపి, తెలంగాణ వైస్ ప్రెసి డెంట్ జి.లక్ష్మణ్ అని అన్నారు. ఈసినిమానుచూసి చాలా బాగుందన్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ అయ్యేందుకు తాము సపోర్ట్‌చేస్తామని ఆయన ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.



# నాకు హద్దుల్లేవ్, సరిహద్దుల్లేవ్..

## -'భోళాశంకర్' మెగామాస్ టీజర్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి తన వింటేజ్, స్టైలిష్ మాస్ అవతార్‌లో కన్పించటం ఎపుడూ కనులపండువగా ఉంటుంది దర్శకుడు మెహర్‌రమేష్, మెగా మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ భోళాశంకర్ లోమెగాస్టార్ చిరంజీవిని పవర్‌ప్యాక్డ్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను శనివారం లాంచ్ చేశారు.. 33 మందిని దారుణంగా చంపిన వ్యక్తి కోసం కోల్‌కతా పోలీసులు వెతుకుతున్నారని చెప్పే వాయిస్ ఓవర్‌తో టీజర్‌ప్రారంభమవుతుంది.. చిరంజీవి



ఇంట్రడక్షన్ సీక్వెన్స్‌లో తన స్వాగ్, స్టయిల్‌తో అదరగొట్టారు. డెన్‌లో గూండాలను చితకొట్టి, షికార్ కొచ్చిన షేర్‌ని బే..అని చెప్పిన డైలాగ్‌పవర్‌ఫుల్‌గా పేలింది.. 'ఈ స్టేడ్ డివైడ్ అయినా అందరూ నావాళ్లే..అన్ని ఏరియాలు అప్నా హై... నాకు హద్దుల్లేవ్, సరిహద్దు ల్లేవ్.. 11 ఆగస్టు దేఖ్‌లేంగే.. అంటూ మెగాస్టార్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను అలరించింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు మెహర్‌రమేష్ మాట్లాడారు.. మెగాస్టార్ గారిలో మనకు నచ్చే అంశాలన్నీ ఈసినిమా లో ఉంటాయన్నారు.. అభిమానులను, ప్రేక్షకులను అందరినీ ఈ సినిమా అలరిస్తుందని అన్నారు. అన్నయ్య సంక్రాతికి వాల్తేరు వీరయ్యగా వచ్చారని, ఆగస్టు 11న మనం మళ్లీ మెగా ఫెస్టివల్ చేసుకుంటామనానరు. ఈసినిమా విడుదలలే మనకు పండుగ అన్నారు. నిర్మాత అనిల్ సుంకరగారితో పాటు అందరం మెగాస్టార్ గారికి ఒక బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ప్రేమతో కష్టపడ్డామన్నారు.. ప్రేక్షకులను అభిమానులను అలరించాలని చిరంజీవిగారు అహర్నిశలు కష్టపడుతున్నారని, ఆయన వేగాన్ని అందుకోవటం మనకి కష్టం అన్నారు. ఆగస్టు11న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, టీజర్ అదిరిపోయిందన్నారు. సినిమా దీనికి మించి ఉంటుందన్నారు. చిరంజీవిగారి కెరీర్‌లో ఈచిత్రం నెంబర్1 అవుతుందని బలంగా నమ్ముతున్నానని అన్నారు.మార్తాండ కె.వెంకటేష్, డిఓపీ డడ్లీ మాట్లాడారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగా మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. భోళాశంకర్ చిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేట్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.



# 'వావ్'అంటూ పోస్టులు

అందాల భామ రకుల్‌ప్రీత్ సింగ్.. తెలుగులో 'కెరటం' మూవీతో అడుగు పెట్టిన ప్పటికీ, 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' ఇండస్ట్రీలో టర్న్ తీసుకుంది.. ఈసినిమా విజయం కావ టంతో వరుస ఆఫర్లు ఆమె ఇంటి తలుపులు తట్టాయి.. దీంతో ఈ భామస్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఏకంగా నాలుగైదేళ్లపాటు తిరుగులేని స్టార్‌భామగా చాలా బిజీ కెరీన్‌ను కొన సాగించింది..అంతేకాదు బాలీవుడ్‌లోసైతం ఎంట్రీ ఇచ్చింది.. అక్కడ కూడ వరుస చాన్సులు దక్కాయి.. హీరో యిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియా లో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది.. అందాల ఆరబోత ఫొటోలు, వీడియోలను రెగ్యులర్‌గాషేర్ చేస్తుందనే సంగతి తెలి సిందే..తాజాగా మరోసారి కొన్ని ఫొటోలను షేర్ చేసి ఆకట్టుకుంటోంది.. ఈ ఫొటోలను వీక్షించిన నెటి జన్లు పలు కామెంట్లు చేస్తు న్నారు. ఈ సూపర్ హిట్ పిక్స్ సూపర్‌అంటూ తమ అభిమాన హీరోయిన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తు న్నారు. ఫుల్‌డ్రెస్‌లో కన్పించినప్పటికీ 'వావ్' అంటూ తెగ లైక్స్ పెడుతున్నారు.

# ఘనంగా 'తొలిప్రేమ' రీరిలీజ్ ట్రైలర్ వేడుక

## ఈ ఒక్క సినిమా నా జీవితాన్ని మార్చేసింది:దర్శకుడు కరుణాకరన్

తెలుగు సినీ పరిశ్రమలో క్లాసిక్ హీరోగా నిలిచిన ప్రేమకథా చిత్రాల్లో 'తొలిప్రేమ' ఒకటి. పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ , కీర్తిరెడ్డి జంటగా నటించారు. ఈచిత్రానికి ఎ.కరుణాకరన్ దర్శకుడు.. ఎస్‌ఎస్‌సి ఆర్ట్స్ పతాకంపై జివిజి రాజు నిర్మించారు. 1998 జూలైలో విడుదలై ఘన విజయం సాధించింది.. ఓ మధ్యతరగతి యువకుడి తొలిప్రేమ కథగా తెరకెక్కిన ఈచిత్రం యువతను కట్టిపడేసింది.. ప్రేమ సన్నివేశాలు హాస్య సన్నివేశాలు, దేవా సంగీతం మళ్లీ మళ్లీ చూసేలా చేశాయి.. ఇపుడు ఈసినిమాను మళ్లీ వెండితెరపై చూసే అద్భుతమైన అవకాశం కలి ్పంచారు.. తొలిప్రేమ విడుదలై ఈ ఏడాదితో 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా 4కెలోవిడుదల చేస్తున్నారు. శ్రీ మాతా క్రియేషన్స్ విడు దల చేస్తున్న ఈచిత్రం జూన్ 30న 300కిపైగా థియేటర్లలో భారీగా



విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా ఈ మూవీ రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ వేడుక శనివారం ఉదయం రామానాయుడుస్టూడియోస్‌లోజరిగింది.. యూనిట్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, తొలిప్రేమ అనేది ఒక గొప్ప జ్ఞాపకం అన్నారు. ఇందులో భాగమైన పవన్‌కల్యాణ్‌గారికి , కరుణాకరన్ గారికి, జివిజి రాజుగారికి అందరికీ మర్చిపోలేని జ్ఞాపకం అన్నారు. ఈచిత్రం నా సినీ ప్రయాణంలో తొలిప్రేమకి అంటూ ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా అపుడప్పుడే నా ప్రయాణం మొదలైందని గుర్తుచేసుకున్నారు. ఈ రోజు ఇంతలా ఉన్నానంటే నాకు అడుగులు నేర్పించిన సినిమా తొలిప్రేమ అన్నారు. అలాంటి తొలిప్రేమలో నేను భాగమైనందుకు ఎప్పటికీ గర్వపడతానని అన్నారు. దర్శకుడు కరుణాకరన్ మాట్లాడూత, నా కథ అనేది కళ్యాణ్‌గారి చేతిలో పడింది.. అందువల్లే ఇంత పెద్దహిట్ అయ్యింద న్నారు. నిర్మాత జీవిజి రాజుగారికి కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా చేయటం నా అదృష్టమని, ఈసినిమా గురించి మాట్లాడుతుంటే భావోద్వేగానికి లోనవుతున్నానని అన్నారు. ఈ ఒక్క చిత్రం నా జీవితాన్ని మార్చేసిందన్నారు. అన్నయ్య పవన్‌కల్యాణ్ వల్లే ఇంత పెద్దహిట్ ఇవ్వటం జరిగిందన్నారు. అన్నయ్యకు ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటానన్నారు. చిత్ర నిర్మాత జివిజి రాజు మాట్లాడుతూ, తొలి ప్రేమ విడుదలై 25 ఏళ్లు అవుతోందనానరు.. చాలా మంది ఈచిత్రంలో భాగమై ఎంతో పేరుతెచ్చు కున్నారన్నారు. తొలిప్రేమ ఎన్నో జ్ఞాపకాలు ఇచ్చిందన్నారు. ఈసినిమాను రీరిలీజ్ చేస్తున్న రఘు రాంరెడ్డి, రవికాంత్‌రెడ్డిగార్లకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, నటి వాసుకి, ప్రముఖ నిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు

**జనసేన రైతుభరోసా యాత్రకు విరాళం:** శ్రీమాతా క్రియేషన్స్ నిర్మాతలు రఘురాంరెడ్డి, రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈసినిమాను రీరిఈలజ్ చేయటానికి కారణం, అభిమానిగా ఈసినిమాను విడుదల చేయాలని భావించామని, ఈసినిమాను రీరిలీజ్ చేసే అవకాశాన్ని కల్పించిన రాజుగారికి ధన్యవాదాలు అన్నారు. జూన్30న భారీగా రీరిలీజ్ చేస్తున్నామని, ఈసినిమా ద్వారా వచ్చేఆదాయంలో కొంత మొత్తాన్ని పవన్‌కల్యాణ్‌గారి జనసేన రైతుభరోసా యాత్రకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

# 'నిదురించు జహాపన' మోషన్ పోస్టర్

పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు ఆనంద్‌వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్నకుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్లపై సామ్‌జి., వంశీ కృష్ణ వర్మ ఓయూనిక్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'నిదురించు జహాపన' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. సముద్రీతరంలో హీరో మంచంపై నిద్రపోతుం డగా, చాలా ప్రశాంతంగా ఉన్న ఇతని జీవితంలోకి ఒకరోజు నిద్రముంచుకొచ్చింది నాయన.. అనే వాయిస్ విన్పిస్తూ వచ్చింది నిదరే అయినా అది ప్రమాదకరం అనే అర్థం డేంజర్



బోర్డ్ చూపించటం క్యూరియాసిటీని పెంచింది. ఈసందర్భంగా మీడియాతో ఆనంద్ వర్ధన్ మాట్లా డారు. చైల్డ్ ఆర్టిస్టుగా పలు చిత్రాలు చేశానని ఇపుడు ఈచిత్రంలో హీరోగా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామన్నారు. ఇది గ్రేట్ జర్నీ అన్నారు. అనూప్ రూబెన్స్‌గారు మంచిసంగీతం అందించారని తెలిపారు. జీవితాంతం సినిమాల్లో ఉంటానని, సినిమా నా ప్రాణం అన్నారు. అందరినీఅలరించటానికి కృషిచేస్తానన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో మా హీరో 6నెలలుగా కంటిన్యూగా నిద్రపోతూ ఉంటాడని అన్నారు. అందుకే ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, దర్శకుడు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారనానరు. కథ చాలా నచ్చిందనానరు. పాటలన్నీ బాగా వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో రోష్మి సాహోత, నవమి గయాక్ తదితరులు మాట్లాడారు.

# ఆసక్తికర సన్నివేశాలతో 'పరమపద సోపానం' టీజర్

మాఫియా అక్రమాల నేపథ్యంలో ఎస్ఎస్ మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం పరమపద సోపానం.. గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో తెరకెక్కు తున్న ఈచిత్రంలో అర్జున్ అంబటి హీరోగా నటిస్తున్నారు. జెన్నిఫర్ హీరోయిన్‌గా నటి స్తోంది. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపు కుంటున్న ఈచిత్రానికి సంబంధించి టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఆయువు కోసం అరువులు చాస్తూ నోరు తెరిచిన కాల సర్పం కంట పడకుండా ఎగిరిపోవాలి.. అనే డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్‌లో ఆసక్తికర ఎలిమెంట్స్ చూపించారు. సినిమా సోల్ తెలిసేలా యాక్షన్ సన్ని వేశాలతోకట్ చేసి కథపై క్యూరియాసిటీని పెంచారు. టీజర్‌లో విన్పించిన ఒకటిరెండు డైలాగులు , బ్యా గ్రౌండ్ సోకర్ హైలెట్‌గా నిలిచాయి.. పోలీ సు ఇన్వెస్టిగేషన్,మాఫియా ప్రధానంగా ఈ మూవీ రూపొందుతోందని తెలిపారు. అజయ్ రత్నం, పిల్లా ప్రసాద్, అనంత్, చింటూ, బాషా, సంతోష్, నమ్రిత తదితరులు నటించారు.. అతిత్వరలో రిలీజ్ డేట్, ఇతర వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# మట్టి నుంచి పుట్టిన 'భీమదేవరపల్లి బ్రాంచి'

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలోడాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్ ,రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించినచిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధానపాత్రల్లో నటిం చారు. గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా రూపొందిన ఈచిత్రం ఈనెల 23న విడుదలైంది.. తొలి ఆట నుంచే ఆర్గానిక్ హిట్ టాక్‌ను అందు కుంది. ఈసందర్భంగా శనివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. తెలంగాణ బిసి కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ, ఇటీవలే బలగం అనే



సినిమా తెలంగాణ పల్లె జీవితాలను చాలా సహజంగా చూపి సక్సెస్ అందుకుం దన్నారు. అదేకోవ లో ఇపుడు ఈ భీమదేవరపల్లి బ్రాంచి కూడ విజయవంతం కావటం సంతోషంగా ఉందన్నారు.

ఇందులో పల్లె ప్రజల జీవితాలను, వారి జీవన చిత్రాన్నిచాలా సహజంగా చూపించిన దర్శకుడు రమేష్ చెప్పాలకు అభినందనలు అన్నారు.. ప్రజల ఆశలను అడ్డుపెట్టుకుని రాజకీయ పార్టీలు కొన్ని సంస్థలు చేస్తున్న దురాగతాలను ఇందులో ధైర్యంగాచూపించారన్నారు. ఇంత మంచి సినిమాను నిర్మించిన నిర్మాత కీర్తిలత గౌడ్ మా గ్రామానికి చెందిన అమ్మాయి కావటం నాకు మరింత సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఔన్నత్యం, ఔచిత్యం, సంప్రదా యాలకు పెద్దపీట వేసిన ఇలాంటి సినిమాలను ప్రజలకు తప్పకుండా ప్రోత్సహించాలన్నారు.. ఈచిత్రం ఇప్పటికే మంచి విజయం సాధించిందని, ఇది మరింత సక్సెస్ అవ్వాలని కోరు కుంటున్నా నని అన్నారు. కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతలురాజా నరేందర్ చెట్లపెల్లి, డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, దర్శకుడు రమేష్ చెప్పాల, అంజి వల్గమాన్ , సుధాకర్‌రెడ్డి, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, హీరో అభిరామ్‌తోపాటు యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

# పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**అనంతపురం రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు-గుంతకల్లు(ప్రధాన రైలు మార్గం, గుంటూరు డివిజన్, నల్లపాడు-నంద్యాల సెక్షన్‌లోని తర్లుపాడు-కంభం-జగ్గంబొట్ల కృష్ణాపురంల మధ్య కీలకమైన 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక, పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంజనీరింగ్, సిగ్నల్, టెలికాం, విద్యుత్ ట్రాక్షన్ విభాగాలకు సంబంధించిన పనులు పూర్తి చేసే నిమిత్తం ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను తొమ్మిది రోజులపాటు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు : గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు రద్దు చేయడంతోపాటు ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ జూలై 04 నుంచి 06 వరకు మూడు రోజులపాటు, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్‌ప్రెస్ జూలై 03 నుంచి 05 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు, విజయవాడ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 5 వరకు, ధర్మవరం నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ జూలై 04 నుంచి 6 వరకు, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి జూలై 05 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈన ఎల 28 నుంచి జూలై 6 వరకు రద్దు చేశారు. కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, 30, జూలై 02, 05 తేదీల్లోను, మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక ట్రై వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27, 29 జూలై 01, 04 తేదీల్లో రద్దు చేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 అన్‌రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 అన్ రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు గుంటూరు-ద్రోణాచలం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో డి భ్రమరాంభ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్ఠి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శనివారం వైభవంగా నిర్వహించారు. - ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు శనివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం, విజయవాడ నుండి అపరాజిత సేవా బృందం 200 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్తులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించారు, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టు బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

# నల్లమల సిగలో గడపగడపకు మన ప్రభుత్వం

## - మంత్రి సురేష్ సాహసోపేత పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతం. కృష్ణానది నడిఒడ్డున తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతం.. , ఒకప్పుడు మావోయిస్టుల షెల్టర్ జోన్‌గా ఉండేది. పోలీసుల కూంబింగ్, తుపాకుల మోత, ఖాకీ బూట్ల చప్పుళ్లతో దద్దరిల్లిపోయేది.. ఈ ప్రాంతంవైపు అధికారులు,



ఇతరులుగానీ కన్నెత్తిచూసే పరిస్థితి లేదు.. 70 కిమీ మేరకు కాలినడకన వేళ్తేగానీ అక్కడున్న గూడెంకు చేరుకోలేరు.. ఎన్నికల సమయంలో కూడ అధికార యంత్రాంగం అక్కడున్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవటానికి అగచాటు పడేవారు. ఎన్నికల అధికారులు, సిబ్బందిని హెలికాప్టర్ల ద్వారా అక్కడకు పంపి ఎన్నికల తంతును నిర్వహించేవారు. అలాంటి ప్రదేశమది.. విషయంలోకి వస్తే.. ప్రభుత్వం చేపడుతున్నపలు సంక్షేమఫలాలు చెంచుగిరిజనులకు అందేలా వివిధ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మహాయజ్ఞంలా చేపట్టారు. పలు సేవా కార్యక్రమాలతో గిరిజనులకు చేరువైన మంత్రిని అక్కడి ప్రజానీకం అక్కున చేర్చుకుంది..వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్ అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో విస్తృతంగా పర్యటించారు. కాగారవాణా సౌకర్యం ఇబ్బందిని దృష్టిలోఉంచుకుని ప్రత్యేకంగా 15 జీపు వాహనాలు ఏర్పాటు చేసుకుని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతోకలిసి అక్కడకు చేరుకున్నారు. కాగామార్గమధ్యంలో నారుతడికల, పొన్నలబయలు గూడెంల్లో గిరిజనులతోఆయన సమావేశమయ్యారు.. అనంతరం పెద్దమ్మ తల్లి బేస్ కాంపు వద్ద మంత్రి పూజలు చేశారు. అనంతరం 8మందికి 150 రోజుల పనిదినాలు కల్పిస్తూ ఉపాధి హామీ జాబ్‌కార్డులను అందజేశారు.. గర్భిణీలు, బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు. కాగా పొన్నలబయలులో గూడెం చుట్టూ చిల్లచెట్లు తొలగించకపోతే పాములు ఇతర జంతువుల నుంచి ఇబ్బందులు ఉన్నాయని గిరిజనులు చెప్పటంతోతన సొంత ఖర్చులతో జెసిబి పంపి చెట్లు తొలిస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పాలుట్లకు చేరుకున్న మంత్రి సురేష్‌కు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. గూడెంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.. నల్లమల అటవీ ప్రాంతంలో తమ స్థితిగతుల మార్పునకు ఎంతో కృషిచేసిన వైఎస్ విగ్రహాన్ని గిరిజనులు ఏర్పాటు చేసుకోవటం, ఆవిష్కరించే అవకాశం తనకు దక్కినందుకు నా జన్మ ధన్యమైందని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గూడెంలోని రైతులకు యంత్రసేవ పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా నూతనంగా రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.5లక్షలతోనిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనుల నివాసాల్లో, ఇప్పటి వరకు విద్యుత్ సౌకర్యం కోసం మంత్రి చొరవ తీసుకుని దాదాపు రూ.8 లక్షల సొంత నిధులతో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించి వారి జీవితాలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సోలార్ వీధిలైట్లతో వెలుగులు నింపారు.

# గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం

## పోలీసులను ఆశ్రయించిన విద్యార్థిని కుటుంబం

## సమగ్ర విచారణ చేపట్టిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతంలోని ఒక బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుకొంటున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని సమాచారం. పాఠశాలలో పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు బయటి నుంచి తాను వెంట తీసుకొచ్చిన మరొక వ్యక్తి కలిసి బాలికపై అత్యాచారం చేసినట్లు శనివారం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ ప్రాంతానికే చెందిన తండ్రిలేని దళిత బాలికకు కూలిపని చేసుకునే తల్లి మాత్రమే ఉంది. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరి అక్కడే చదువుకొంటూ ప్రస్తుతం 7వ తరగతి పాసై 8వ తరగతికి వచ్చింది. అయితే వేసవి సెలవులకు గురుకులం నుండి ఇంటికి వచ్చిన బాలిక గురుకులం తెరిచినా తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో తల్లి ఇతర కుటుంబ సభ్యులు గట్టిగా అడగ్గా తనపై జరిగిన లైంగిక దాడి గూర్చి వివరించింది. గురుకులంలో ఇదివరకు పనిచేసిన దిగువశ్రేణి ఉద్యోగి అక్కడే పనిచేస్తున్న దిగువశ్రేణి మహిళా ఉద్యోగి సహకారంతో వేసవి సెలవులకు ముందు ఉగాది పండుగ, మరుసటి రోజు రాత్రి సమయంలో గురుకులంలోని హాస్టల్‌కు మరొక వ్యక్తితో కలిసి వచ్చి తనకు మత్తుమందు ఇచ్చి నోటికి ప్లాస్టర్ వేసి కాళ్ల చేతులు కట్టి పై గదిలో కొట్టి పడేసి ఒకరి తరువాత మరొక బాలికపై అత్యాచారం చేశారని బాలిక కుటుంబం సభ్యులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ శనివారం మధ్యాన్నం బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి గురుకుల పాఠశాల, అక్కడ పనిచేసే దిగువశ్రేణి మహిళా ఉద్యోగి ఇంటికి వెళ్లి విచారించినట్లు సమాచారం. ఇదిలావుండగా బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దిగువశ్రేణి ఉద్యోగి గత ఏడాది జూలైలో మరొక గురుకులానికి బదిలీ అయి ఉండటం విశేషం. కాగా ఈ విషయమై ఆదివారం స్పష్టత వచ్చే అవకాశం కనబడుతోంది. ఎస్ఐ ఏమన్నారంటే.. బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. సమగ్ర విచారణ చేస్తున్నామని వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వరరావు నియామకం



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా. కెఎస్. వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసి మంచి సేవలు అందించిన విషయం తెలిసిందే.

# డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం

## స్త్రీనిధి రుణాల్లో రూ.16.49 లక్షల స్వాహా - బ్యాంకు రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం

**అమలాపురం రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం బయటపడింది. ఇటీవల బండారు లంక గ్రామంలో జరిగిన స్కాం మరువక ముందే మరో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. పేరూరు గ్రామంలో ఈ అవినీతి బాగోతం చోటుచేసుకుంది. ఆ గ్రామ విఓఏ కనకదుర్గ డ్వాక్రా సంఘాల సభ్యులను మోసం చేసి దొరికిన కాడికి దోచేసింది. స్త్రీ నిధి రుణాల్లో రూ.16,49,500 లక్షలు స్వాహా చేసింది. అంతటితో ఆగకుండా బ్యాంక్ రుణాల్లో సైతం కక్కుర్తి పడింది. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన బ్యాంక్ రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం ప్రదర్శించినట్లు అధికారులు గుర్తించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలోని 38 డ్వాక్రా సంఘాలకు సంబంధించి 21 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా రూ. 27లక్షలు పైబడి రుణాలు ఇచ్చారు. మూడు సంవత్సరాల క్రితమే ఈ రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్నారు. సభ్యులు వాయిదాలు కట్టే సమయంలో పేరూరు క్లస్టర్ విఓఏ కనకదుర్గ భారీ అవినీతి బాగోతానికి రూపకల్పన చేసింది. కరోనా మహమ్మారిని ఆసరాగా తీసుకుంది. వాయిదాల సొమ్మును వాస్తవానికి డ్వాక్రా సంఘాల అకౌంట్లో జమ చేసి తద్వారా స్త్రీ నిధి అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ఇక్కడ రూల్స్‌కు వ్యతిరేకంగా వాయిదాల సొమ్మును విఓఏ కట్టించుకున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల చేత వాయిదాల సొమ్ము కట్టించుకుని వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. ఇలా సంవత్సరాలు గడిచిపోయాయి. తీసుకున్న రుణాలకు వాయిదాల గడువు కూడా ముగిసిపోయింది. అప్పు తీరిపోయిందన్న సమయానికి సభ్యులకు దిమ్మ తిరిగే షాక్ తగలింది. తీసుకున్న రుణాలకు ఇంకా బకాయిలు చెల్లించాలంటూ బ్యాంక్ అధికారుల నుండి డ్వాక్రా సంఘాల సభ్యులకు ఫోన్స్ రావడం మొదలయ్యాయి. కంగారు పడ్డ సభ్యులు దీనిపై ఆరా తీశారు. దాంతో



జరిగిన అవినీతి బాగోతం బట్టబయలైంది. పేరూరు గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో రుణాలు మింగేసిన విఓఏను బాధితులు నిలదీశారు. స్త్రీ నిధి ఏజీఎం లక్ష్మి ప్రసన్న, సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ సమక్షంలో డ్వాక్రా సంఘాల బాధితులు గగ్గోలు పెట్టారు. విఓఏ మింగేసిన తమ వాయిదాల సొమ్మును ఇప్పించాలంటూ డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఆ సొమ్ములను తిరిగి చెల్లిస్తానంటూ విఓఏ వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. తాను మింగేసిన రుణాల సొమ్ములో క్లస్టర్ సీసీ లక్ష్మి పాత్ర కూడా ఉందంటూ విఓఏ బల్లగుద్ది మరీ చెప్పింది. తమ కుటుంబ సభ్యుల ఖాతాల నుండి సీసీకి రెండు లక్షల వరకు ఇచ్చానని డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారుల ముందు లేవనెత్తింది.

# బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి

**నెల్లూరు, జూన్24 ప్రభాతవార్త-విద్య** బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించి చిన్నారులను పనులకు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయన నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేసలి మాట్లాడుతూ జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెలలోనే 23 కేసులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా కమిటీ సభ్యులు విధులు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ రహిత రాష్ట్రంగా ఆ ంధ్రాను నిలపాలన్నారు. చాన్నారుల చేత పనులు చేయించుకుంటున్న పలు హోటళ్లు , దుకాణాలు, పరిశ్రమలను తనిఖీచేసి ఆయా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలకు వెళ్లని నిలిచిపోయిన పిల్లలను సచివాలయాలు, వాలంటీర్ల సహకారంతో గుర్తించి వారికి అవగాహన కల్పించి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడికి రాని పిల్లలు ఏమేమి చేస్తున్నారు, సక్రమమైన మార్గంలో ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ప్రధానంగా బస్టాండు, రైల్వే స్టేషన్స్‌లోఉంచే నిరాధార చిన్నారులను గుర్తించి వారిని వసతి గృహాలకు తరలించి తద్వారా చదువుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. బాలల అక్రమ రవాణా, చిన్నారుల మారకద్రవా ్యల వినియోగం వంటివాటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక అధికారులబృందాలన్ని ఏర్పాటుచేయ్యాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో పోస్టర్స్, హోర్డింగ్‌లు పెట్టి బాల కార్మిక వ్యవస్థపై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని, ఆయన స్ఫూర్తితో అందరూ కష్టపడి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. సమగ్రశిక్ష జిల్లా పిఓ సిహెచ్.ఉషారాణి, కార్మికశాఖ ఉప కమిషర్ వెంకటేశ్వరారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ మాధవి, ఐసిడిఎస్ పిడీ సౌజన్య, జిల్లాటాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# కావలి టిడిపి కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీస్ బలగాలు

## టిడిపి నేత మాలేపాటి సహా 41 మంది నేతలు అరెస్ట్

## ఉద్రిక్త వాతావరణంలో టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**కావలి(నెల్లూరు), జూన్ 24 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయాన్ని శనివారం రాత్రి పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనే పరిస్థితులలో మాలేపాటి సర్దిచెప్పి టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు 50 మందితో పోలీస్ బలగాల మధ్య వెళ్లారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, టు టౌన్ సిఐ సుధాకర్, రూరల్ సిఐ రాజేష్, ఉదయగిరి సిఐ గిరిబాబు, కలిగిరి సిఐ అహ్మద్‌బాషా, కావలి పోలీస్ సబ్‌డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో తిష్టవేశారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదును పురస్కరించుకొని టిడిపి నేత మాలేపాటితో పాటు 41 మంది టిడిపి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మాలేపాటిని అరెస్ట్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో టిడిపి నేతలు, కార్యకర్తలు టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పోలీసుల నుండి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్నారు. స్టేషన్‌లో వున్న మాలేపాటితో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలతో మాట్లాడారు. మాలేపాటి ఈ సందర్భంగా మాట్లాడారు. కావలి ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో లేరన్నారు. ఆయన వచ్చే దాకా శాంతియుత వాతావరణంలో కింద కూర్చోవడం జరిగిందన్నారు. ఏమి తప్పు చేస్తే అరెస్ట్ చేస్తారని మాలేపాటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి దందా కార్యక్రమాల్ని ప్రశ్నించడం నేరంగా భావించి అధికార పార్టీ వత్తిడులకు తలొగ్గి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అరెస్టులకు వెనుకాడేది లేదని మాలేపాటి స్పష్టం చేశారు.

అరెస్ట్ అయిన వారు వీరే...

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్, పోతుగంటి శ్రీకాంత్, మొగిలి కల్లయ్య, కమతం బలరాం, ఆత్మకూరి నాగరాజు,కోసూరు వెంకటేశ్వర్లు, చలంచర్ల రాజా, బుచ్చి రవి, అమరజ్యోతి, దావులూరి దేవకుమార్, ఉప్పాల శ్రీనివాసులు, స్వరూప్, షేక్ మస్తాన్, బిట్రగుంట నాగేశ్వరరావు, ప్రసాద్, సుకుమార్, ఆవుల రామకృష్ణ, పులి రమేష్, నాసిన జ్యోతిరావు, అక్కిలిగుంట సూర్యప్రకాష్, తుమ్మలపెంట వెంకటేశ్వర్లు, షేక్ రఫి, ఉప్పాల మాలకొండయ్య, పులి సుధాకర్, తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో టిడిపి మహిళలు కూడా వున్నారు. టిడిపి నేతల అరెస్ట్ తీవ్ర సంచనం సృష్టించింది.

# రష్యాలో తిరుగుబాటు

≫ బలగాలను అందించడంలేదని, పైగా క్షిపణి దాడులకుపూనుకో వడంపై వాగ్నార్‌చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. దీనితో ఒక్కసారిగా అనూహ్యరీతిలో రష్యాపై దండయాత్రను ప్రారంభించాడు. మిలిటరీ స్థావరాలు ఉన్న రోస్తోవ్ ఆన్‌డాన్ నగరంలోకి ప్రవేశించి మిలిటరీ స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వాగ్నార్‌చీఫ్ 62 ఏళ్ల యెవెగెని ప్రిగోజిన్ తాము రష్యా ప్రజలకోసం ప్రాణత్యాగంచేస్తామని ప్రకటించారు. తమసేవలు వాడుకున్న రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తమపైనే దాడులకు పురిగొలిపిందని, తమసేనలు మాస్కోవైపునకు సైతం కదులుతున్నాయని ప్రకటించారు. తమను దేశద్రోహిగా అభివర్ణించడం రష్యా అధ్యక్షుడు చేసిన తప్పు అని పేర్కొంటూ సేనలను మాస్కోవైపు నడిపించడంతో ఇపుడు రష్యాకు సొంతనగరాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మిలిటరీస్థావరాలు, రోస్తోవ్‌లోని ఏరోడ్రోమ్ మా అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. మిలిటరీ నాయకత్వాన్ని గద్దెదించడమే తన లక్ష్యం అంటూ ప్రిగోజిన్ తెలిపాడు. రష్యా దక్షిణప్రాంత నగరం వోరోనెజ్‌లోని ఇంధన డిపో దగ్ధంచేసినట్లు మేయర్ వెల్లడించారు. వాగ్నార్ తిరుగుబాటుదారులే ఈ దుశ్చర్యకుపాల్పడినట్లు తెలిపాడు. రక్షణమంత్రిత్వశాఖ అలసత్వం వల్లనే తమకు సరైన సమయంలో ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందలేదని, అందువల్లనే వేల సంఖ్యలో సైనికులను కోల్పోయామని, మరింత నష్టం కలుగకుండా ఉండేందుకే తాము ఉక్రెయిన్‌నుంచి ఉపసంహరిస్తామని ఒకదశలో పుతిన్‌ను కూడా హెచ్చరించారు. తిరుగుబాటు నేతపై రష్యా ఎఫ్ఎస్‌బి సెక్యూరిటీ ప్రిగోజిన్‌ను పౌరయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడని, విద్రోహక చర్యలకింద కేసునమోదుచేసి వెంటనే ఆతడిని అరెస్టుచేయాలని ఆదేశాలు జారీచేసింది. మరోవైపు రష్యా రక్షణ దళాలు కూడాప్రిగోజిన్ మాటలు పట్టించుకోవద్దని, వాగ్నార్ విధులు కొనసాగించాలని ప్రోత్సహిస్తోంది. వారి భద్రతకు మాదే హామీ అని చెపుతోంది. గడచిన 16 నెలలుగా ఉక్రెయిన్‌పై నిర్వహించిన రష్యా దండయాత్రలో వాగ్నార్ కీలకపాత్రపోషించింది. అనేక నగరాలను స్వాధీనంచేసుకోవడంలో రష్యాసేనలకు సహకరించింది. మొత్తం 25వేలమంది ఉన్నామని, మరో 25 వేలమందివరకూ పోరాటంచేస్తారని, అందరూ కూడా అవసరమైతే రష్యాప్రజలకోసం చనిపోతామంటూ టెలిగ్రామ్ సందేశం ఇచ్చాడు. ఉక్రెయిన్‌లోని తమసేనలపై నిర్వహించిన క్షిపణి దాడులవల్ల వందలాదిమందిచనిపోయారన్నారు. పిఎంసి వాగ్నార్ కమాండర్ల మండలి వెంటనే రష్యా సైనికమండలిని రద్దుచేయాలని నిర్ణయించి వెంటనే తిరుగుబాటుకు దిగుతున్నట్లుప్రకటించింది. ఈ అరాచరకానికి ఒక ముగింపు పలకాలని చెపుతున్నారు. రోస్తోవ్‌నగరాన్ని స్వాధీనంచేసుకున్న వాగ్నార్‌సేనలు ఇపుడు మాస్కోవైపు దూకుడుగా పోతున్నాయి. పరిస్థితిని గమనించిన రష్యాసేనలు రంగంలోకి దిగాయి. వీధుల్లో సైనిక వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. అవసరమైతే బాంబులువేసి అయినా వాగ్నార్‌ను దారికితీసుకురావాలని రష్యా చూస్తోంది. సాయుదతిరుగుబాటుకు కుట్రపన్నారన్న అభియోగంపై ప్రిగోజిన్‌పై కేసునమోదుచేసి అరెస్టుకు ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం రష్యాలోజరుగుతున్న పరిస్థితులపై నాటో దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాలు నిశితంగాపరిశీలిస్తున్నాయి.



# డాక్టర్ చలపతిరావుకు జాతీయ అవార్డు

**అంబాజీపేట,జూన్ 24, ప్రభాతవార్త** కొబ్బరి పంటనాశించిన తెల్లదోమ (రూగోస్ వైట్ ఫ్లై) నియంత్రణపై సమర్పించిన జీవ నియంత్రణ పరిశోధనా వ్యాసానికి కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావుకు జాతీయ అవార్డు లభించింది.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్తగా ఎన్నో పరిశోధనలు చేసారని కేంద్రం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ నెల 22,23,24 తేదీలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో బెంగుళూరులోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్‌స్‌లో జరిగిన జాతీయ సమావేశంలో డాక్టర్ చలపతిరావు పాల్గొన్నారని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ అవార్డును ఐఎస్ఎస్ఈ అద్యక్షులు డాక్టర్ ఇ.ఎస్.గౌతమ్,యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.సురేషాల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారని శ్రీనివాసులు తెలిపారు.

# న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో విజయఘంకా మోగించిన జగ్గయ్యపేట స్విమ్మర్లకు ఘన సన్మానం

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు విజయఢంకా మోగించి జగ్గయ్యపేట ఖ్యాతిని విస్తరింపజేయటం అద్భుతమని, ఈక్రీడాకారుల స్ఫూర్తి విశ్వవ్యాప్తం అవుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిధిగా విప్ ఉదయభాను, ఆత్మీయ అతిధిగా చైర్మన్ రాఘవేంద్ర పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో స్విమ్మర్లు 8 మంది



పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించారు. 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో అత్యధిక పతకాలు సాధించిన బృందంగా రికార్డు సృష్టించారు. ఈసందర్భంగా విజేతలను ఉదయభాను, రాఘవేంద్ర పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీలను ప్రత్యేకంగా అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా గత ఏడాది నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో కూడా పాల్గొని పతకాలు సాధించటం జగ్గయ్యపేట ప్రాంతవాసులకు గర్వకారణమన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో అతి త్వరలో స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. స్విమ్మింగ్‌పూల్‌కు నీటిని అందించే బోరు పంపును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీటి సౌలభ్యంలోని లోపం వలననే ప్రారంభించిన అనంతరం వినియోగంలో జాప్యం వాటిల్లిందని, ఈసమస్య కూడా అతి శీఘ్రంగా పరిష్కరిస్తున్నామని అన్నారు.

# ఆరెంజ్ ఆర్మీలోకి పృథ్వీషా



**న్యూఢిల్లీ:** ఈఏడాది ఐపిఎల్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ఫోకస్ పెంచింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్‌లో చివరిస్థానిలో నిలిచింది. టీమ్ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా తీరుపైనా యజమాని కావ్యమారన్ అసంతృప్తితో ఉన్నారు. జట్టుతోపాటు సపోర్టింగ్ సిబ్బందినికూడా మార్చేందుకు నిర్ణయించుకున్నారు. మినీవేలంకోసం ఇప్పటినుంచే ప్రనణాళికలు సిద్ధంచేస్తున్నారు. ప్రతిభ కలిగిన యువ ఆటగాళ్లను అన్వేషించేందుకు టాలెండ్ స్కౌట్స్ కూడా నియమించారు. శుభమన్‌గిల్‌తో పాటు పృథ్వీషాను ట్రేడింగ్ విండోద్వారా తీసుకొచ్చే ప్రయత్నాలుచేస్తున్నారు. ఇప్పటికే ఆఫ్రాంచైజీలతో చర్చలుకూడా జరిపారు. వారికోసం స్టార్ పేసర్లను కూడా వదులుకుంటామనే ఆఫర్ ఇచ్చారని టీమ్ మేనేజ్‌మెంట్‌ప్రతినిధులు చెపుతున్నారు. ఢిల్లీ కేపిటల్స్ వదులుకోవాలనిచూస్తున్న పృథ్వీషాను రాబట్టుకోవాలనిచూస్తోంది. మిని వేలంలో నైనా ఆతడిని తీసుకోవాలనిచూస్తోంది. టాప్‌ప్లేయర్లను తీసుకుని చేతులు కాల్చుకున్న సన్‌రైజర్స్ యువ ఆటగాళ్లను ఎంపికచేసేపనిలోపడింది.







# టీమిండియాకు లెఫ్ట్‌హ్యాండర్స్ ఎంతో అవసరం: రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ఎలా ఉండాలనేదానిపై మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అంచనాలు చెప్పాడు. టాప్‌సిక్స్‌లో కనీసం ఇద్దరు లెఫ్ట్‌హ్యాండర్లను చూడాలని ఉందన్నాడు. టీమిండియాలో సీనియర్లను రీప్లేస్ చేసేంత లెఫ్ట్‌హ్యాండ్ ట్యాలెంట్ మనవద్ద ఉందని, ఇప్పటినుంచే వారిలో కొందరని సానపెడితే ప్రపంచ కప్ సమయానికంతా మెరికలుగా మారతారన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత జట్టు బ్యాటింగ్ టాపార్డర్‌లోకనీసం ఇద్దరు లెఫ్ట్ బ్యాటర్లను చూడాలనుకుంటానన్న రవిశాస్త్రి ఈ ఇద్దరూ ఓపెనర్లే కానవసరంలేదన్నాడు. టాప్‌ఫోర్‌లో ఒకరు, టాప్ సిక్స్‌లో ఇద్దరు అయితే జట్టు సమతూకంగా మారుతుందన్నాడు. లెఫ్ట్ బ్యాటర్లలో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, సాయిసుదర్శన్‌లకు మంచి ట్యాలెంట్ ఉందని, సీనియర్లను భర్తీచేసే సామర్థ్యం ఉందన్నాడు. నేహాల్ వధేరా, రికూసింగ్ వంటివారుకూడా లైన్‌లో ఉన్నారన్నాడు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వీరికి ఇప్పటినుంచే శిక్షణ ఇస్తే మెరికల్లా తయారవుతారన్నాడు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో ఈ సమతూకం ఫాలోకాకపోతే టీమిండియాకు చాలా నష్టం జరుగుతుందన్నాడు.

# టీమిండియా జట్టులోకి ట్యాక్సీవాలా కొడుకు!



**పాట్నా:** టీమిండియాకు వెస్టిండీస్ పర్యటనలో ఒక ట్యాక్సీవాలా కుమారుడు ఎంపికయ్యాడు. మహ్మద్‌షమీకి రెస్ట్ ఇచ్చిన సెలక్టర్లు ఆతనిస్థానంలో ముకేష్ కుమార్‌కు ఛాన్స్ ఇచ్చారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ముకేష్ ఎంతో కష్టపడి టీమిండియాలో స్థానం సాధించాడు. గత ఏడాది దక్షిణాఫ్రికాతో వన్డేల సిరీస్‌కు ఎంపికయినా తుది జట్టులో చోటు సాధించలేదు. తర్వాత ఐపిఎల్‌లోభారీ ధర పలికి ఆర్థికంగా బలపడిన ముకేష్ కుమార్ తన బౌలింగ్‌లో జోరు చూపిస్తూ వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్‌కు ఆడుతున్నా ముకేష్‌కుమార్ బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందిన వాడు. క్రికెట్‌పై ఆసక్తితో ఆర్మీ పరీక్షలకు వెళ్లినా ఉద్యోగం సాధించలేకపోవడంతో క్రికెట్‌పైనే ఎక్కువ ఫోకస్‌పెట్టాడు.

2008లో ప్రారంభం అయిన ముకేష్ క్రికెట్ జర్నీ పాట్నావేదికగా జరిగిన 25 ఓవర్ల టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఆడాడు. ముకేష్ 34 వికెట్లతో సత్తా చాటి బీహార్ అండర్19 టీమ్‌కు ఎంపికయ్యాడు. 2012లో డిగ్రీపూర్తిచేసిన ముకేష్‌కు క్రికెట్‌పై మక్కు ఉందని తెలిసిన తండ్రి ఆతడిని కోల్‌కత్తాకు పంపించాడు. కోల్‌కత్తాలో ట్యాక్సీనడుపుతు జీవనం కొనసాగించాడు. కోల్‌కత్తాకు వచ్చాక కాళీఘాట్‌క్లబ్‌లో ముకేష్‌చేరాడు. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న తండ్రికి సాయంగా డివిజన్‌లీగ్‌క్రికెట్ ఆడుతూ రోజుకు 500 సంపాదించేవాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ట్రయల్స్ ముఖేష్ టర్నింగ్‌పాయింట్‌గా నిలిచింది. ఐపిఎల్‌లో ఐదు కోట్ల భారీ ధర పలికాడు. ఢిల్లీకేపిటల్స్ తరపున మంచి ప్రదర్శన చూపించాడు. ఇపుడు వెస్టిండీస్ పర్యటనకు ఎంపికయ్యాడు. బిసిసిఐ మాజీ అద్యక్షుడు గంగూలీకి ఎంతో రుణపడి ఉంటానని ముకేష్ చెప్పాడు.



# విండీస్‌టూర్‌కు ఎంపికపై సైనీ ఆశ్చర్యం!

**ముంబయి:** కౌంటీ క్రికెట్‌లు ఆడుతున్న తనకు ఒక్కసారిగా విండీస్‌టూర్‌కు అవకాశం రావడంతో ఎంతో ఆశ్చర్యం కలిగిందని సీనియర్‌క్రికెటర్ నవదీప్‌సైనీ పేర్కొన్నాడు. ఉమేశ్ యాదవ్ స్థానంలో నవ్‌దీప్‌సైనీని ఎంపికచేసారు. 2021 నుంచి టెస్టులే ఆడని సైనీ వెస్టిండీస్ టూర్‌కు ఎంపికకావడం ఆతనికే ఆశ్చర్యం వేస్తోంది. కౌంటీ క్రికెట్‌కోసం యుకెకు వచ్చానని, ఎయిర్‌పోర్టునుంచి బయటకు వస్తుంటేనే వెస్టిండీస్‌టూర్‌కు ఎంపికయ్యానని తెలిసిందన్నాడు. విండీస్ పర్యటనకు రెండోసారి వెళుతున్నానని, మొదటిసారి నాకు ఆడే అవకాశం రాలేదని, పిచ్‌లు చాలా స్లోగా నెమ్మదిగా ఉండే విండీస్‌లో తప్పక రాణిస్తానని ధీమా వ్యక్తంచేసాడు. కౌంటీల్లో వర్సెస్టర్‌షైర్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడేందుకు సైనీ ఒప్పందం చేసుకున్నాడు. ఆదివారం డెర్బీషైర్‌తో మ్యాచ్ ఆడిన తర్వాత సైనీ విండీస్‌కు బయలుదేరే ఛాన్స్ ఉంది.

# స్వగ్రామంలో నటరాజన్ సొంత క్రికెట్ స్టేడియం



**చెన్నై:** టీమిండియాపేసర్ సన్‌రైజర్స్ జట్టు యార్కర్ల కింగ్ టి నటరాజన్ తన స్వగ్రామంలో సొంతంగా క్రికెట్ స్టేడియం నిర్మించాడు. తన లాంటి పేద క్రికెటర్లకోసం మైదానం నిర్మించి ఉచితంగా కోచింగ్ ఇస్తానని ఐపిఎల్‌లోకి వచ్చిన కొత్తలో చెప్పిన నటరాజన్ అన్నమాట నిలబెట్టుకున్నాడు. తమిళనాడు సేలంజిల్లాలోని తన స్వగ్రామం చిన్నప్పంపట్టిలో క్రికెట్‌స్టేడియం ప్రారంభించాడు. అంతర్జాతీయ స్థాయిలోనిర్మించిన స్టేడియంను టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ ప్రారంభించాడు.

తమిళనాడుక్రికెట్ అసోసియేషన్ పెద్దలతో పాటు తమిళనాడు క్రికెటర్లు అభిమానులు హాజరయ్యారు. దినేశ్ కార్తీక్‌తోపాటు నటరాజన్ తల్లితండ్రులు రిబ్బన్‌కట్‌చేసి ఈస్టేడియం ప్రారంభించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్రాంచైజీ నటరాజన్‌కృషిని ప్రశంసించింది. బ్యాటింగ్‌కోచ్ హేమాంగ్ బదోని కూడా స్టేడియం సందర్శించాడు. ఐపిఎల్‌లో భారీ ధరపలికిన నటరాజన్ సొంత గ్రామంలో స్టేడియం నిర్మిస్తానని చెప్పాడు. మైదానంకోసం భూమిని కొనుగోలుచేసి నిర్మించాడు.

2019-20లో ఆస్ట్రేలియా పర్యటనకు నెట్ బాలర్‌గా వెళ్లిన నటరాజన్ అనూహ్య పరిస్థితుల్లో జట్టులోకి వచ్చి మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేసాడు. ఆ తర్వాత మోకాలి గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఐపిఎల్ 2023లోనూ రాణించలేకపోయాడు.

# వాణిజ్యం


# అమెరికాను దాటేస్తున్న భారత్ ఆర్థిక వ్యవస్థ!

**న్యూఢిల్లీ, జూన్ 24:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 నాటికి ప్రపంచ దేశాలతో పోలిస్తే మూడో స్థానానికి చేరుకుంటుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. అలాగే ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగి 2075 నాటికి భారత్ అమెరికాను కూడా దాటి ప్రపంచవ్యాప్తంగా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని 'ది పాత్ టు 2075 కేపిటల్ మార్కెట్ సైజ్ అండ్ ఆపర్చునిటీ' అనే పేరుతో గోల్డ్‌మన్ శాక్స్ ఇటీవల విడుదల చేసిన ఒక నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ప్రపంచంలో టాప్ 10 ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాల స్థానాల్లో రాబోయే సంవత్సరాల్లో మార్పులు రానున్నాయి. 2050 నాటికి ప్రపంచంలో ఐదు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా చైనా, యుఎస్, ఇండియా ఇండోనేషియా, జర్మనీ అవుతాయని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. నివేదిక ప్రకారం 2035 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికాను చైనా అధిగమిస్తుంది. అలాగే 2075 నాటికి చైనా, ఇండియా, యుఎస్ మూడు



అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా మిగిలిపోయే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ కేపిటలైజేషన్‌లో, ఎమర్జింగ్ మార్కెట్‌ల వాటా ప్రస్తుతం ఉన్న 27 శాతం నుంచి 2030లో 35శాతానికి, 2050లో 47శాతానికి, 2075లో 55శాతానికి పెరుగుతుందని చీఫ్ ఎకనామిస్ట్, హెడ్ జాన్ హాట్జియస్ అన్నారు.

# ఇన్ఫోసిస్ ఉచిత ఎఐ శిక్షణ



**ముంబై, జూన్ 24:** భారత ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ భవిష్యత్ జాబ్ మార్కెట్ అవసరాలకు కావాల్సిన స్కిల్స్ అందించే పనిలో ఉంది. టెక్నాలజీ వినియోగంలో మార్పులను అందిపుచ్చుకోవాలనుకునే వారికి ఉచిత శిక్షణను అందిస్తోంది. తమను తాము అప్ స్కిల్లింగ్ చేసుకోవాలనుకునే వారికి ఇన్ఫిస్స్ స్ప్రింగ్‌బోర్డ్ ద్వారా ఉచితంగా ఎఐ కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనికింద వివిధ రకాల ఎఐ కోర్సులను అందిస్తోంది. డీప్ లెర్నింగ్, న్యాచురల్ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్, జనరేటివ్ ఎఐ ఉన్నాయి. అలాగే పైథాన్, డేటా సైన్స్, డేటా ఎనాలసిస్, ప్రాబబిలిటీ లాంటి మరిన్ని కోర్సులను అందుబాటులో ఉంచింది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ అనేది ఏ పరికరంలోనైనా యాక్సెస్ చేయగల డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్. దీనిని ఆరవ తరగతి నుంచి ఏ వయస్సు వారైనా ఉపయోగించుకోవచ్చు. ఇప్పటి వరకు 55 లక్షలకుపైగా వినియోగదారులను ఇది కలిగి ఉంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ప్రపంచ విద్య, కెరీర్ అభివృద్ధిపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. సమీప భవిష్యత్తులో జనరేటివ్ ఎఐ మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. 2015లో ఏఐ పాపులర్ కానప్పుడే ఇన్ఫోసిస్ ఎలాన్ మస్క్, అమెజాన్‌లతో కలిసి ఒపెన్‌ఎఐకి ఒక బిలియన్ డాలర్లను విరాళం అందించింది. ప్రస్తుతం చాట్‌జిపిటి ఎలాంటి మార్పులను తీసుకొచ్చిందో మనందరం చూస్తూనే ఉన్నాం. కోడింగ్ మరింత ఆటోమేటిక్‌గా మారడంతో కంపెనీ తన దృష్టిని కోడింగ్ నుంచి అల్గారిథమ్‌లకు మారుస్తోంది. ఇదే క్రమంలో ఇందుకు అనుగుణగా ఉద్యోగుల మ్యాథమెటికల్ ఎబిలిటీస్ మెరుగుపరచడం, సంక్లిష్ట క్వాంట్ నమూనాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇది టెక్కీలకు ఎంతగానో ఉపయోగపడనుందని ఐటి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జూన్ 24:** వారం ప్రారంభం నుంచి క్రమంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు తిరిగి మళ్లీ పరుగులు తీస్తున్నాయి. రానున్న స్వల్పకాలంలో 3-4శాతం మేర తగ్గే అవకాశం ఉందని విక్రయదారులు అంచనా వేస్తున్నారు. శనివారం 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములకు రూ.150 మేర పెరిగి రూ.54,250కి చేరుకుంది. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో రేట్లను పరిశీలిస్తే, చెన్నైలో 22 క్యారెట్లు రూ.54,550, రూ.54,400, ముంబైలో రూ.54,250, కోల్‌కతాలో రూ.54,250, బెంగళూరులో రూ.54,250, కేరళలో రూ.54,250, వడోదలో రూ.54,300, జైపూర్‌లో రూ.54,400, కోయం బత్తూరులో రూ.54,550, లక్నోలో రూ.54,400, నాగపూర్‌లో రూ.54,250, పుణెలో రూ.54,300, నాసిక్‌లో రూ.54,280గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.160 మేర పెరిగింది. ఇదే క్రమంలో చెన్నైలో రూ.59,510గా ఉండగా, ఢిల్లీలో రూ.59,300, ముంబైలో రూ.59,180, కోల్‌కతాలో రూ.59,180, బెంగళూరులో రూ.59,180, కేరళలో రూ.59,180, వడోదరలో రూ.59,230, జైపూర్‌లో రూ.59,330, కోయంబత్తూరులో రూ.59,510, లక్నోలో రూ.59,330, నాగపూర్‌లో రూ.59,180, పుణెలో రూ.59,230, నాసిక్‌లో రూ.59,210గా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.54,250గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,180గా ఉన్నాయి. విజయవాడలో 22క్యారెట్లు రూ.54,250, అలాగే 24 క్యారెట్లు రూ.59,180గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే శనివారం కిలో వెండి ధర రూ.400 తగ్గింది. దీంతో వెండి ధర రూ.71,100 వద్ద ఉన్నాయి.



# హెచ్‌డిఎఫ్‌సి-ఆపిల్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ భారత్‌లోకో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును విడుదల చేయాలని భావిస్తోంది. అందుకోసం దేశీయ బ్యాంకులు, నియంత్రణా సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. 'ఆపిల్ కార్డ్' పేరుతో తీసుకురానున్న కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును తీసుకొచ్చేందుకు దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో కంపెనీ భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒ శశిధర్ జగదీశన్‌తో భేటీఅయ్యారు. ఆ సమయంలోనే దీనిపై చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇప్పటికే మాస్టర్ కార్డు, గోల్డ్‌మన్ శాక్స్‌లతో కలిసి విడుదల చేసిన ఆపిల్ కార్డు యూజర్ల నుంచి లేట్ ఫీజు వంటి ఎలాంటి ఛార్జీలను వసూలు చేయడంలేదు. కానీ బకాయిలచెల్లింపులకు సంబంధించి యూజర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తోంది. అయితే భారత్‌లో తీసుకురాబోయే కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు గురించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గానీ, ఆపిల్ సంస్థ గానీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఒకవేళ తెస్తే అమెరికాలోఉన్న తరహా నిబంధనలు ఉంటాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. అలాగే దేశంలో ఆపిల్ పే సేవలందించేందుకు ఎన్‌పిసిఐతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# బిజోటిక్ ఐపిఒ డీలా

**ముంబై, జూన్ 24:** మార్కెట్ల ట్రేడింగ్ చివరి రోజున మార్కెట్లో లిస్టయింది బిజోటిక్ కమర్షియల్ ఐపిఒ. అయితే ఇది ఇన్వెస్టర్ల అంచనాలను తారుమారు చేసి నిరాశకు గురిచేసింది. ఏదో నాలుగు రూపాయలు వస్తాయనుకుంటే మొదటి రోజునే లోయర్ సర్క్యూట్ కొట్టింది. శుక్రవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన బిజోటిక్ కమర్షియల్ లిమిటెడ్ మ్యూట్ లిస్టింగ్ ఇన్వెస్టర్ల మూడ్ చెడగొట్టింది. దీంతో అనేక మంది తొలిరోజే షేర్లను విక్రయించడం ప్రారంభించారు. ఆ తర్వాత కంపెనీ షేర్లు తొలిరోజే లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ కంపెనీ బిఎస్‌ఇలో రూ.180 ధరకు లిస్టింగ్ చేయబడింది. అయితే మార్కెట్ల ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ షేర్ ధర రూ.171గా ఉంది. అసలు బిజోటిక్ కమర్షియల్ ఐపిఒ ద్వారా రూ.42.21 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం తాజా ఇష్యూ రూపంలో కంపెనీ 24.12 లక్షల షేర్లను జారీచేసింది. ఇందుకోసం షేరు ధర 172 రూపాయలుగా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభ రోజు ఐపిఒ 37శాతం సబ్‌స్క్రైబ్ అయి మంచి స్పందనను పొందింది. అయితే ఆ తర్వాత రెండవ రోజు 1.11 సార్లు, మూడవ రోజు 1.29 సార్లు, నాలుగవ రోజు 1.87 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ కంపెనీ వివిధ రకాలైన పురుషుల ఫార్మల్ వేర్, పార్టీ వేర్, ఫిట్ వేర్, స్పోర్ట్స్ వేర్, కంఫర్ట్ వేర్, ఎత్నిక్ వేర్, వింటర్ వేర్ వంటి విభిన్న శ్రేణిలో రెడీమేడ్ వస్త్రాల తయారీ, డిజైనింగ్ అండ్ మార్కెటింగ్ వ్యాపారంలో ఉంది. ఇది రిటైల్ స్టోర్లు, ఇ-కామర్స్ ఛానెల్‌ల ద్వారా తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.

# బైజూస్ సంక్షోభంపై రంగంలోకి కేంద్రం!




**ముంబై, జూన్ 24:** విదేశీ డైరెక్టర్లు ముగ్గురు బైజూస్ కంపెనీ బోర్డు నుంచి రాజీనామాలు చేయడం పెద్ద ప్రమాదాన్ని సూచిస్తోంది. అయితే ఈ రాజీనామాల తర్వాత ప్రభుత్వం రంగంలోకి దిగడంతో అందరి చూపు ఎడ్‌టెక్ స్టార్టప్‌పై పడింది. బైజూస్‌లో ఇప్పుడు సిఇఒ వ్యవస్థాపకుడు బైజు రవీంద్రన్, అతని భార్య దివ్య గోకుల్‌నాథ్, సోదరుడు రిజు రవీంద్రన్ మాత్రమే డైరెక్టర్ల బోర్డులో ఉన్నారు. అయితే రాజీనామా చేసిన బోర్డు సభ్యు లను వాటిని వెనక్కి తీసుకునేలా చేసేందుకు కంపెనీ చర్చలు కూడా జరుపుతోందని వెల్లడైంది. అలాగే ఆడిటింగ్ సంస్థ కూడా రాజీనామా చేయడంతో పరిస్థితులు చేజారుతున్నట్లు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బైజూస్ నిర్వహణలో అనేక పెద్ద రాజీనామాలు రావడంతో, తాజాగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కంపెనీ కార్పొరేట్ పాలనలో లోపాల గురించి తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు ఒక నివేదిక తెలిపింది. అలాగే ప్రభుత్వంవైపు నుంచి దర్యాప్తు గురించి అధికారికంగా ఎలాంటి విషయాలు ప్రస్తుతానికి బయటకు రాలేదు. అయితే కంపెనీ మాత్రం రాజీనామాలు చేసిన వారిని పునఃపరిశీలించమని ఒప్పించే ప్రయత్నంలో నిమగ్నమై ఉంది. బైజూస్ కంపెనీ అకౌంట్లను, ఆర్థిక వ్యవహారాలను ఆడిట్ చేసేందుకు 2025 వరకు ఎంచుకున్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, ఆర్థిక నివేదికల్లో జాప్యం కారణంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. బైజూస్ ప్రమోటర్ కంపెనీ అయిన థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డుకు రాసిన లేఖలో డెలాయిట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ల స్వీకరణలో జాప్యం కారణంగా ఆడిట్‌ను చేపట్టలేకపోయామని, దీని ఫలితంగా సకాలంలో ఆడిటింగ్ పూర్తి చేయడంలో విఫలమైనట్లు పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.